Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 195 Issue No :195 | ఆదివారం Sunday | డిసెంబర్ 7, 2025 7 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అక్రిడేషన్ అపర సంజీవిని అయ్యిందా..

# అలా చేశారా..





### అక్రిడేషన్ లేకపోతే అరణ్యముకు పంపిస్తారా..

- ఆ నేతలు మూతులు నాకితేనే అన్ని వస్తాయా
- ఆ ప్రభుత్వం వారిదే.. ఈ ప్రభుత్వం వీరిదేనా
- అలా అనడానికి అది నోరేనా ఇంకెదయినా..?
- వైసీపీ ఉన్నప్పుడు ఒక కులం
- కూటమి లో ఇంకోకులమా..
- కలానికి కులం అంటగడుతున్న తీరు చూస్తుంటే...!
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే ఏదయినా చేయొచ్చా ..
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే ఎన్ని తప్పులైన చేయొచ్చా..
- నాడు పెత్తనం చేసింది మీరే కదా..
- నాడేందుకు అక్రిడేషన్ లో అక్రమాలకు అడ్డుకట్ట వేయలేదు..
- అన్నింటికి ఆ అని అక్కడ సంతకాలు చేశారు గా...
- నేడెమో అయ్యె అన్ని ఘోరాలు జరిగాయాని అంటారా ..
- అది నాలుక లేక తాటిమట్టా..
- తప్పులు చేస్తూ తీర్పులు ఇవ్వడానికి సిగ్గనిపించదా ..
- మీ అనుభవం దేనికోసం
- ముఖ్యమంత్రి గారు మీకేమైనా చెప్పారా ఇలా ముష్టి పనులు చేయమని..
- అక్రిడేషన్ ఇవ్వడంతో ఆర్థిక వ్యవస్థ కుదేలు అవ్వుతుందా..
- అక్రిడేషన్ ఇస్తే అమరావతి ఆగిపోతుందా
- సంపాదకులు అంటే ఒకటే గా..
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే మీకు సంపాదన వస్తుందేమో ఎవరి సంపాదకత్వం చావదు గా
- ఎంఫ్యానల్ మెంట్ దరఖాస్తు కు దిక్కుండదు...
- అమ్మా అని అడుక్కున్నా ఆమె సమాధానం అహంకారం...?
- ఆమె అక్కడ అంతా...ఆయిన వారికే అందళం... - కమ్మని మాటలు చెప్పేవారికే కాగితాలు వస్తాయి...
- ఈ కమ్మని మాటలతో ఇంకెన్ని కొంపలు ముంచుతారో..
- ఓ కలమా చూస్తున్నావా ఈ కలిమాయ..
- కలం శాస్వితం
- కాసులు కాదు..
- కలం పై కలమే కుట్రలు చేస్తుంటే..
- కవ్వింపు కాదా ఈ పాడు లోకంలో..
- సత్తా ఉంటే సమన్యాయం చెయాలి... లేదంటే సమస్య సృష్టించకు..
- సత్యాన్ని దాచలేవు- ధర్మాన్ని చెరపలేవు..
- నేడు మావంతు ...రేపు నీవంతు వస్తుంది గా..
- ఏమిటీ దుర్మార్గం . .ఎందుకింత నీచం

(రామమోహన్ రెడ్డి)

"ఔను నిజం, ఔను నిజం..ఔను నిజం, నీవన్నది నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!..మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!మనదీ ఒక బతుకేనా?కుక్కల వలె, నక్కల వలె!మనదీ ఒక బతుకేనా?సందులలో పందులవలె!నిజం సుమీ, నిజం సుమీ,నీవన్నది నిజంసుమీ! !" అని మహానుభావుడు శ్రీశ్రీ మహాప్రస్థానంలో ఎంత బాగా చెప్పాడో అదే జరుగుతోంది కాబోలు నేడు. పాపం, పుణ్యం, ప్రపంచమార్గమని అనుకుంటూ కష్టం, సుఖం ఏమీ ఎరుగని పూవుల్లాగా అయిదారేడుల పాపల్లాగా మెరుపు మెరిస్తే,వాన కురిస్తే,ఆకసమున హరివిల్లు విరిస్తేఅవి మాకే అని ఆనందించేకూనల్లాగా అనుకుంటూ అక్రిడేషన్ కమిటీ వేస్తే మాకే ఉండాలని అంతా మాదే నని అదేమిటి ఇదేమిటని ఆలోచన చేయ కుండా ఎచ్చటి కెచటికో ఎగురుతుపోతు ఈలలు వేస్తుంటే మిగిలిన వారందరూ ఎర్రిబాగులోరులాగా ఎదురుచూపులు చూడాలని అనుకోవడం ఎంతవరకు సమంజసం అన్నది ఆలోచన చేయాలి.ఎక్కడ చూస్తే అక్కడ వీరే విశ్వరూపమున విహరిస్తుండే పరమాత్మలలాగా ఉంటున్నారు.

2 లో..









ప్రతి భారతీయుడి రాజ్యాంగం

## ప్రమాదంలో ఉంది

- రాహుల్

న్యూఢిల్లీ : ప్రతి భారతీయుడి రాజ్యాంగం ప్రమాదంలో ఉంది అని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి. ఈ నేపథ్యంలో కేంద్రం మహాపరినిర్వాణ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

- మిగతా 2లో..



రూపాయి పతనం ప్రతికూల పరిణామం

## కాదు

మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే గణనీయంగా తగ్గిపోతూ, 90.70-91 మార్క్‌ను తాకుతుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో స్పందిస్తూ.

- మిగతా 2లో..

## అడవి బిడ్డల ఆదాయం పేరిగేలా

# చూడాలి..

### వారి జీవనోపాధిలో మార్పులు రావాలి

- అందుకు పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేసి వారి ఆదాయ మార్గాలు పెంచడానికి దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు.

- మిగతా 2లో..



శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.




నేటి విజయ వీచిక..

## భవిష్యత్తుకు కరదీపిక

- విజయ వీచిక డాక్యుమెంటు.. భావి ఉత్సవాలకు ఉత్తమ గైడ్
- సవాళ్లను అధిగమిస్తూ వినూత్నంగా దసరా ఉత్సవాలను నిర్వహించాం
- ఇదే స్ఫూర్తితో భవానీ దీక్షల విరమణకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: చరిత్ర గతానికి అద్దం.. వర్తమానానికి పాఠం! మనం ఎంత చేసినా.. మరింత అభివృద్ధికి ఎప్పుడూ చోటు ఉంటూనే ఉంటుందని.. అందుకే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సవాళ్లు, వాటిని వినూత్నంగా ఎదుర్కొంటూ విజయ తీరాలకు చేరిన తీరు, సూచనల సమాహారంతో విజయ వీచిక పేరుతో డాక్యుమెంటును రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు..

6 లో

9 నోట్ల దొంగతనానికి

# 14 కోట్లు రాజీనా?

- జగన్‌పై ఆనం ఫైర్



- జగన్ మాఫియా నాయకుడే కానీ, రాజకీయ నాయకుడు కాలేడన్న ఆనం
- పాల చుక్క లేకుండా నెయ్యి తయారుచేశారని ఎద్దేవా
- తిరుమల ప్రక్షాళనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడి

2 పేజీలో..

ఏపీలోని పట్టణాలకు


## రూ. 281కోట్ల నిధులు

- జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్)




2 లో..



## అడవిని రక్షించే రక్షకులే

# భక్షకులు అవ్వుతున్నారా !

### గత రెండు నెలల్లో అధికంగా పెరిగిన అక్రమ కలప రవాణాలు..!

- అక్రమ కలపతో నిండుగా ఉండే కార్యాలయం ఇప్పుడు శూన్యం
- ఒకవేళ అక్రమ కలపను పట్టుకున్న నిర్ణీత సమయంలో నమోదు కాని కేసులు
- 24 గంటలలోపు కట్టవలసిన కేసులు పది రోజులైనా శూన్యమే
- పుష్ప సినిమా తరహాలో అక్రమ కలప రవాణాలు
- సినిమాలో హీరో చేసే పని ఇక్కడ అధికారులే చేస్తున్నారా?
- అక్రమ కలప రవాణా ఫుల్ కేసులు మాత్రం నీల్
- రేటు కుదిరితే ఒక లెక్క కుదరకపోతే మరో లెక్క
- కార్యాలయం ముందే అక్రమ రవాణాలు
- కన్నాపురం అటవీ కార్యాలయంపై ప్రజలనుంచి వెల్లువెత్తుతున్న అనేక ఆరోపణలు

2 లో







ప్రజా భూమి ప్రతినిధి కొయ్యలగూడెం : అటవిని కాపాడాల్సిన రక్షకులే అటవీ సంపదకు భక్షకులుగా నిలిచారంటు కన్నాపురం అటవీ కార్యాలయంపై ఎన్నో ఆరోపణలు గత రెండు నెలల కాలంలో అధికంగా వినిపిస్తున్నాయి. పుష్ప సినిమాను మించి అధిక అక్రమ కలప రవాణా జరుగుతూనే ఉన్నా మొద్దునిద్రలో ఉన్న అటవీశాఖ అధికారులు అంటూ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు.పుష్ప సినిమాలో హీరో చేయవలసిన పనిని ఇక్కడ అధికారులు చేస్తున్నారంటూ గుసగుసలు వినిపిస్తూనే ఉన్నాయి.

వివరాల్లోకి వెళితే గత నెలలో ముంజులూరు ఎర్రపుట్ల బాట నుంచి అక్రమంగా నరికి ఉన్న పొగాకు బిరన్లకు ఉపయోగించే 170 అటవీ బాదులను అటవీ శాఖ అధికారులు గుర్తించి రాత్రికి రాత్రే కన్నాపురం గ్రామానికి చెందిన ఒక కలప వ్యాపారి లారీలో కన్నాపురం అటవీ కార్యాలయానికి తరలించారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !



అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొం టున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పడూ విఫల నాయకు డిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయ డం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఎ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం.. రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ఢమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించు కోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరిం చే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకు మార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్ప గించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహిం చలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కర్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించు కోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవ చ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమిం చి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూ పుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరిం చాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకు న్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యక లాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్.

ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే.

కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారిం ది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లో నూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?

### : జగన్‌పై ఆనం ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ అధినేత జగన్ పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఒక మాఫియా నాయకుడే తప్ప, ఎప్పటికీ రాజకీయ నాయకుడు కాలేరని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారి సొమ్మును కూడా దోచుకున్నారని, దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ ప్రవర్తన ఉందని ఆయన మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. తిరుమల పరకామణిలో కేవలం 9 నోట్లు దొంగిలించిన కేసులో రూ.14 కోట్లకు ఎలా రాజీ కుదిర్చారని జగన్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను వైసీపీ నేతల పేర్ల మీద రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. వీడియో సాక్ష్యాలున్నా దీన్ని చిన్న దొంగతనమని జగన్ కొట్టిపారేయడం విడ్డూరంగా ఉందన్నారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని, ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా విమర్శించారు.వైసీపీ హయాంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కూడా ఆనం ప్రస్తావించారు. ఒక్క చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేయడం ప్రపంచంలోనే 9వ వింత అని ఎద్దేవా చేశారు. ఈ కల్తీ నెయ్యికి టెండర్లు పిలిచి, కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ వ్యవహారాన్ని గుర్తించి చర్యలు తీసుకుందని తెలిపారు.



ఐదేళ్ల పాలనలో జగన్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని డ్రగ్స్, లిక్కర్, భూ మాఫియాలను పెంచి పోషించారని ఆనం ఆరోపించారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమని విమర్శించారు. ప్రజలను, రాష్ట్రాన్ని దోచుకుని చివరికి దేవుడిని కూడా వదల్లేదని, ఇప్పటికైనా జగన్ స్వామివారికి క్షమాపణ చెప్పాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగిస్తామని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ అపర సంజీవిని అయ్యిందా..అలా చేశారా

మొదటి పేజీ తరువాయి

పతివ్రత పరమాన్నం వండితే తెల్లార్లు చల్లారకుండా ఉండి నట్లు ఆ ప్రభుత్వంలోనూ అన్ని కుట్రలు చేసి అన్యాయపు పనులు చేసి అన్ని జిల్లాల్లో ఏలుబడి సాగించి ఈ ప్రభుత్వం రాగానే ఆ ప్రభుత్వముపై చిలుక పలుకులు పలుకుతుంటే పక్కున నవ్వుతోంది ఈ పత్రికా లోకం.మాదే, మాదే సమస్తవిశ్వం!మేమే ఈ లోకపు భాగ్యవిధాతలని భావిభారత కర్తలమని భావించి అర్హత ఉందొ లేదో చూడక అడ్డగోలు గా అక్రిడేషన్ లు ఇచ్చే విధానంలో అన్ని విధాలా పాలు పంచుకుని నాదే కదా యూనియన్...మేమే కదా నాయకులం మా మాటే వింటారు కదా అని అతిగా ఆశపడిన సమాచార శాఖలోని కొంతమంది అధికారులని దగా చేసి నవ్వుల పాలు చేసింది ఈ పెద్ద మనుషులే కాదా అన్నది అందరినోట వినిపిస్తుంటే విస్తుపోయి చూస్తోంది ఈ విచిత్ర పత్రికా ప్రపంచం.అయితే .ఇందులో నాటి కమిషనర్,కొంతమంది అధికారుల పాండిత్యం కూడా లేకపోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ కళ్ళబొల్లి మాటలతో కలాన్ని కించ పరిచే విదంగా కుట్రలు చేసే కామ్రేడ్ లు ఉన్నంత వరకు తప్పదు ఈ కలానికి కళంకితం. ఇక్కడ ప్రధానంగా ప్రతి సంపాదకుడు ప్రత్యక్షంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే అక్రిడేషన్ అనేది అపర సంజీవివి చేసిన అపర మేధావులు ఎవరు. అక్రిడేషన్ లేక పోతే అరణ్యములో బ్రతకినట్లేనా%ౌ%అక్రిడేషన్ ఉంటే పత్రికలు బాగుపడతాయా అక్రిడేషన్ ఉంటే అడ్డగోలు వ్యవహారం చేసుకోవచ్చా అన్నది నిశితంగా ఆలోచన చేయాలి. అక్రిడేషన్ లు ఇప్పిస్తానని మీ అందరికి మేమే నాయకులము అన్న నేతలు ఆ అప్రభుత్వం లో మూతులు నాకీ మొండి వాడు అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం ముష్టి పనులు చేసి ముష్టిని మూట కట్టుకుని మూతులు తుడుచుకుని ....కూటమి ప్రభుత్వం రాగానే అబ్బే మాది ఈ కులం అబ్బా ,అబ్బే ఆ ముఖ్యమంత్రి అందుకే ఓటమి పాలు అయ్యాడు అంటూ...ఈ ప్రభుత్వమే మాదంటూ కారుకూతలు కూస్తూ కలాన్ని కించపరిచేలా చేస్తుంటే ఇదేమి కలికాలమురా నాయనా అని కలాన్ని నమ్ముకున్న వారు కన్నీరు కార్చుతుంటే .. పరువు పోతుందని కన్నీటిని దిగమింగుకుని ఓ కాలమా ఈ కలానికి ఏమిటీ పోయే కాలమని ఆవేదన చెందుతున్నారు. అలాగే ఇంకొక ప్రధాన విషయం ఎంఫ్యాన్మెంట్. ఎంఫ్యాన్మెంట్ అనేది ఏ పత్రిక అయిన చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రిక సంపాదకులు తమ పత్రికను ఇచ్చి చేసుకోవచ్చు. అయితే ఇన్ని సంవత్సరాల కాలం ఎందుకు ఎంఫ్యాన్మెంట్ చేయలేదు. పెండింగ్ లో ఎన్ని దరఖాస్తులు ఉన్నాయని చూస్తే అది అంతుచిక్కని ప్రశ్న.కారణం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ఆ దరఖాస్తులు గట్టెక్కి కూర్చున్నాయి.సంబంధించిన అధికారికి అమ్మా అని మొక్కినా ఆమె అహంకారపు మాటలతో ఆవేదన చెందడం తప్ప ఇంకో ఆలోచన లేదు.వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రం అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడం వారికే సొంతం.

దీనితో కొద్దిమంది మాత్రమే కాసులు సంపాదించి కూడా బెట్టుకుని కోటీశ్వరులు కావాలి మిగిలిన వారు కాకుల్లా కావు కావు మంటూ కేకలు వేసి కామ్ అవ్వాలని కార్డుల కిరికిరి కి ఆజ్యం పోశారు అపర మేధావులు.దీనితో అర్హత ఉన్నా ఎంఫ్యాన్మెంట్ కు దిక్కులేని పరిస్థితి. ఎంఫ్యానల్ చేస్తే ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో పోటీ పెరిగి వాటాలు తగ్గిపోతాయని కొందరి కి బాధ తప్ప ప్రబుత్వ ఖజానా ఖాళీ అయిపోయి దివాళా తీసే పరిస్థితి రాదు.కార్పొరేట్ దిగ్గజాల కు, ఓట్ల కోసం ఉచిత బస్సు పెట్టి ఉన్న ఖజానాను కట్టబెట్టే కోట్లల్లో కొంత తగ్గిస్తే కొన్ని వందల పత్రికలువారు తమ ఉనికిని కాపాడబడే పరిస్థితి ఉంది.మీడియాకు అండ దండ అనే కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన ఉన్నా ఎందుకు ఇలా కొంతమంది తప్పుడు ఆలోచనలకు అడుగులకు మడుగులు వత్తుతున్న వారి వల్లే వ్యవస్థ కుదేలవుతుంద ని చెప్పక తప్పడంలేదు.కానీ అందరూ సమానమే అన్న దిశగా అడుగులు వేసి తాము కొందరి వారము కాదు అందరి వారము అని చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామంటే ఇంతకంటే దిక్కుమాలిన పని ఇంకొకటి ఉంటుందా అని ఊహించు కుంటేనే అసహ్యం వేస్తుంది. పోనీ కనీసం అక్రిడేషన్ అర్హులైన వారందరికీ ఇస్తే నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కలలు గన్న అంతర్జాతీయ రాజధాని అమరావతి ఆగిపోతుందా..లేక... అక్రిడేషన్ లు ఆపేస్తే అమరావతి పూర్తవుతుందా%ౌ%అంటే అందుకు సమాధానం దొరకని పరిస్థితి. ఎందుకిలా అంటే కొంతమంది పనికిమాలిన వ్యక్తులు ఈ పత్రికా రంగంలో ఉండి చేసేది శివపూజ పోయేది%ౌ%?. అన్నట్లు గా వ్యవహరిస్తుండటం మూలాన. చేతనైతే సమస్య పరిష్కారానికి కృషి చేయాలి కానీ సమస్య లేని చోట సమస్య లు సృష్టిస్తూ పైశాచిక ఆనందం పొందాలను కుంటే అది కొంత కాలమే తప్ప శాస్వితం కాదన్నది ఇప్పటికయిన కళ్ళు తెరిచి చూడాలని కలం కోరుకుంటుందని ఆ కొంతమంది గుర్తిస్తే ఈ గమ్యం సుగమముతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది పత్రికా లోకం నుండి.చూడాలి నేటి ఈ దౌర్భాగ్య పరిస్థితి నుండి పత్రికా వ్యవస్థఅక్రిడేషన్ అనే మహమ్మారి నుండి ఎలా బైట పడుతుందో...?

# ఆడవిని రక్షించే రక్షకులే భక్షకులు అవుతున్నారా?

మొదటి పేజీ తరువాయి

170 బాదుల్లో లారీ కిరాయికి బదులుగా 20 బాదులను అతనికి అందజేశారంటూ గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు.మిగిలిన 150 అటవీ బాదులను 24 గంటల్లో పూర్తి వివరణతో కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టవలసి ఉన్నప్పటికీ పది రోజులపాటు ఏలాంటి కేసులు నమోదు చేయకుండా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో బేరసారాలు నడిపి ఉన్నతాధికారుల కళ్ళు కప్పేందుకు ఏదో నామమాత్రపు సి ఫీజును రాసి సుమారు రెండు లక్షలకుపైనే అమ్మకాలు జరిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రేటు కుదిరితే కేసులు లేనట్టే కుదరకపోతే మాత్రం ఒకటికి ఐదు నుంచి పది రెట్లు తరహాలు కేసులు నమోదు చేయడం సహజంగా ఉంటుందని ఈ మధ్యకాలంలో అక్రమ కలప వ్యాపారులకు ఏమాత్రం భయం,బెరుకు లేకుండా అటవీ కార్యాలయం ముందు నుంచే భారీ వాహనాల్లో భారీ ఎత్తున పొగాకు బేరన్లకు పుల్లను తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్లు మనకెందుకులే మన ముడుపులు మనకు అందుతున్నాయిగా అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కొద్ది నెలల క్రితం అటవీ కార్యాలయం అక్రమ కలప వాహనాలతో కనీస కేసులతో నిండుగా ఉండేదని ఈ మధ్యకాలంలో అలాంటి కేసులు పెద్దగా నమోదు అయినట్లు లేవని, పోనీ అక్రమ కలప వ్యాపారాలు ఏమైనా ఆగిపోయాయా అంటే అదీ లేదని ఒక రోజులో పదుల సంఖ్యలో అక్రమ కలపతో వాహనాలు తిరుగుతూనే ఉన్నాయనే స్థానికులు వాపోతున్నారు.కన్నాపురం రేంజ్ పరిధిలో సంబంధిత అధికారులు అక్రమ కలప వాహనాలను చూసిచూడనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన అదే శాఖలో ఉన్న ఫ్లయింగ్ స్కాడ్ వాళ్ళు ఎప్పటికప్పుడు ఇలాంటి వాహనాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేస్తూనే ఉన్నారు.నిత్యం గ్రామాల్లో అడవి ప్రాంతాల్లో పర్యటించి అక్రమ కలపను తరలించకుండా చూడవలసిన సంబంధిత అధికారులకు ఈ అక్రమ కలప వాహనాలు ఎందుకు చిక్కడం లేదని ప్రత్యేకంగా నియమించిన ఫ్లయింగ్ స్పాడ్ కి దొరకడం వారే కేసులు నమోదు చేయించడపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అడవిని కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు మొద్దు నిద్రను వీడి అక్రమ కలప రవాణాలను నివారించేందుకు చర్యలు చేపట్టడమే కాకుండా కన్నాపురం అటవీశాఖ కార్యాలయంపై వస్తున్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని గ్రామస్తులు కోరుచున్నారు.దీనిపై కన్నాపురం రేంజ్ ని వివరణ కోరగా అలాంటి సంఘటనలు ఏమి జరగడం లేదని అక్రమ రవాణా జరిగితే కఠిన మైన చర్యలు తీసుకుంటామని ప్రజాభూమి కి తెలిపారు.

# అడవి బిడ్డల ఆదాయం పేరిగేలా చూడాలి..

ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం :** ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి :** ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందిపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లప్పుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.

# నేటి విజయ వీచిక.. భవిష్యత్తుకు కరదీపిక

మొదటి పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్‌తో కలిసి శనివారం కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయ వీచిక.. అభ్యాస దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శాఖల మధ్య పటిష్ట సమన్వయం, 36 ప్రత్యేక సెక్టార్లు, సాంకేతికతతో అనుసంధానం, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని.. ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నామని పేర్కొన్నారు. ఈ అనుభవం భవిష్యత్తు ఉత్సవాలకు రిఫరెన్స్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విజయ వీచిక పేరుతో పుస్తకాన్ని వెలువరించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. విజయ వీచిక పుస్తకం భవిష్యత్తులో జరిగే ఉత్సవాలకు భద్రతతో పాటు వివిధ ఏర్పాట్లకు సంబంధించి సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మొబైల్ అప్లికేషన్స్, డ్రోన్, ఏఐ సాంకేతికత.. ఇలా ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఉత్సవాలను విజయవంతం చేశామన్నారు. వివిధ ఉత్సవాలకు చేసే హోంవర్క్‌కు ఇలాంటి డాక్యుమెంట్లు ఉపయోగపడతాయని సీపీ రాజశేఖరబాబు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల భాగస్వామ్యంతో అంతా ఒక కుటుంబంగా కలిసి ఉత్సవాలను విజయవంతం చేశామని.. ఉత్సవాల నిర్వహణలో ఇంత మంచి బృందంలో పాలుపంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఈ విజయ వీచిక పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని శీనా నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ డీసీ డా. జె.సుమన్, కలిమిశ్రీ గ్రాఫిక్స్ అధినేత కలిమిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి భారతీయుడి రాజ్యాంగం ప్రమాదంలో ఉంది : రాహుల్

ఈ సందరరేగా శనివారం పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహానికి రాహుల్‌గాంధీ నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆలోచనల్ని, రాజ్యాం గాన్ని పరిరక్షించడం ఉమ్మడి జాతీయ బాధ్యత అని పునరుదౌటించారు. రాహుల్ నేడు మీడియాతో మాట్లాడుతూ.. 'బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక మహోన్నత జాతీయ వ్యక్తి. ఆయన ఆలోచనలు భారతదేశ ప్రజాస్వామ్య, సామాజిక చట్రాన్ని మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. అంబేద్కర్ ఒక ఆదర్శం. ఆయన దేశం మొత్తానికి ఒక మార్గాన్ని చూపించారు. ఆయన మనకు రాజ్యాంగాన్ని ఇచ్చారు. అందుకే ఆయనను మనం ఇప్పటికీ స్మరించుకుంటున్నాము. ఆయన ఆలోచనల్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. ఇప్పుడు ప్రతి భారతీయుడి రాజ్యాంగం ముప్పులో ఉంది. మేము దాన్ని రక్షిస్తాము. పౌరులు దానిని రక్షిస్తారు' అని ఆయన అన్నారు.

## రూపాయి పతనం ప్రతికూల పరిణామం కాదు



రూపాయి విలువ తగ్గడం ఒక పూర్తిగా ప్రతికూల పరిణామం కాదని స్పష్టం చేశారు. ఈ విధమైన మార్పులు ప్రధానంగా ఎగుమతిదారులకు అనుకూలంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

**దేశంలో ఆస్తులు పెరుగుతున్నాయి : మంత్రి నిర్మలా సీతారామన్**

రూపాయి పతనం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించబోదని, ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థ అనేక ప్రాథమిక అంశాలలో బలంగా ఉందని మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. "రూపాయి కదలికలతో పాటు ఆర్థిక వ్యవస్థ బలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కరెన్సీ మార్పుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పనితీరు మారదు" అని అన్నారు. అలాగే, దేశంలో పొదుపు తగ్గడం, పెట్టుబడులు తగ్గుతున్నాయని వ్యక్తమవుతున్న ఆందోళనలను కూడా మంత్రి తోసిపుచ్చారు. సంప్రదాయ పొదుపు మార్గాల్లో మార్పులు వస్తున్నా, వాస్తవంగా పొదుపు పెరుగుతూ ఉందని ఆమె చెప్పుకున్నారు. బ్యాంకు రుణాలు కూడా మరింత ప్రోత్సహించబడుతున్నాయనీ, ఆస్తులు పెరుగుతున్నాయనీ ఆమె తెలిపారు. అయితే ఈ నెల పొడుగునా భారత్–అమెరికా వ్యాపార సంబంధాలు, విదేశీ పెట్టుబడులు, డాలర్ కొనుగోళ్లు వంటి అంశాలు రూపాయి విలువపై ఒత్తిడి తీసుకురావడంలో ప్రధాన కారణంగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్–టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దాం

- విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని, ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ కు వెల్లడి
- రాష్ట్ర విభజన కారణంగా కోల్పోయిన అనేక శిక్షణా సంస్థలతోపాటు ఏపీకి సంగీత, నాటక, నృత్య శిక్షణ సంస్థ కేటాయించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించిన మంత్రి దుర్గేష్
- నేటి తరానికి కళారూపాల ఆవశ్యకతను వివరించి వాటిపై అనురక్తి కలిగించే బాధ్యతను తీసుకుందామని పిలుపు
- కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక వైభవానికి పెద్ద పీట వేస్తుందని వెల్లడి



విజయవాడ, ప్రజాభూమి ప్రతినిధి
అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీద ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే ఘనంగా సత్కరించారు.. బొబ్బిలి వీణ ను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రతిపాదనలు అందించినట్లు కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ జనరల్ కు వెల్లడించారు. సంబంధిత అంశాన్ని ఫాలో అప్ చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా రాష్ట్ర విభజన కారణంగా కోల్పోయిన అనేక కళా సంస్థలు ఏపీకి రావాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి సంగీత, నాటక, నృత్య శిక్షణ సంస్థ కేటాయించాల్సిందిగా కేంద్రానికి ప్రతిపాదనలు అందించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తు చేశారు. కళారూపాలపై నేటి తరంలో అనురక్తి కలిగించాలని, కూటమి ప్రభుత్వం కళారూపాలను ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తుందని ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, శ్యామశాస్త్రి తదితర తెలుగు వాగ్గేయకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మూడోసారి కృష్ణా నది తీరాన జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఇదొక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమం అని అభివర్ణించారు. కృష్ణవేణి తరంగాల మధ్య జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం సంగీత ధ్వని అని, సంగీత ఝురి అని పేర్కొన్నారు. అజరామరమైన సంగీత ప్రవాహానికి, కళా సంస్కృతిక వైభవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామ అన్నారు. సంగీతం, నాట్యం, నటన తదితర కళారూపాల్లో నిష్ణాతులైన కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉన్నారని గుర్తు చేసారు.సంగీత ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లటానికి మేము సైతం అంటూ అనునిత్యం కళారూపాలని ప్రదర్శించేటువంటి కళాకారులకు, పాల్గొని విజయవంతం చేసే సంగీత ప్రియులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, స్వయాన కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సంగీత విధానాలు, కళా సాంస్కృతిక రూపాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. వివిధ రంగాల్లో మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరంపరలో కొట్టుకుపోతున్న నేటి యువతరానికి కళారూపాల ప్రాశస్త్యాన్ని తెలపాల్సిన అవసరం ఉన్నారు. ప్రత్యేకించి కళా, సంస్కృతిక రంగాల్లో మూలాలను వివరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిత్యం విమర్శ, ప్రతివిమర్శలతో రగిలే రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజాసేవకి పునరంకితమయ్యేందుకు ప్రేరణగా ఉంటాయన్నారు. కుల, మతాలు లేని సంగీతానికి, కళారూపాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వం పరంగా తెలుగు జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ తదితర కళారూపాలను నేటి తరానికి అందిస్తామన్నారు. ఆయా కళారూపాల మాధుర్యాన్ని నేటి తరానికి తెలియచెప్పితే ప్రపంచం చెంతకు రాయబారులుగా తీసుకెళ్తారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

ఇది రెండు రోజులు కార్యక్రమం అయినప్పటికీ కూడా దీన్ని మనం నిరంతరాయంగా కొనసాగించుకునే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. ఏ రంగాల్లో ఉన్నప్పటికీ మన ఆచారాలు, సంప్రదాయాలు, కళా రీతుల్ని పిల్లలకు నేర్పించటాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కేవలం విజయవాడలోనే కాకుండా గోదావరి తీరం రాజమండ్రి, శ్రీశైలం, మంగళగిరి, శ్రీకాళహస్తి మొవ్వ తదితర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి కందుల దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట రామన్ హెగ్డే, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, ప్రముఖ సంగీత విద్వాంసులు మల్లాది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్యపేట లోని ప్రధాన దేవాలయాల్లో టెంపుల్ టూరిజం అమలు ప్రసాదం స్కీమ్ ద్వారా నిధులు ఇవ్వండి

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కలిసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట , ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాలలో టెంపుల్ టూరిజం అమలు మరియు ప్రసాదం స్కీం ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కోరారు.శనివారం ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గంలోని 19 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాల కోసం అనుమతులు, అలాగే టెంపుల్ టూరిజం మరియు ప్రసాదం స్కీమ్ ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంతిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ముక్త్యేశ్వరపురం శ్రీ కోటిలింగ హరిహర మహాక్షేత్రంవేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లకు టెంపుల్ టూరిజం మరియు ప్రసాదం స్కీం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 13వ తేదీ వేదాద్రి గుడి ఘాట్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మంత్రి ని ఆహ్వానించారు.నియోజకవర్గంలోని ఈనాం భూముల సమస్యపై కూడా వివరంగా చర్చించగా, దీనిపై మంత్రివర్యులు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రానున్న అసెంబ్లీలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేదాద్రి దేవస్థానం కార్యం నిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు , కెసిపి సిమెంట్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## రబీకి ఎరువులు సిద్ధం..

- అవసరానికి అనుగుణంగా అందుబాటులో వివిధ ఎరువులు
- రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఎరువుల వినియోగంలో అధికారుల సూచనలు పాటించాలి
- భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను ఉపయోగించాలి
- నానో, జీవన ఎరువుల వినియోగంపైనా దృష్టిపెట్టాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సన్నద్ధతా చర్యల్లో భాగంగా రబీ సీజన్‌కు వివిధ రకాల ఎరువులను సిద్ధంగా ఉంచుతున్నామని.. ప్రస్తుతం అవసరానికి అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లాలో రబీకి ఎరువుల అవసరం, లభ్యత, ధాన్యం కొనుగోళ్లుపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రబీలో 33,765 హెక్టార్లలో వివిధ పంటల సాగు చేపట్టడం జరుగుతుందన్న అంచనాలకు అనుగుణంగా ఎరువుల సరఫరా ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. డిసెంబర్ నెలకు 17,812 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండగా ప్రస్తుతం 27,542 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 7,815 మెట్రిక్ టన్నుల యూరియా, 1,983 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,720 మెట్రిక్ టన్నుల పొటాష్, 13,659 మెట్రిక్ టన్నుల కాంప్లెక్సులు, 2,365 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రైతులు భూసార పరీక్షల కార్డుల ఆధారంగా ఎరువులను అధికారుల సూచనలు మేరకు, శాస్త్రీయ దృక్పథంతో ఉపయోగించాలని లేదంటే భూసారం దెబ్బతింటుందని, పర్యావరణానికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. నానో, జీవన ఎరువులుపైనా అవగాహన పెంచుకొని డ్రోన్ల సహాయంతో ఎరువులను స్ప్రే చేసుకోవాలని సూచించారు.

ఎరువుల విషయంలో అపోహలను నమ్మకుండా ఏ సమాచారం కావాలన్నా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయొచ్చని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు వడివడిగా సాగుతోందని.. ఇప్పటికే 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని.. గన్నీ బ్యాగులకు ఎక్కడా కొరతలేదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.




## బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలి

- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లి
విశాల భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పాదుగొలిపిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ తెలిపారు. స్థానిక పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలి నందు బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దాసరి రవిశంకర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు, మహిళలకు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయని అన్నారు. రాజ్యాంగంలో బిఆర్ అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణమని, ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఈ తరం తప్పనిసరిగా - రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని, ఆ స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త బిఆర్ అంబేద్కర్ ఎస్సీ నాయకుల ఆధ్వర్యంలో 69వ వర్ధంతి వేడుకలు

వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వవర్ధంతిని ఎస్సీ సంఘ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, మాజీ చైర్మన్ రసూల్ ,లు హాజరై పట్టణంలోని పగలగొట్టిన బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాన హక్కులకై పోరాడి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్వతంత్ర సమర యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించాయన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్ర మౌళి, నరసారెడ్డి,కొంగనపల్లె మురళి,ఎస్టి నాయకుడు అంజనప్ప, కనక, సంపత్, శ్రీరాములు, గంగిరెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, కౌన్సిలర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలి

అంబేద్కర్ కు నివాళులర్పించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ లైన్ సమీపం లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, ఏపీ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కోలా ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిశాల భారత దేశంలో సామాజిక సంస్కరణలకు పాదుగొలిపిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. అణగారిన వర్గాలకు, మహిళలకు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయని అన్నారు.

రాజ్యాంగంలో బిఆర్ అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణ మని, ఆ మహనీయుడి 69వ వర్ధంతి సందర్భంగా ఈ తరం తప్పనిసరిగా - రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఆయన స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అశోకు, తరుణ్, మనీ, ప్రకాష్ రాజ్, యెహోషువ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎస్ డాటా ఎంట్రీ అభ్యర్థుల అభ్యంతరాల పరిశీలన



ప్రజాభూమి,కడప సిటీ :
జాతీయ ఆరోగ్య పథకములో ని యూపీహెచ్ఎస్ ప్రోగాం న ందు డెటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేయుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అభ్యంతరాలను30 డిసెంబర్ 2025 సాయంత్రం ఐదు గంట ల లోపల తెలియజేయాలని వైఎస్ఆర్ కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియామకపు ప్రకటననెం.02/2025 ద్వారా దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల యొక్క ప్రొవిజనల్,మెరిట్ జాబితా ను డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. కే ఏ డి ఏ పి ఏ. ఏపీ. జి ఓ వి. ఐ ఎన్ వెబ్ సైట్ నందు ఉంచడ మైనది అని తెలిపారు. సదరు మెరిట్ జాబితా పై అభ్యర్థుల యొక్క అభ్యంతరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కడప కార్యాలయము నందు 2025 డిసెంబర్ 30వ తేది సాయంత్రం 5 గంటల లోపల స్వయముగా అందజేయవలసిందిగా ఆయన కోరారు.గడువు తరువాత సమర్పించిన అభ్యంతరాలను పరిగణించబడవు అని డాక్టర్ కే నాగరాజు తెలిపారు.


## జగ్గయ్యపేట వి ఎస్ పి టౌన్ షిప్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, ఎస్సీ అండ్ ఎస్టి అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట వి ఎస్ పి టౌన్‌షిప్‌లోని అంబేద్కర్ పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజీఎం అండ్ జేఎల్ఎం ఇన్చార్జ్ పి. కిరణ్ కుమార్ తదితర ఉద్యోగ ప్రతినిధులు నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూభారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలు అపారమైనవి అన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమమైనదిగా నిలిచిందనీ. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం వంటి విలువలను పాటిస్తూ ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి కృషి చేయాలి” అని పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షుడు విస్లావత్ రామ్ చందర్ నాయక్ మాట్లాడుతూఅంబేద్కర్ చూపిన దారి—విద్య, హక్కులు, సమానత్వం—ప్రతి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సమాజంలో ప్రజాస్వామ్య విలువలను బలపరచడం మన అందరి బాధ్యత” అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఉద్యోగులుకె వి టి చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్, కిరణ్ కుమార్ సింగ్, రామ కృష్ణ, ముకుంద, రవీందర్, అబ్దుల్ గౌస్,వలి బాబు, హేమ నాయక్, మల్లం రాంప్రసాద్, రవితేజ, కస్ప రెడ్డి, మోహన్,శ్రీధర్,అలాగే స్కూల్ విద్యార్థులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు



ప్రజాభూమి,పులివెందుల టౌన్
పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లో పులివెందుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలోని పిచ్చి మొక్క లను, చెత్తాచెదారాలను తొలగించారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముంగిట పిచ్చి మొక్కలు,చెత్తాచెదా రాలు లేకుండా చూసుకోవాలన్నారు. పిచ్చి మొక్క లు చెత్తాచెదారాలు ఉంటే దోమలు అభివృద్ధి చెంది అనేక రోగాలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను చెత్తాచెదారాలను తొలగించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## పులివెందుల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులు దృష్టి పెట్టాలి

జడ్పీ సమావేశంలో జడ్పీటీసీమారెడ్డి లతా రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి శనివారం హాజరయ్యారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో చేపట్టాల్సిన ముఖ్యమైన పనుల గురించి ఆమె ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 7, డిసెంబర్ 2025


## చింతలపూడిలో డా.బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి–చింతలపూడి

ఎంత ఎక్కువ కాలం బతికా మన్నది కాదు –ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం మనీ నిరూపించుకున్న వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, స్ఫూర్తి ప్రదాత అని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మొత్తం రూ. 11,76,125 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొత్తం 11 మంది లబ్ధిదారులకు రూ. 11,76,125 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, మన్నిడి సాయిబాబా, కన్నయ్య, శ్రీకాంత్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు




ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం ఉప్పల మెట్ట మీద అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో సీనియర్ నాయకులు కర్ర శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించారని భవిష్య తరాల అభ్యున్నతని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని ప్రపంచ మేధావిగా పేరు పొందారని అన్నారు ఈ కార్యక్రమంలో వాసా రామకృష్ణారావు కంప రాజేంద్ర బాబు మాకనబోయిన కృష్ణ వెంపల రాజు పాలపర్తి రాజు సింగవరపు మనోజ్ మేడిద భగవాన్ షేక్ రషీద్ మాకన బోయిన మురళి గంటా అనురాధ సేలం రాంబాబు మేడిద నాగ భవాని మంగ సునీల్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రజాస్వామ్య మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

–డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

భారత ప్రజాస్వామ్య మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు అన్నారు. బుట్టయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. మనేంద్ర రావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, భారత ప్రజాస్వామ్య మార్గదర్శకుడు అని కొనియాడారు. విద్యార్థులు బాబా సాహెబ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా. అక్కులన్న, మర్రి వెంకటేశ్వర రావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బుట్టాయగూడెం అంబేద్కర్ కాలనీలో....**

డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్, ప్రజాసంఘాల నాయకులు శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పటిష్టంగా అమలు చేయాలని, అంటరానితనం, కుల వివక్షత అంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.డేవిడ్ రాజు, బి. విజయరాజు, దాసు, జి. వెంకటరావు, బట్టు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచి రైతులను ఆదుకోండి

- కేంద్రానికి ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ విజ్ఞప్తి.
- కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలిసిన ఏలూరు ఎంపీ.
- ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి.
- క్రూడ్ పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గించటం వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ లేఖ.
- డైనమిక్ దిగుమతి సుంకం విధానంపై సూచనలు.

ప్రజా ప్రతినిధి ప్రతినిధి–ఏలూరు జిల్లా

సాగు ఖర్చుల కంటే మార్కెట్లో లభిస్తున్న ధరలు తగ్గిపోయి ఆయిల్ పామ్ రైతులు నష్టపోతున్న పరిస్థితుల పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ను కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఇటీవల ముడి పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని 10 శాతం తగ్గించటం వల్ల దేశీయంగా ధరలు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, దిగుమతి సుంకాన్ని పెంచాల్సిన ఆవశ్యకతను పేర్కొంటూ ఒక లేఖను వాణిజ్య కార్యదర్శికి అందించారు. భారతదేశ పామాయిల్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 60 శాతంగా ఉందన్న ఎంపీ, ధరలు తగ్గి నష్టాలపాలవుతున్న రైతులను ఆదుకోవాలని తన లేఖలో కోరారు.ముడి పామాయిల్ పై (సిపిఓ ) దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించటం వల్ల ధర మెట్రిక్ టన్నుకు రూ. 1,29,000 నుంచి 1,00,000 కు తగ్గింది. దీని కారణంగా తాజా ఆయిల్ పామ్ గెలల (ఎఫ్ ఎఫ్ బి) ధర టన్నుకు రూ. 21,000 నుంచి 17,800 కు తగ్గిపోయిన పరిస్థితిని ఎంపీ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ సాగు ఖర్చు టన్నుకు 22,000 వరకూ అవుతుండగా మార్కెట్ ధర 17,800కు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టాలు పాలవుతున్నారన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, అధిక ఇన్ పుట్ ఖర్చులు, మారుతున్న వాతావరణ పరిస్థితులు, మరియు పెరుగుతున్న తెగుళ్ల కారణంగా ఇప్పటికే అధిక భారాన్ని ఎదుర్కొంటున్న రైతులకు ధరలు తగ్గిపోవటం ఆయిల్ పామ్ సాగుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



గత 30 సంవత్సరాల్లో ప్రభుత్వ ధరల విధానాల కారణంగా దాదాపు 1.2 లక్షల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ తోటలు సాగు తగ్గిపోయిందన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఈ పరిస్థితినుంచి బయటపడి, రైతులను ఆదుకునేందుకు రెండు ప్రధాన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మొదటగా, ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 40 శాతానికి పునరుద్ధరించవలసిందిగా కోరారు. 2022వ సంవత్సరంలో ముడి పామాయిల్ పై దిగుమతి సుంకం 49 శాతం గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. రెండవది, ఆయిల్ పామ్ సాగు ఖర్చులను కవర్ చేస్తూ స్థిరమైన ధరలను పొందేగలిగేలా ముడి పామాయిల్ ధర మెట్రిక్ టన్నుకు 1,30,000 కంటే తగ్గకుండా ఉండేలా డైనమిక్ దిగుమతి సుంకం విధానాన్ని రూపొందించాల్సిందిగా ఎంపీ కోరారు. ఈ రెండు విషయాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుంటేనే నష్టాన్ని నివారించి, రైతుల విశ్వాసాన్ని పునరుద్ధరించటానికి సాధ్యమవుతుందని తన లేఖలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఎంపీ లేఖలో ప్రస్తావించిన అంశాలను పరిశీలించిన వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆయిల్ పామ్ రైతులకు న్యాయం జరిగేట్లు చూస్తానని హామీ ఇచ్చారని ఎంపీ కార్యాలయ వర్గాలు తెలియచేశాయి. కాగా, తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళుతూ ఢిల్లీ స్థాయిలో పట్టువదలకుండా తమ కోసం కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఏలూరు జిల్లా పామాయిల్ రైతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

### జనసేన పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత

# డా.బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు

ప్రజా ప్రతినిధి ప్రతినిధి–ఏలూరు

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను భావితరాలవారు ముందుకు తీసుకెళ్లాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పిలుపునిచ్చారు.శనివారం ఏలూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరై డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని రెడ్డి అప్పల నాయుడు




పిలుపునిచ్చారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శకమే కాకుండా భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే గొప్ప బలమైన రాజ్యాంగ విధమైన పాలనను ప్రవేశపెట్టిన వ్యక్తని, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ అసెంబ్లీ వ్యవస్థలను, ఆయన నిర్మించిన ప్రభుత్వ వ్యవస్థలను ఎలా నడపాలో నిర్మించిన మహోన్నత వ్యక్తి కి ఈ సందర్భంగా జనసేన పార్టీ నుంచి ప్రజలందరి తరపున నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామ కృష్ణ ప్రసాద్, నగర అధ్యక్షులు వీరంకి పండు, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దళితులు సహా దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమా నత్వం, ప్రజాస్వామ్యం వెనుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి, ఆయన రాసిన పటిష్ట రాజ్యాంగమే కారణమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బంది పూర్తి అంకితభావంతో విధులు నిర్వహించాలి

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

ఉపాధిగా మాత్రమే భావించకుండా అంగన్వాడీలు తమ సేవలను ఎంతో అంకిత భావంతో నిర్వర్తించటం అభినందనీయమని – బాలల సంరక్షణ, పౌష్టికాహార పంపిణీలో సదరు సిబ్బంది మరింత చొరవ చూపాలనీ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనీ 18 “మినీ” అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలు గా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన నేపథ్యంలో సంబంధిత 18 అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఉత్తర్వులను స్వయంగా అందచేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలల మహిళల సంరక్షణ విభాగాల అభివృద్ధికి, అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అదేవిధంగా పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 18 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం ద్వారా సిబ్బందికి వేతనాలు పెరగడంతో పాటు సహాయక సిబ్బందిని కూడా నియమించుకునే వెసులుబాటు కలుగుతుందని తద్వారా స్థానిక బాలలకు మహిళలకు సంక్షేమానికి మరింత మేలు కలిగేలా దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీలు సైతం తమ విధుల పట్ల ఎటువంటి



అలసత్వం, అవినీతికి తావు లేకుండా విధులు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల పట్ల ఆప్యాయత కలిగి ఉండాలని, వారికి పెట్టే ఆహారం పట్ల మరింత శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ సందర్భంగా 18 మంది అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఫాతిమున్నిసా బేగం సహా పలువురు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8న కేంద్ర విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు ప్రతులను దగ్ధం చేయండి

### రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఇవి రెండూ రైతాంగానికి తీవ్రం నష్టం కలిగిస్తాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఏలూరు అన్నే భవనంలో వారు మాట్లాడుతూ ఈనెల 8న విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామాలలో కదిలి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.విద్యుత్ బిల్లు 2025 ప్రకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రైవేటుపరం అవుతాయన్నారు. దీనివల్ల వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఉండదన్నారు. దళితులు, గిరిజనులు, వివిధ సామాజిక తరగతులు, పేదలు బలహీన వర్గాలకు ఇచ్చే విద్యుత్ రాయితీ, చిన్న చిన్న పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్తు రాయితీ ఉండదన్నారు. దానితో పాటుగా గృహ వినియోగదారులపై ఇప్పటికి ఉన్న విద్యుత్ చార్జీలకు అదనంగా మరింత భారం పడుతుందని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం విద్యుత్తు రాష్ట్రాల జాబితాలో ఉన్నదని, రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తన



గుప్పిట్లోకి తీసుకుంటున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విత్తన బిల్లు 2025 పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాల కొరకే ఉపయోగపడుతుందన్నారు. స్వదేశీ, విదేశీ విత్తన కంపెనీల యొక్క లాభాలు, వాటి రక్షణ కొరకు మాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందని చెప్పారు. నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించే బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదని, దీని వలన రైతాంగం నష్టపోతారని మరింత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రకంగా ఇది పూర్తిగా రైతులకు వ్యతిరేకమైన, విత్తన కంపెనీలకు అనుకూలమైన చట్టం అని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రాల జాబితాలో ఉన్నదని, రాష్ట్రాల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా విత్తన బిల్లు తీసుకువచ్చిందని విమర్శించారు. రైతు వ్యతిరేక రైతు వ్యతిరేక,ప్రజావ్యతిరేక కేంద్ర విద్యుత్ బిల్లు,విత్తన బిల్లులను అందరూ వ్యతిరేకించాలని కోరారు.

## పగడ్బందీగా పదవ తరగతి వందరోజుల ప్రణాళిక అమలు

### ఎంఈఓ ఎం.కృష్ణప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి–కుక్కునూరు

కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఆర్జెడి కాకినాడ డీఈవో ఏలూరు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కుక్కునూరు మండలం లో ఉన్న అన్ని యాజమాన్య పాఠశాలలో 10వ తరగతి వందరోజుల కార్యచరణ ప్రణాళిక శనివారం నుండి ప్రారంభమైందని మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణప్రసాద్ తెలిపారు యాక్షన్ ప్లాన్ కు సంబంధిత అన్ని పత్రాలు లీప్ యాప్ లో అందుబాటులో ఉన్నాయని అన్ని హై స్కూల్ హెడ్మాస్టర్లు మరియు ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం యాక్షన్ ప్లాన్ ను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు మండల పరిధిలోని యాక్షన్ ప్లాన్ అమ్లును పర్యవేక్షించడానికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక్కో మండల స్థాయి గెజిటెడ్ అధికారిని నియమించి ఆ స్కూల్స్ ను దత్తత తీసుకోవడం జరిగినదని స్పష్టం చేశారు రోజువారి స్లిప్ పరీక్షల సకాలంలో నిర్వహించబడుతున్నాయని ఆ మార్కులు లీఫ్ యాప్ లో అప్లోడ్ చేయబడ్డాయో లేదో నిర్ధారించుకోవాలని విశ్లేషణ మరియు మార్గదర్శకత్వం కోసం రెమిడీయల్ స్టేషన్లను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని మరియు విద్యార్థుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా రాబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు



మార్చి 2026 కి అన్ని విద్యార్థుల విద్యాసంసిద్ధతను నిర్ధారించుకోవచ్చని సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కుకునూరు మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణప్రసాద్ తెలియజేశారు

# పోలీస్ వ్యవస్థకు... హెూంగార్డులు వెన్నెముక

## ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

హెూంగార్డుల 63వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమలాపురం పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిపారు. హెూంగార్డుల సేవలు అభినందనీయమని, పోలీస్ వ్యవస్థ బలోపేతంలో వారికి కీలక పాత్ర ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్.పి.రాహుల్ మీనా కొనియాడారు. డిసెంబర్ 6, శనివారం నాడు 63వ హెూంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురంలోని జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) నందు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ హెూంగార్డులు ఎలాంటి స్వార్థం లేకుండా, నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు అదనపు బలాన్ని అందిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ నుండి మొదలుకొని, శాంతిభద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్, బందోబస్తు విధులు, అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు వంటి అన్ని విభాగాలలోనూ హెూంగార్డుల సేవలు వెలకట్టలేనివని తెలిపారు 1946లో బొంబాయి రాష్ట్రంలో సివిల్ గార్డ్స్ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవస్థ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించి, పోలీసు బలగాలకు ముఖ్యమైన సహాయకారిగా మారిందని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని హెూంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ హెూంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పెరేడ్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేశారు. అలాగే, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ ,అమలాపురం డీఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు డి సి ఆర్ బి సీఐ శ్రీ మురళి కృష్ణ ,ఆర్ ఐ కోటేశ్వరరావు మరియు ఆర్ఐ బ్రహ్మానందం మరియు అమలాపురం పట్టణ సీఐ వీరబాబు ఇతర పోలీస్ అధికారులు, హెూంగార్డులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 5 నెలల విరామం అనంతరం
# తిరిగి ప్రారంభం అయిన అన్నదాన భవనం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం వెంకన్న ఆలయంలో ప్రతీ శనివారం నిర్వహించే అన్నదానానికి సంబందించిన నూతన భవనం 5 నెలల విరామం అనంతరం తిరిగి ప్రారంభం అయ్యింది. దీనిని అల్లవరానికి చెందిన బండిగుప్తాపు పాండురంగ ధనసహాయంతో 2024 మర్చి 17 న నిర్మాణం పూర్తి చేసారు. అప్పటినుండి సుమారు ఏడాదికాలంగా బఫె పద్దతిలో అన్నదానం నిర్వహించేవారు 5నెలల క్రితం ఈ భవనంలో అన్నదానాన్ని నిలిపేసారు. గడిచిన కార్తీకమాసంలో భక్తులు భోజనాలు చెయ్యడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనగ స్థానికులు ఈ విషయాన్నీ దేవస్థాన ఈఓ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఈఓ చొరవ చూపి త్వరిత గతిన పనులు పూర్తిచెయ్యాలని ఆదేశించారు వెంటనే ధాత ముందుకు వచ్చి గ్రానైట్ తో బల్లలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి తిరిగి శనివారం ధాత బండిగుప్తాపు పాండురంగ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అన్నదాన భవనం తిరిగి ప్రారంభించడంపై స్థానికులు ధాత పాండురంగ కు, ఈఓ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేసారు.

## కాకినాడ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తులసి సాయి అపర్ణ



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఈరోజు బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు గా తులసి సాయి అపర్ణ నియమించడం హర్షభరితంగా స్వాగతిస్తున్నామని తెలియజేయడం జరిగింది. నారీసశక్తికరణ, సామాజిక న్యాయం, అభివృద్ధి ఈ మూడు రంగాల్లో పార్టీ సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకెళ్లగల సమర్థ నాయకత్వం తులసి సాయి అపర్ణలో ఉన్నదని మా పూర్తి నమ్మకం. మహిళల హక్కులు, భద్రత, విద్య, ఉపాధి అవకాశాల పెంపు వంటి కీలక అంశాలపై పార్టీ కార్యకలాపాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని భావిస్తున్నాము. మహిళా మోర్చాను మరింత బలోపేతం చేసి, గ్రామీణ స్థాయిలోనుండి జాతీయస్థాయికి మహిళల పాల్గొనివలనాన్ని పెంచే దిశగా ఆమె తీసుకునే చర్యలకు మా సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాము. తులసి అపర్ణ నాయకత్వంలో మహిళా మోర్చా కాకినాడ జిల్లా లొ మరింత శక్తివంతమైన ఉద్యమంగా అభివ ృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ లక్ష్యాలను సఫలీకృతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని మా విశ్వాసంతో వారిని మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది. సాయి అపర్ణ మాట్లాడుతు నాకు పార్టీ ఇచ్చిన బాధ్యత పై నేను కృతజ్ఞతలు తెలియచేస్తూ పార్టీ బలోపేతానికి మహిళా విభాగం బలోపేతానికి కృషి చేస్తాను అని అదేవిదంగా నాపై నమ్మకం తో నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు కి మరియు రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిధా రాజ్ ధన్యవాదములు తెలిపారు

## బలహీన వర్గాల ఆశాజ్యోతి,
# యుగ పురుషుడు, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

## ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పలివల రవి అనంత కుమార్, అంబటి చిన్న పేర్కొన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరరేగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నందు ఘాటీ సెంటర్, బ్యాంక్ పేట, రాగంపేట, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఇంద్ర పాలెం సెంటర్‌లనందు అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, కుల వివక్షతను తొలగించి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణ సాధనకు కృషి చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువత సూర్తీ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, పెదపూడి కుమార్, తుమ్మల రమేష్, బుంగా నాగరాజు, కటౌట్ శ్రీను, పాలిక నాని, బత్తిన ఉమా, పొంగా బుజ్జి, సంఘాని నాగూర్, కర్నేడి వరప్రసాద్, కోలా ఎల్లారావు, కంది కృప, పెదపూడి ప్రసాద్, శ్రీనివాస్ చౌదరి, డోకుబుర్ర రాజు, రెడ్డనం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికీ చేసిన సేవలు ఎప్పటికి నిలుస్తాయి

## కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

భారత దేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన ద ృఢమైన రాజ్యంగం, ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ సూర్తీగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం డా.బీఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జన, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందరరేగా డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి డీఎంఈ వీసీ డాక్టర్ బాబ్జి ఏర్పాటు చేసిన జై భీమ్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీబోర్డ్ ప్లేయర్ సుందరపల్లి ఫణి కుమార్, యడ్ల కుటుంబరావు, పి.విరబాబు, ప్రసాదరావు, బృందం అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన గీతాలాపన ఆలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం, అందించిన సేవలను ప్రతి ఒక్కరూ తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకటరావు, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేమవరంలో పిఎసిఎస్
# నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం రూరల్ మండలం వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీ ఏ సీ ఎస్ భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, ఆర్డీఎస్ ప్రసాద్, కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, సుధా చిన్న, నాగమానస, లింగోలు పండు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మద్దాలవారి పేటలో అంబేద్కర్ 69 వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించు కొని అమలాపురం నియోజకవర్గం మద్దలవారిపేటలో ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్,ఈ సందర్భంగా సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నేడు న్యాయం జరుగుతుందంటే అందుకు కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంతేకాకుండా బడుగు, బలహీన వర్గాల వారికి రక్షణ లభించడం వెనక ఆయన చేసిన కృషి ఎనలేనిదనే అభిప్రా యాన్ని వెల్లిబుచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించు కుందామని ప్రజలకు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ ,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస రావ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సరేళ్ళ రామకృష్ణ,14వ వార్డు కౌన్సిలర్ నాగవరపు వెంకటేశ్వరావు నాయకులు పులపర్తి వెంకటేశ్వరరావు, గూటం సాయి, మాకే సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ శంకర్ మహెూత్సవాల్లో పాల్గొని దర్శించుకున్న
# ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ గౌరీ శంకర్ మహెూత్సవాల్లో ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ వై సి పి నాయకుడు ముదునూరి కృష్ణం రాజు శనివారం పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ వారికి 15 వేల రూపాయల విరాళాన్ని అందచేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

## వైసిపి నేత కుంచే రమణారావు





ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగు తాయని విద్యకు పేదరికం అడ్డుకాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ రామస్వామితోట కు చెందిన నల్లా దినేష్ కుమార్ కుమారుడు నల్లా వీర మనోహర్ ఆరవ తరగతి కాట్రేనికోన శ్రీవాణి కాన్వెంట్ లో చదువుతున్నాడు. చదువు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 15 వేలు చెక్కును తల్లి నల్లా మహాలక్ష్మి కి ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసారు. చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు ఈ సందరరేగా వీర మనోహర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు పినిపే జయరాజ్,నక్కా సంపత్,సరెళ్ల రామకృష్ణ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుని వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- దేశానికి దశ,దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి డా.బాబా సాహెబ్ అంబేద్కర్.
- ఆయన అందించిన రాజ్యాంగం దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంది.
- కొత్తపేటలో జరిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - నవ భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ కోవిదులు, ప్రపంచంలోనే గొప్ప మేధావి, తత్వవేత్త, దేశానికి దిశ, దశా నిర్దేశం చేసిన మహానుభావులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్, పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం, చూపించిన మార్గం నిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప, చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న ఈ దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయంటే అందుకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మార్గదర్శిగా నిలిచిందన్నారు. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా 2047కి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని వికసిత భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ప్రయతిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాని కృషితో ఆర్థికరంగంలో ప్రపంచంలోనే మూడో స్థానానికి భారత్ చేరిందన్నారు. దేశంలో గొప్ప రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, ప్రజాస్వామ్య విలువలతో ముందడుగు వేస్తే మనం కన్న కలలన్నీ నిజం చేసుకోగలుతామని తెలిపారు. రాజ్యాంగ విలువలతో పనిచేస్తే దేశం, రాష్ట్రం, గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించకపోతే అరాచకం వస్తుందని, నియంతృత్వం వస్తుందని, అరాచకం ప్రబలుతుందని అన్నారు. ఏ ప్రభుత్వమైతే రాజ్యాంగాన్ని మీరి నియంతృత్వంతో ప్రవర్తిస్తుందో వారిని గద్దె దింపే అవకాశం అంబేద్కర్ అందించారని, రాజ్యాంగ విలువలను పాటించే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు. తనను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన దళిత ఐక్యవేదిక మొదలైన సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 07 డిసెంబర్ 2025

## ఘనంగా నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ 69వ, వర్ధంతినీ శనివారం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా కార్యదర్శులు, పెద్దయ్య, నాగేశ్వరావు మాట్లాడుతూ! ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన మధ్య లేకపోయినా భారత రాజ్యాంగం రూపంలో సజీవంగా ఉన్నారని ఏదేవుడు,ఏదేవతలు మన తలరాతలు మార్చలేదు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ఆయన రాసిన రాజ్యాంగమే ఈరోజు మనల్ని రక్షిస్తున్నది. యావత్ జాతీయ స్ఫూర్తిదాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రూపంలో నిలిచిపోయారు. మరుపురాని మహానుభావుడు మరణం లేని మహానుభావుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు,పెద్దన్న, వెంకటేష్, రాజు, మడుగు పల్లి రామాంజనేయులు, భాస్కరెడ్డి, దేవరాజు, నారాయణ, వెంకటరాజు, నాగరాజు నారాయణస్వామి, మల్లి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.20 వేలు విరాళం అందించిన గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి పట్టణంలోని గుత్తి కోట ముఖద్వారం దగ్గర ఉన్న 9వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో షెడ్ నిర్మాణానికి గాను శనివారం గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి రూ.20 వేలు విరాళం అందజేశారు. పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు షెడ్ నిర్మాణం అవసరం ఉందని శుక్రవారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ప్రధానోపాధ్యాయుడు శేషాద్రి కోరారన్నారు. ఈ మేరకు తాను చదువుకున్న పాఠశాలకు తనవంతుగా రూ.20 వేలు విరాళంగా అందజేస్తున్నట్లు విజయ భాస్కర్ తెలిపారు. 2007 నుండి ఈ పాఠశాల విద్యార్థులకు భాస్కర్ సొసైటీ ద్వారా, గుత్తి కోట సంరక్షణ సమితి ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తన కుటుంబ పెద్దల ద్వారా గుత్తిలో ఎన్నో కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని, ఇది వరకు తన తాత కీర్తిశేషులు చౌదరి బసవరాజు గుత్తి బాలికల జూనియర్ కళాశాలకు కూడా తన వంతు విరాళం అందజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ సోదరులు చౌదరి శివకుమార్ , గుత్తి కోటవాస్తవ్యులు, సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు బాబా సాహెబ్, గుత్తి కోట పుస్తక రచయిత భాస్కర బ్రహ్మయ్య మనవడు మృత్యుంజయ రావు, సమితి సహాయ కార్యదర్శి వీరేష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ, స్కూల్ ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఎస్ యు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:



రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న యత్నాన్ని నిరసిస్తూ వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వం శీ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం గుంతకల్లు పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాంటి నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ ఎస్ యు నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, అంజి ,శర్మస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో శనివారం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అభిలాష అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ,బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, జనసేన అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండి అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి తలమానికంగా మారిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మారిన విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో సిరి వరం క్రిష్టప్ప, ఈడిగ శ్రీనివాసులు, ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, సిటీ ఆంజనేయులు, బయన్నపల్లి రవి, గోవిందు, మంజునాథ్, డైరీ శ్రీరామప్ప, తెలుగు మహిళ అరుణమ్మ, అంగడి అంజి, హెూటల్ బసవ రాజ్, నారాయణ, ఎన్బికె మూర్తి లతోపాటు అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న: సి ఎస్, కలెక్టర్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం జిల్లా పర్యటనకు నిమిత్తం కలెక్టరేట్ చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పూల మొక్కను అందించి సాధారణ స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ, సీఎండిశివశంకర్, జెసి, డిఆర్వో మలోల. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సీఎస్ విజయానంద్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఏపీఎస్పీడిసిఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తిరుపతి ఏపీఎస్పీడిసిఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ తోలేటి, ఎండి ఎన్ఆర్ఈడిసి కమలాకర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్, ప్రాజెక్టు సీజీఎం రమణదేవి, ఐపిసిఆర్ఏపి సీజీఎం ఉమాపతి,సోలార్ జిఎం విజయన్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖకు మంచిపేరు తీసుకొచ్చేలా సమిష్టి విధులు నిర్వర్తిద్దాం ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

### -హెూంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించి హెూంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి





అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ తొలినాళ్లలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హెూంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోందన్నారు. హెూంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలు అందిస్తుండటం అభినందనీయం అన్నారు. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటింగ్ ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం అన్నారు. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హెూంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టాం అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హెూంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశామన్నారు. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలన్నారు. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఐ.డి కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ ముందు విన్నవించారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా విని సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం హెూంగార్డులకు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ , లెమన్ స్పూన్ , బ్యాండ్ పార్టీ మ్యూజిక్ ప్లే , మ్యూజికల్ ఛేయిర్ విజేతలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మెమొంటోలు ప్రదానం చేశారు. 500 మంది హెూంగార్డులకు టీషర్టులు పంపిణీ, వివిధ బందోబస్తులలో రోప్ పార్టీ, తదితర కీలక విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగపడే తెల్ల టీ షర్టులు 500 మంది హెూంగార్డులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు హెూంగార్డ్ ఇన్చార్జి జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్, రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, శివ, జిల్లాలోని హెూంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబూ.. గంగిరెద్దులా తలూపొద్దు..!

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతుల్ని ఆదుకోండి
- మీ కేసులపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదా?
- అచ్చెన్నా శవరాజకీయాలు చేయాల్సినఅవసరం మాకులేదు
- అన్నదాతలను శవాలుగా చేస్తోంది మీరు కాదా?
- ఏ పంటకైనా గిట్టుబాటు ధర కల్పిస్తున్నారా?
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



ప్రజా భూమి,అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునే విషయంలో కేంద్రంతో పోరాడాల్సిన చంద్రబాబు ఇక్కడి ప్రజలను, రైతులను పణంగా పెట్టి తన పాత కేసులను మాఫీ చేసుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. కేంద్రంలో ఈ రోజు ఎన్డీయే ప్రభుత్వం ఉందంటే అది ఇక్కడి ఎంపీల వల్లేనని గుర్తు చేశారు. ఒక్క వార్నింగ్ ఇస్తే కేంద్రం దిగి వస్తుందని, కానీ చంద్రబాబు మాత్రం తన స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద గంగిరెద్దులా తలూపుతున్నారని మండిపడ్డారు. 15 రోజులకు ఒకసారి వెళ్లి మోదీ కాళ్లు పట్టుకుని తన కేసులను మాఫీ చేసుకోవడానికి మాత్రమే సమయం వెచ్చిస్తున్నారని తెలిపారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పుట్లూరు మండలం ఎల్లుట్లలో అరటి రైతు నాగలింగం ఆత్మహత్య ఘటనను వైసీపీ శవరాజకీయాల కోసం వాడుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను అనంత వెంకటరామిరెడ్డి ఖండించారు. బాధిత కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వడంతో పాటు రైతాంగానికి తోడుగా ఉంటామని చెప్పడం కోసమే తాము ఎల్లుట్లకు వెళ్లామన్నారు. రైతులను ఆదుకోవాలని కోరితే శవ రాజకీయాలు చేస్తున్నామని మంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వ ఉదాసీనత, అసమర్థ విధానాల వల్లే రైతులు శవాలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టానికి విరుద్ధంగా రైతు నాగలింగం మృతదేహానికి తెల్లవారుజామునే పోస్టుమార్టం చేసి గ్రామానికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కనీసం బంధుమిత్రులందరూ వచ్చే అవకాశం కూడా లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి చేయించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ఈ రోజు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదన్నారు. అన్నదాతల దయనీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని మండిపడ్డారు. రైతు వద్ద పంటలకు మద్దతు ధరలు లేవని, కానీ మార్కెట్‌లో వినియోగదారులు మాత్రం అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం, దళారులు కలిసిపోవడం వల్లే దురాగతాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీం పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌లు ఢిల్లీ వెళ్లి గిట్టుబాటు ధరల కోసం పోరాడాలని ప్రధాని మోదీని డిమాండ్ చేయాలని సూచించారు. రైతుల ఎవరూ నిరాశ చెందొద్దని అన్ని రాజకీయాల పార్టీలు, సమాజం మీకు అండగా నిలబడుతుందని చెప్పారు. చావు పరిష్కారం కాదని, దాని వల్ల మీ కుటుంబాలను మరిన్ని కష్టాల్లో నెట్టివేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ టీటీడీ సభ్యులు అశ్వత్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత జిల్లాలో అన్నదాతల ఆత్మహత్యలు నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

ప్రజాభూమి, పుట్లూరు.






పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామం లో ఆత్మ హత్య చేసుకొని మృతి చెందిన రైతు కుటుంబాన్ని శనివారం పరామర్శించిన సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మరియు రైతు సంఘం కౌలు రైతు సంఘాల నాయకులు ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు తలారి నాగలింగమయ్య వయసు (46) తనకున్నటువంటి మూడు ఎకరాల భూమి లోను మరియు కౌలు కు 4 ఎకరాల భూమిలోను అరటి పంటలు సాగు చేయడానికి అధిక వడ్డీలతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన అరటిపంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక అప్పులు తీర్చలేని స్థితిలో ఆవేదనతో ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా విచారం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎల్లుట్ల గ్రామంలో ఘటనా స్థలాన్ని సందర్శించడం జరిగినది. ప్రభుత్వమే పంటల ధరలను హామీ ఇవ్వకపోవడం,, అరటి పంటలను సాగు చేసే రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం, రైతులను అధిక వడ్డీ అప్పుల పాలయ్యే పరిస్థితికి నెట్టివేయడం వంటి కారణాల వల్లే ఇటువంటి అమాయక రైతుల ప్రాణాలు విరిగిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు. రైతు తలారి నాగలింగమయ్య కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు అదేవిదంగా, అరటిపంట సాగు చేసే రైతులకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి) ప్రకటిచాలని, అధిక వడ్డీ అప్పులపై చర్యలు తీసుకుని రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు ప్రాణానికి విలువనిచ్చి ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతు సంఘం తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యాన వాణిజ్య పంటలు సాగు చేయడానికి అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు ఎవరు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఇటువంటి ఘటనలకు పాల్పడకుండా మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని రైతులను కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు గారు మాట్లాడుతూ వాణిజ్య పంటలు సాగు చేయడానికి అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకునే విధంగా ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించే విధంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండి రామకృష్ణ, కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు, ఈ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాము, జిల్లా నాయకులు మల్లెల శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు ఎం గోపాలకృష్ణ సిపిఐ నాయకులు పి పూలరంగడు రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి తలారి ఓబులయ్య రైతు సంఘం ఉపాధ్యక్షులు పెద్ద ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ!

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని గంగపుత్ర కమ్యూనిటీ హాల్ అనంతపురంలో శనివారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొని అన్ని రకాల పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పేదలు ప్రజలు పాల్గొని వైద్య చికిత్సలు చేయించుకున్నారు. తదనంతరం ఉచిత భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. మానవసేవే మాధవసేవ అని ఆరోగ్యం బాగుంటేనే మనిషి మనుగడ, దేశ సౌభాగ్యం కలుగుతుందని, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆశయాలను నెరవేర్చే దిశలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నిరంతరం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కంకణ బద్ధులు అవుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా మందులు, భోజనం ఏర్పాట్లు చేసిన ఆలంబన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మేక జనార్ధనకి, సవేరా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు గంగప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ట్రెజరర్ నాగేంద్ర, జిల్లా నాయకులు శంకర్, పామిడి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, నాగరాజు, వెంకీ, వెంకట, వెంగముని, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం కోసం ఒంటిమిట్టలో జేపీసీ నిరాహార దీక్షలు

### -జిల్లా మార్పుపై మండుతున్న జనవిజయం - రామాలయం సాక్షిగా ఆగ్రహ జ్వాలలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్టను కడప జిల్లా నుంచీ తీసివేసి అన్నమయ్య జిల్లాలోకి విలీనం చేసిన ప్రభుత్వ నిర్ణయం స్థానికుల లో తీవ్ర అసంతృప్తిని రగిలించింది. ప్రజల జీవన ప్రమాణాలు, రోజు వారీ పనులపై భారీ భారం మోపే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒంటిమి ట్ట జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామస్వామి ఆలయం వెనుకవైపున రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీక్ష మొదటి రోజున పాటూరు గంగిరెడ్డి, కట్ట యానాదయ్య, లక్ష్మీ నరసయ్య, సామ్రాట్ సుబ్బారెడ్డి, చంద్రపాల్, సాంబయ్య తదితరులు ముందుండి పాల్గొన్నా రు. ప్రాంతీయ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి సంఘీభావం తెలిపారు "ప్రజలను 80 కిలోమీటర్ల శిక్షకు గురిచేయడం అన్యాయం కొత్త జిల్లాకేంద్రం రాయచోటి ఒంటిమిట్టకు 80 కిలోమీటర్ల దూరంలో ఉండడం ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తోందని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్లు, పరీక్షలు, స్కాలర్‌షిప్‌ల కోసంబీ ఉద్యోగులు ధృవపత్రాలు, కార్యాలయ పనుల కోసంబీ రైతులు భూ వివాదాలు, పంట బీమా, నష్టపరిహారాల కోసం రాయచోటికి ప్రయాణించడం తమపై పడే భారీ భారం, సమయనష్టం, ఆర్థిక ఇబ్బందులు అని వివరించారు. వృద్ధులు, మహిళలు, పేద ప్రజలకు ఈ ప్రయాణం భరించలేనిదిగా మారిందని ఆవేదన వ్యక్తమైంది ఇది పరిపాలనా మార్పు కాదు ప్రజలపై దెబ్బ శతాబ్దాల చరిత్ర, ఆధ్యాత్మిక పుణ్యభూమి అయిన ఒంటిమిట్టను ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకుండా పక్కకు నెట్టడం



ఆత్మగౌరవాన్ని అవమానించడం అని జేఏసీ నేతలు మండిప డ్డారు. అభివృద్ధి పేరుతో తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలు చేయకపోగా, అన్ని రంగాల్లో వెనక్కి నెట్టే చర్య అని అన్నారు. కడపలోనే కొనసాగించాలి లేకపోతే రాజంపేటనే హెడ్‌క్వార్టర్ చేయాలి ఒంటిమిట్టను మళ్లీ కడప జిల్లాలోనే ఉంచాలని, ఒకవేళ అన్నమయ్య జిల్లాలో కొనసాగించాలని అనుకుంటే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటిం చాలని జేఏసీ డిమాండ్ చేసింది. రాయచోటి కేంద్రంగా కొనసాగితే మండలం తీవ్రంగా అణగా రుతుందని స్పష్టం చేసింది.

**కోదండరామస్వామి అండతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్షలు ఆగవు. అవసరమైతే ఆమరణ దీక్షలకు కూడా సిద్ధం" అని నాయకులు హెచ్చరించారు. ఇది కేవలం నిరసన కాదు, ఒంటిమిట్ట భవిష్యత్తును కాపాడుకునే ఉద్యమమని ప్రజలు చెప్పారు సంఘీభావానికి పెద్ద ఎత్తున స్పందన దీక్ష స్థలికి వెళ్లి మోదుగుల పెంచలయ్య, గజ్జల నరసింహారెడ్డి, అడ్వకేట్ రామదాసు, మావిళ్ళ ఈశ్వరయ్య, ఎస్వి రమణ, బొబ్బిలి రాయుడు, భాను ప్రకాష్ రాజు, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, రఘురాం రెడ్డి, సుబ్బరాయుడు, శెట్టిపల్లి నరసింహులు, రోశయ్య, బాలమునయ్య, గజ్జల శ్రీనివాసులు, మామిళ్ల కిట్టయ్య, వెంకటేష్ తదితరులు సంఘీభావం ప్రకటించారు ప్రజల వేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి జిల్లా నిర్ణయాన్ని పునఃసమీక్షించాల్సిందేనని జేఏసీ భావిస్తోంది. స్పందన లభించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది.

## డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు టిడిపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వవర్ధంతిని పురస్కరించుకుని శనివారం పులివెందుల పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబకపల్లి మునయ్య టిడిపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మునయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపు గా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గుర్తించాయన్నా రు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందు కు తీసుకెళ్లడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబ డి ఉందన్నారు. అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ. కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుం టూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్న తి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చు

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ సీతారామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల ని అర్బన్ సీఐ సీతారామి రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం పులివెందుల మున్సిపాలి టీ పరిధిలోని ఏపీ కార్లర్ లోని హార్టికల్చర్ యూని వర్సిటీ విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, డి. ఎస్. పి మురళి నాయక్ ల ఆదేశాల మేరకు సీఐ సీతారామిరెడ్డి మహిళా భద్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బధ్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్‌లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలిస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. చిన్న వయసులోజరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలిస్ విభాగం తరుపు న మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. సైబర్ నేరాలు ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీనెంబర్స్ 100,112, 1098లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.అనంతరం ఆయన యూనివర్సిటీ అధ్యాపకులతో పాటు యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## రంగసముద్రం పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల నియామక కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా

ప్రజాభూమి పోరుమామిళ్ల :
రంగసముద్రం పంచాయతీ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల నియామక కార్యక్రమం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మరియు వైయస్సార్సీపి రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ చిత్త గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధమ్మ, పార్టీ పరిశీలకులు చల్లా మధుసూదన రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, శివారెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మండల పరిశీలకులు ఓ. ప్రభాకర్ రెడ్డి, సమక్షంలో ప్రజా ఆమోదంతో ఎన్నుకోబడిన రంగసముద్రం పంచాయతీ వైయస్సార్సీపి కొత్త కమిటీ: పంచాయతీ పార్ట అధ్యక్షులు తులసి సురేష్ బాబు, దూల్ల రఘురామిరెడ్డి వివిధ విభాగాల అధ్యక్షులు కొండ పెద్ద సుబ్బారెడ్డి, మోపురి ఓబయ్య షేక్ అజ్గర్ భాష, మనం ఆంజనేయులు, రంపాటి రాఘవ బొజ్జ జయరాజ్, సిగ ఓబయ్య,ఆదిబోయిన రమేష్, మోపురి సుజాత, జింకతోటి సుజాత చెప్పలి రమేష్, ఇండ్ల రామిరెడ్డి రుద్రవరం హరిభూషణ్, రసం రాజశేఖర్ రెడ్డ పార్టీ పెద్దలు మాట్లాడుతూ ఈరోజు నుండి మీరు ప్రజాభిమానంతో ఎన్నుకోబడిన నాయకులు. ఇకపై పంచాయతీలో కమిటీ విస్తరణ చేపట్టి, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ కోసం అహర్నిశలు పనిచేయాలి" అని సూచించారు. ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సి. భాష, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, చెన్ను రాజశేఖర్, ఆదిబోయిన కొండయ్య, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, సుద్దమూర్తి, రాజారెడ్డి, రుద్రవరం నాగేంద్రప్రసాద్, పాల శ్రీనివాస శ్రీనివాస రెడ్డి, బాలుడు, మహబూబ్ పీరా తదితర వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను సన్మానించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా, నాగేంద్ర

ప్రజాభూమి పోరుమామిళ్ల :
బద్వేలు మార్కెట్ యార్డ్ ప్రమాణస్వీకారోత్సవాన్ని దిగ్విజయం చేసిన బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి కి బద్వేల్ మాజీ శాసనసభ సభ్యురాలు కే విజయమ్మని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది మన నియోజకవర్గ రైతులకు ఉపయోగకరంగా పనిచేయవలెనని దానికి మీకు ఎలాంటి సహాయ సహకారాలు అయినా నేను అందిస్తానని ఆమె తెలియజేశారు పోరుమామిళ్ల ఉప మార్కెట్ గురించి కూడా చర్చించడం జరిగింది ఏఎంసీ చైర్మన్ సుప్రజా, నాగేంద్ర మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ద్వారా నియోజకవర్గ రైతులకు సహాయపడడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర. అసెంబ్లీ కో కన్వీనర్ పళ్లెం శెట్టి పండరి. మండల కార్యదర్శి మోహన్ రెడ్డి. రాష్ట్ర ఓబిసి నాయకులు నారోజు రమణాచారి ఏఎంసి డైరెక్టర్ చిన్ని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాసిన రాజ్యాంగమే అన్నారు. అంబేద్కర్ అంటే ఒక కులానికో ఒక మతానికి నాయకుడు కాదని దేశంలో జీవించే ప్రతి మానవుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అన్నారు. మరణించి 69 ఏళ్లు గడిచిన ప్రజలందరి దేవుడైన అంబేద్కర్ ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు శంకర్, మౌలాలి, మాజీ సైనికులు శేఖర్ రెడ్డి, రామయ్య, సత్యం సద్దాం కొండ నరసింహారెడ్డి రామారావు పీరయ్య, పీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ కవర్లు వాడరాదు

ప్రజాభూమి,పులివెందుల
హెూటల్ల లో ప్లాస్టిక్ కవర్లు వాడరాదు అని సచివాలయ శానిటరీ సెక్రటరీ లు హెూటల్ యజమానుల కు సూచించారు.శనివారంమున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక ముద్దనూరు రోడ్డు లో ఉన్న హెూటళ్లు, దుకాణాలు నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. హెూటల్స్ లో ఇడ్లీ తయారు చేసేందుకు కూడా కవర్లు వాడుతున్నారని, అలాచేయరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే దుకాణ, హెూటల్ యొక్క లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు.



## ఒంటిమిట్ట-సిద్దవటం భవిష్యత్తుపై స్పష్టత కావాలి

### రాజంపేటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలి- ఒంటిమిట్ట కడపలోనే కొనసాగాలి : జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:
కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల భవిష్యత్తు, వాటి జిల్లా అనుబంధంపై కీలక చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఒంటిమిట్ట జడ్పిటిసి ఏ. ముద్దుకృష్ణారెడ్డి స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, "ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలి. ఒకవేళ అన్నమయ్య జిల్లాలో ఉంచాల్సి వచ్చినా, రాజంపేటకే కొత్త జిల్లా కేంద్రంగా అధికారిక ప్రకటన రావాలి" అని తీర్మాన రూపంలో సభ ముందుంచారు ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులు, చారిత్రక సంబంధాలు అన్నీ రాజంపేటకే అనుకూలంగా ఉన్నాయి. రాయచోటిని కేంద్రంగా మార్చడం ప్రజా హితం, పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి అవసరాలకు విరుద్ధం. రాజంపేటే సమగ్ర పరిపాలనకు తగిన కేంద్రం" అని స్పష్టం చేశారు జడ్పి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ముద్దుకృష్ణారెడ్డి అభిప్రాయానికి మద్దతు తెలిపారు. తీర్మానం సభలో ప్రతిధ్వనించిన తరువాత, ప్రాంగణంలో కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. "జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం", "జై జగన్‌మోహన్ రాజు" అంటూ నినాదాలు హెూరెత్తించడంతో సభా వాతావరణం ఉత్సాహభరితంగా మారింది సభలో ఆమోదం పొందిన ఈ తీర్మానం జిల్లా పునర్వ్యవస్థీకరణపై మళ్లీ చర్చ ప్రారంభించే సూచనలు ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



## బద్వేల్ వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రమును సందర్శించిన మార్కెట్ యార్డ్ చైర్మన్: నారిశెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :
బద్వేల్ నియోజకవర్గము లోని వ్యవసాయశాఖ కి సంబంధించిన ఎరువులు ,విత్తనాలు ,పురుగు మందుల పరిశోధన కేంద్రముని పరిశీలించి రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు , ఎరువుల వాడకాన్ని అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని , రైతు శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా ఉండాలని , ల్యాబ్ కి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖా అధికారులకు మంత్రివర్యులు అచెంనాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ తెలపడం జరిగింది.



## కడపలో సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ!

### కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ:
శనివారం కడప ఎమ్మెల్యే మా ధవి రెడ్డి కడప నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా మరో విడత ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల ను పంపిణీ చేశారు.ఆమె మా ట్లాడుతూ ఈరోజు 29 మంది లబ్ధిదారులకు రూ.22,49,916 విలువైన చెక్కులను ఆమె స్వ యంగా లబ్ధిదారులకు అందజే శారు. తమ నియోజకవర్గంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకో వడంలో ఆమె ముందు ఉంటా అన్నారు. ఇప్పటి వరకు కడప నియోజకవర్గంలో మొత్తం351 మందికి ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా దాదాపు రూ. 3.5 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించడం విశేషం. పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సంధర్భంగా తెలియజేశారు.



## వైయస్సార్ కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాపరిషత్ సర్వస భ్య సమావేశం

ప్రజా భూమి,కడప సిటీ:
శనివారం ఉదయం వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజా పరిషత్ స మావేశపు హాలులో జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆ ర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమా వేశం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి హాజరైన వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్,జెడ్పి సీ ఈవో ఓబులమ్మ,ప్రభుత్వ విప్ ,రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి.రామసుబ్బా రెడ్డి, రా మచంద్రా రెడ్డి,ప్రొద్దుటూరు ఎ మ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్,ఉమ్మడి జిల్లాల జడ్పీటీ సిలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, హాజరు అయినారు. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ అంశాలపై సమస్యలు, ప్రతిపాదనలనుసభాదృష్టికిసభ్యులు తీసుకొచ్చినారు అని సమాచా ర పౌర సంబంధాల శాఖ కడప జిల్లా వారు తెలియపరిచారు.

## మహిళా భద్రతపై స్పెషల్ డ్రైవ్

### -జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

ప్రజాభూమి, కడప సిటీ:
శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ ఆదేశాల మేరకు కడప జిల్లాలోని గ్రామాలు, కా లనీలలో 'మహిళా భద్రత' పై కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్, విస్తృతంగా అవగాహన కార్య క్రమాలు పోలీస్ అధికారులు నిర్వహించారు.నెల రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వి స్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా స మాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణకు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను,వాటి ప్రా ముఖ్యత గురించి వివరించా రు.సైబర్ క్రైమ్, సోషల్ మీడి యా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి వి స్తృతమైన అవగాహన కల్పిం చారు.మొబైల్, సోషల్ మీడి యా వేదికల ద్వారా వచ్చే ప్ర మాదాలను గుర్తించటం, అను మానాస్పద లింకులు, అనుచి త సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తె లియజేయాలని సూచించారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు,సైబర్ మోసాల గురించి వివరించారు.ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయ కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల ను రూరల్ పోలీసులు తెలియ చేశారు. అత్యవసర సహాయం కొరకు డైల్ 100 /112,చైల్డ్ రక్షణ కొరకు లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ సైబర్ మిత్ర1930,సైబర్ మిత్ర కడపజిల్లా పోలీస్ కార్యలయ వారు తెలియపరిచారు.



## రేషన్ మాఫియా డాన్ సుబ్బు అరెస్ట్

ప్రజా భూమి కడప సిటీ
శుక్రవారం కడప జిల్లాలో పి డిఎస్ రైస్ మాఫియా డాన్ సుబ్బు అలి యాస్ సుబ్రహ్మణ్యంను రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు పట్టుకున్నారు.అక్రమంగా ప్రభుత్వ పిడిఎస్ బి య్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడంలో సుబ్బు దిట్ట. జిల్లా కేంద్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఇతని పైన వంద లాది కేసులు ఉన్నాయని, జి ల్లా చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లో సైతం కేసులు ఉన్నాయని, అతనురేషన్ బియ్యంతో పాటు గంజాయి కూడా ఇతర రా ష్ట్రాలకు తరలించుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.



## పోరుమామిళ్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలో, ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని, జిల్లా అధ్యక్షురాలు విజయబిజ్యోతి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు అన్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాల మహానాడు నాయకులు నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ! బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సమాన హక్కులకై పోరాడి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్వాతంత్ర సమరయోధుడు అంబేద్కర్ అని, ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా ప్రతి రాజకీయ పార్టీ మరియు ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని, ఆయన ఆశయాలు నెరవేర్చినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముజాహిద్, రంతు బాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 07 డిసెంబర్ 2025


## ప్రతి ఒక మహిళ క లక్షాధికారి కావాలి

### టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

ప్రతి ఒక మహిళ ద్వాక్రా సంఘల ద్వారా లక్షాధికారి కావాలని టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్ సూచించారు. శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా నగరిపట్టణంలోని 3వవార్డ్ లో ఉన్న నెహ్రూ మహిళా సర్వసభ్య మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్ నాయుడు మాట్లాడుతూ నగరి శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ సారథ్యంలో నగరి పట్టణములో ద్వాక్రా సంఘాల భాగా ఉపయోగించుకుంటూ ప్రతి ఒక మహిళ కూడా లక్షాధికారి కావాలని, అర్థికముగా ఎదగాలని, బ్యాంక్ లోన్,ముద్ర, లోన్స్, ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకొని క్రొత్త యూనిట్స్, ఏర్పాటు చేసుకొని స్వయముగా మహిళలు అర్థికముగా ఎదగాలన్నారు. అలాగే ప్రతి ఇంటిలో సోలార్ ద్వారా సూర్యాగర్ పథకం ద్వారా సబ్సిడీతో సోలార్ ఎర్పాటు చేసుకొని కరెంటు ఆదా చేసుకొని తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకొని అందరు వినియోగించు కోవాలన్నారు. ఈ సైకిల్ సబ్సిడీతో కోనుగోలు చేసుకొని వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్ , సలీం, శ్రీధర్, గోపి, ఆకుల అశోక్, మెప్మా సీఎంఎం ఎన్ ప్రసాద్, తిరుమలయ్య పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు




ప్రజాభూమి ప్రతినిధి - విజయపురం

రాజ్యాంగ పితామహుడు. బాబా సాహెబ్. అంబేద్కర్ 69వ వర్ధంతి ని పురస్కరించుకొని మండలంలోని పన్నూరు, విజయపురం, ఇల్లత్తూరు, పన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్, మాధ వరం, మహారాజపురం తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు దళిత నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివలింగం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేంద్ర, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఏలు మలై, దళిత నాయకులు పురుషోత్తం, బాబు, బెంజిమెన్, లక్ష్మయ్య, దొరై రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వలపాలెంలో శ్రీ అయ్యప్ప స్వామి 38వ పడిపూజోత్సవం

### - అయ్యప్ప స్వామి సేవా సమితి చైర్మన్ కొప్పోలు సుబ్రహ్మణ్యం



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెం గ్రామంలో ఆదివారం (ఈనెల 7వ తేదీ) శ్రీ అయ్యప్ప స్వామి 38 వ పూజ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి సేవా సమితి చైర్మన్ కొప్పోలు సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా, అయ్యప్ప నామ సంకీర్తనలతో జరుగునున్న 38వ పడిపూజోత్సవవం లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కొప్పోలు సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి 38వ పడిపూజోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులల్లా

### -నాయుడుపేట పురపాలక సంఘం



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నాయుడుపేట పురపాలక సంఘం లోని అంబేద్కర్ చిత్ర పటానికి మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందని కొనియాడారు. ఆ మహనీయుల పుణ్యఫలమే నేడు దళిత వర్గాల వారు అన్నీ రంగాలలో అడుగు పెట్టగలుగుతున్నారని తెలియజేశారు. అన్ని రకాల ఉద్యోగాల్లో రాణిస్తున్నారు అంటే నాడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు ఇచ్చిన హక్కుని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ మేనేజర్ యమ్. ఉరుకుందమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, శ్రావణి, గోవర్ధన్, అంథోని మరియు మెప్మా సిబ్బంది నారాయణమ్మ, ఆర్పీలు పాల్గొన్నారు...

## జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్ డా.అంబెడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి సంతాపం తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, జిల్లా వైస్సార్ ట్రేడ్ యూనియన్ సభ్యులు, కార్యకర్తలుతో కలిసి కార్యక్రమ లో పాల్గొన్న నెల్లూరు జిల్లా వైస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బి.జయకుమార్ రెడ్డి నివాళులు అర్పిచారు...

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వెంకటగిరి నియోజకవర్గం వైకాపా ఎస్ సి సెల్ అధ్యక్షులు అభిరామ్



ప్రజాభూమి ప్రతినిధి దక్కిలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా తిరుపతి జిల్లా దక్కిలి మండలంలో వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు గానుగ వెంకటబాబు(అభిరామ్)అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలైన మానవత్వం,మానవ హక్కులు,కుల నిర్మూలనను స్మరించుకుంటూ సామాజిక న్యాయం కోసం పోరాడిన భారత రాజ్యాంగ మహనీయుడిగా పేరు పొంది దళితులు పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిదని,అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని,కుల మత రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని, తెలియజేశారు.సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని ఆయన పూరించిన సమర శంఖం నేటికీ అగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని,దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ పాలనలో దళితులపై అన్యాయాలు,అక్రమాలు,అరాచకాలకు పాల్పడుతున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నిర్మూలింప చేసేందుకు రాష్ట్రంలో దళితులంతా ఏకమై తిరిగి మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగం బుక్ కి శ్రీకారం చుట్టే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ వెంకటగిరి నియోజకవర్గ అధ్యక్షులు చిట్టేటి రాజా,శేషం ప్రసన్న కుమార్,నావూరు కోటేశ్వరరావు,లింగసముద్రం చెందు. తదితరాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో టిడిపి శ్రేణులు



ప్రజభూమి ప్రతినిధి - సైదాపురం

మండల కేంద్రం నందు గల అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలవేసి టిడిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందరరేగా టిడిపి మండల అధ్యక్షులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ.సమాజంలో ఆర్థిక,సామాజిక అసమానతలు రూపుమాపడానికి భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు బి ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు.అంబేద్కర్ జీవితం,ఆయన బోధనలు,ఆయన నేత ృత్వంలో ఇచ్చిన రాజ్యాంగం,వీటన్నిటిని స్మరించుకోవడం మనందరి ధర్మమన్నారు.కడు పేదరికంలో పుట్టినా విజ్ఞాన సముపార్జనకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు.అనంతరం సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని గమనించినట్లయితే చదువుతోనే జ్ఞానం, వికాసం,అభివృద్ధి, చైతన్యం సాధ్యపడుతుందనేది మనందరికీ స్పష్టంగా బోధపడుతుందన్నారు. బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడానికి ఆ మహనీయుడు చేసిన కృషి, పౌర సమాజ బాగు కోసం జీవితకాలం పడిన తపన,తాపత్రయము, సూర్తిదాయకమన్నారు.ఆ మహానుభావుడు చూపిన మార్గంలో రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. బలహీన వర్గాలు,దళితులు,మైనార్టీలు అందరి బాగుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.ముఖ్యంగా సామాజిక పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేయడం. నిరుపేద కుటుంబాలకు గొప్ప ఆలంబనగా నిలుస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే అంబేద్కర్ కి ఘనమైన నివాళిలని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రాపూరు ఏఎంసీ డైరెక్టర్ కె.వి రాఘవరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనలో సమాజంలో ఆర్థిక,సామాజిక అసమానతలు తగ్గే విధంగా చంద్రబాబు ప్రభుత్వం మరింత గొప్పగా పనిచేస్తుందని బలహీన వర్గాల అందరికీ భరోసా కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు,సొసైటీ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు,రాపూరు ఏఎంసి డైరెక్టర్ కె.వి రాఘవరెడ్డి,టిడిపి ఉపాధ్యక్షులు సురేంద్ర, క్లస్టర్ ఇంచార్జి ఎస్ విజయ్ రెడ్డి,కేపీ రాజు,వెంకటేశ్వర్లు,విజయ రాఘవరెడ్డి, కోటమే నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

### -నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా సత్తి వేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి నాగలాపురం ఆర్టీసీ బస్టాండ్ లో, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు గజమాలవేసి నివాళులు అర్పించారు. దళిత పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుబడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. దేశంలోని ప్రజల కోసం భారత రాజ్యాంగాన్ని సృష్టించిన ఆయన చరిత్ర మరువలేనిది అన్నారు. మనం అందరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొంటే అదే ఆయనకు మనం సమర్పించే ఘనమైన నివాళి అన్నారు. ప్రపంచ స్థాయిలో తరగని ప్రజాభిమానాన్ని చూరగొన్న గొప్ప మహనీయుడని అభివరి?ంచారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా కూరపాటి శంకర్ రెడ్డి తో పాటు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు రెండు నిమిషాలపాటు మౌనం వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, టి.జె ప్రణీత్ రెడ్డి, ఫార్టీబన్, కుమార్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయం, శ్రీ పల్లి కొండేశ్వరాలయ చైర్మన్ డి. పద్మనాభ రాజు, బోర్డు సభ్యులు శ్రీనివాసులు నాయుడు, నెల్సన్ మండేలా, సింగిల్ సుగ్రీవ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, బిజెపి నాయకులు ఎన్ సత్యనారాయణరెడ్డి, పిచ్చాటూరు సింగిల్ విండో అధ్యక్షులు జయ చంద్ర నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎం.తిరుమలరెడ్డి, రుద్రయ్య, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు లో వాడ వాడ ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిగింది. శనివారం మండల కేంద్రమైన వాకాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు,మాజీ ఏఎంసి చైర్పర్సన్ పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి,టిడిపి నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కేవి సీ ప్రెసిడెంట్,టిడిపి సీనియర్ నాయకుడు వేము దినకర బాబు,నెల్లూరు సుధాకర్ రెడ్డి, హర్ష పలువురు నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, కొండూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా మండల పార్టీ కన్వీనర్ మధు రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుని, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి స్వేఛ్ఛ సమానత్వం హక్కులు వచ్చాయన్నారు. మండలంలోని వాడవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని శనివారం మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ సముదాయ భవనములో మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి సి శ్రీనివాసులు పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత దేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలోని ప్రజాస్వామ్యంగా చేసిన ఘనత, రాజ్యాంగం ద్వారా భారతదేశం ఎంతో అభివృద్ధి చెందడంతో పాటు పేద,బడుగు,బలహీన వర్గాలు,మైనార్టీలుతో పాటు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం హక్కు వచ్చిందని,ప్రపంచంలో అనేక రంగాలలో అత్యున్నత స్థానంలో భారతీయులు ఉన్నారంటే డాక్టర్ అంబేద్కర్ పుణ్యమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయ ల సిబ్బంది పాల్గొన్నారు.

## వాకాడు నూతన ఎస్సైగా నిఖిల్ బాబు బాధ్యతలు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల సబ్ ఇన్స్పెక్టర్ గా ఆర్.నిఖిల్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రభుత్వం ట్రైనీ ఎస్ఐగా వాకాడుకు రావడం జరిగిందని,ఆ క్రమంలోనే సాధారణ బదిలీలో ప్రభుత్వం సబ్ ఇన్స్పెక్టర్గా పోస్టింగ్ వేశారని తెలిపారు. మండలంలోని శాంతి యుతగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రభుత్వ నిబంధన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.క్రైమ్ పై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు,మండలంలోని ప్రత్యేక ప్రాంతాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.ఇక్కడ పని చేసిన సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు విఆర్ కు బదిలీ అయ్యారు.


## వైసీపీ మండల కార్యదర్శి తుమ్మ.దినేష్ పుట్టిన రోజూకు పలువురు నాయకులు హాజరు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం తొండూరు పంచాయతీలో వైస్సార్సీపీ యువనాయకుడు వైసీపీ మండల ప్రధాన కార్యదర్శికి పలువూరు నాయకులు దినేష్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని దినేష్ కు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాలు కవిత, దినేష్‌కు హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ..నిండు నూరేళ్లు బోగాభాగ్యాలతో రాజకీయ ఉన్నంత శిఖరాలకు ఎదగాలని మరియు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొండూరు కండ్రిగ ఉమాపతి, మధు, సాయి, ఆకాష్, సురేంద్ర, మురళి, మనోహర్, నాగరాజు, రంజిత్, కాటయ్య, మురుగేష్, తదితరులు పాలొగొన్నారు...

## రేషన్ షాపులను తనిఖీ చేసిన తహసిల్దార్



-ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలంలోని కల్లూరు,ముట్టెంబాక గ్రామంలో శనివారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ రేషన్ షాపులపై ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందరరేగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు రేషన్ షాపులపై తనిఖీ చేయడం జరిగిందని అన్నారు, షాపులు వద్ద రేషన్ కొలతలను క్షుణంగా పరిశీలించారు, రేషన్ మిషన్ ను అప్డేట్ పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకున్నారు,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లబ్ధిదారులకు రేషన్ తోపాటు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులన్నీ సరఫరా చేయాలని సూచించారు,ఎలాంటి అవకతవకులకు పాల్పడిన తమ దృష్టికి వస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు.ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో అరుణ,వీఆర్వో హరిబాబు రేషన్ దుకాణం దారులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ కు బిజెపి శ్రేణుల ఘన నివాళిలు



ప్రజాభూమి ప్రతినిధి - రాపూరు:

శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భం గా వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ను బీజేపీ మండల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా రాపూరు లోని



ఆగిర్తి కట్ట పేద విద్యార్థులకు పల కలు, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సమర్ల జయసిం హ, మండల బీజేపీ అధ్యక్షు లు దూడల పెంచలయ్య, ప్రధానకా ర్య దర్శులు మనుబోలు శివ ప్రసాద్, తిక్కమనేని వెంకటరత్నం, నాయుడు, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి ఆది రెడ్డి,తిరుపతి జనార్దన్, మండలనాయకులు ఎలికంటి ప్రదీప్ రెడ్డి, వానదయాకర్,వంగపాటి పెంచలయ్య,సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ సమాజానికి తరతరాలకు ఆదర్శం

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శ%శీ% అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి పరసారత్న, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన నిర్దేశించిన ఆలోచనలను ఎప్పటికీ పాటిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయనను తరతరాలు స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో దేశాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్అంబేద్కర్ -సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–

భారతరాజ్యాంగనిర్మాత,సామాజికఅసమానతలపైఅలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన సామాజిక దార్శనికుడుస్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్అంబేద్కర్ అని సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఓజిలి మండల లోని కురుగొండ గ్రామంలో యువకులు, కూటమినేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని అడుగు జాడలలో నడవడానికి పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు.నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్రవిశేషమైందన్నారు.సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు.అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య అన్నారు. విద్యార్థులు, యువత, ప్రజలు అందరూ ఆ మహనీయుడు అరుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బి. రవి, టి .రవి, పి.అంకయ్య,టి.భాస్కర్, టి రత్నం, కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

# నగరి -నింద్ర - విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి-అఖిలపక్ష సమావేశంలో నాయకులు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



నగరి -నింద్ర – విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి అఖిలపక్ష సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నగరిలోని అన్నీ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ప్రధానంగా నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు, వడమలపేట మండలాలను తిరుపతి జిల్లాలో, నగరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. అప్పుడే ప్రజలు వ్యతిరేకించినప్పటికీ అలానే కొనసాగించారు. కానీ నగరి, నింద్ర,విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగిందని ప్రతిపక్ష నాయకులు తెలిపారు.. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా నగరిని నియోజకవర్గాన్ని పూర్తిగా తిరుపతి జిల్లా కలుపుతారని పెద్ద ఎత్తున ప్రచారం చేశారే కానీ తిరుపతి జిల్లాలో కలపడం లేదని పత్రికలో రావడాన్ని చూసి మూడు మండలాల ప్రజలు ఆవేదన చెందారన్నారు. అన్ని విధాలుగా విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా, రవాణ సౌకర్యం పరంగా, తిరుపతి జిల్లాలో ఈ మూడు మండలాలనూ తిరుపతిలో జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అంతవరకు భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఅఖిల పక్షం నాయకులు.కోదండయ్య,బాబు, మదన కుమార్, నిజాం, వేలన్, సోము, సుబ్రహ్మణ్యం, భాషా, మణి, రాజవేలు, వీరయ్య, అమీద్, రవి,అహ్మద్,గోపి, మునిరత్నం,ముజీబ్, సురేష్ బాబు, ముత్తు, రాజు,కోటి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

## -వ్యవసాయ సంచాలక రాలు సౌభాగ్య లక్ష్మి

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులుహొ సౌభాగ్య లక్ష్మిహొమాట్లాడుతూ.. భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేల ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందవచ్చని తెలియచేశారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల వ్యవసాయ అధికారి షణ్ముగం మాట్లాడుతూ..రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు. ఖరీఫ్ 2025లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల





వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు బి.ఎన్ కండ్రిగ మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు...

# స్విమ్స్‌లో భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

## -ఘనంగా నివాళులు అర్పించిన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

– తురక.అమరనాథ్ – తిరుపతి



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్సిటీలో భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి శనివారం సీఫార్ బిల్డింగ్ నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ ఆదేశాల మేరకు డీన్ డా.అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా.అపర్ణ డిప్యూటీ డైరెక్టర్ డా.ఆదిక్రిష్ణయ్య, ‘భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజాలి ఘటించి నివాళులు అర్పించారు. స్విమ్స్ – ఎస్.పి.ఎం.సి.డబ్ల్యూ ప్రిన్సిపాల్ డా.ఉషాకళావత్ మాట్లాడుతూ.. డా.అంబేద్కర్ 13 బాషలలో ప్రావీణ్యం గావించారని ఆయన యొక్క ఆశయాలను అందరు ముందుకు తీసుకుని పోవాలని పిలుపునిచ్చారు. ఇ.ఎన్.టి. విభాగాధిపతి మరియు ఎస్.సి, ఎస్.టి. సెల్ ల్కెసనింగ్ ఆఫీసర్ డా. అమర్‌నాథ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానమైనవన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులై జ్ఞానాన్ని పొంది సమానత్వాన్ని నిలబెట్టాలని అంబేద్కర్ ఆశించినట్టు దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ల్కెసనింగ్ కో-ఆర్డినేటర్ పసల రామ్మూర్తి మాట్లాడుతూ..అంబేద్కర్ యొక్క ఆశయాలను ఆచరణలో పెట్టిన వారు మహనీయులవుతారని భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ రాజకీయంగా ఆర్థికపరంగా సమాజంలో అసమానతలను తొలగించడానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. దేశంలో ప్రభుత్వాలు రాజకీయ, ఆర్థిక అంశాలపై డా.బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానంతో పని చేస్తే దేశము మరియు రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని తెలిపారు. రాజకీయంగా సమానత్వం కల్పించడం కొరకు భారత రాజ్యాంగంలో హిందూకోడ్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అసోసియేషన్ నాయకులు కె.భూపాల్ మాట్లాడుతూ..డా.బి.ఆర్. అంబేద్కర్ అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు వెళ్లడం జరిగిందని అంబేద్కర్ తన ఆశయాల కోసం భార్య పిల్లలను సైతం వదిలి నిర్విరామంగా ప్రజలకోసం శ్రమించారన్నారు. నర్సింగ్ సూపర్నెంట్ శ్రీమతి సునీత మాట్లాడుతూ..స్త్రీల స్వేచ్ఛకు, స్త్రీల అభ్యుదయానికి సరిపడే చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని రాజకీయాధికారం లేనిదే షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సామాజిక, ఆర్థిక హక్కులు సిద్ధించవని డా.బి.ఆర్. అంబేద్కర్ భావించారన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఎంప్లాయిస్ మరియు నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు సెక్యూరిటి మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఛాయామార్తాండ శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ దోష నివారణ పూజలు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ



శాస్త్రోక్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి

రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పలువురు రాజకీయ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం కూడలి యందు శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. మండలంలోని పలు రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత దేశానికి ఆత్మగా నిలిచి రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఆ మహనీయుడి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నేడు న్యాయం జరుగుతుందంటే అందుకు కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అణగారిన వర్గాల స్వరం బలంగా వినిపిస్తుందంటే అందుకు కారణం కూడా అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రాజకీయ నేతలు పాల్గొన్నారు.

# దిత్వా తుఫానుతో అతలాకుతలమైన రహదారులు

## కురిసిన కుంభవర్షంతో వాహన చోదకులు నరకయాతన



ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో దిత్వా తుఫాను ప్రభావంతో గత ఏడు రోజులుగా కురిసిన కుంభవర్షం రహదారి వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసింది. ప్రధాన రహదారులు పలు చోట్ల గోతులుగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు



అత్యవసర పనులకైనా రాకపోకలు కష్టంలా మారాయని తెలుపుతున్నారు. రవాణా వ్యవస్థ దెబ్బతినడంతో విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకునే పరిస్థితి లేకుండా పోయింది. కొన్ని ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు...

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి

## -జనసేన థామస్ ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కేవీబీ పురం నందు జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ మరియు మండల అంబేద్కర్ పిపుల్స్ రైట్స్ వెల్ఫర్ అసియోషన్ సభ్యులు కరణం పాల్గాణ, రవి జనసేన నాయకులు సతీష్,రాజేష్,విజయ్,సందీప్ విజయ్ కుమార్ చంద్ర,గురునాధం, రాయపేడు సర్పంచ్ బాలాజీ, సంతోష్ , మైకేల్ మార్టిన్ సుజి మండలం లోని అంబేత్కర్ సంఘం సభ్యులు అబిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు థామస్ మాట్లాడుతూ వచ్చే అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి మహా నాయకుడు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుదాం అన్నారు. సభ్యులు అబిమానులు అందరూ సంతోషంగా ఆమోదించినారు.జై భీమ్ నినాదాలు తో హోరుత్తెంచారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి రూరల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శమని నాయకులు కొనియాడారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తిరుపతి రూరల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం సర్పంచులు చెరుకుల.జనార్దన్ యాదవ్, చెందిలి.వెంకటరమణ, ముసుకు.కోటేశ్వరరావు, లక్ష్మీ శివ, జానకి.రామచంద్రయ్య, పిపాసి, లక్ష్మీరాజా, నాయకులు శ్రీరాములు, కిరణ్, గాంధీపురం.ఎంపీటీసీ. జైకర్ తదితరులు పాల్గొన్నారు...

# మనకు భారత రాజ్యాంగమే ప్రాణాధారం

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మనందరి బాధ్యత - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

భారతదేశంలో నేడున్న పరిస్థితులలో మనకు భారత రాజ్యాంగమే ప్రాణాధారమని ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య స్పష్టం చేశారు. శనివారం తిరుపతి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంకు అంబేద్కర్ 96వ వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ..భారత ప్రజానీకానికి రాష్ట్ర ప్రజానీకానికి సిపిఐగా విజ్ఞప్తి చేస్తున్నాం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లాంటి అంశాలకు భంగం కలుగుతుంది అంటే అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతూ దాని స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని చెప్పించడానికి ప్రయత్నాలు జరగడం అన్నారు. పాలకులు అంబేద్కర్ ను ఒక వైపు పూజిస్తూనే రాజ్యాంగానికి తిలోచకాలు ఇస్తున్నారు అన్నారు. అలాగే మరో వైపు అడవుల్లో ఉన్నటువంటి అటవీ సంపదను కాపాడే గిరిజనులు ఆదివాసులను కాపాడాలని అక్కడ పోరాటం చేస్తుంటే ఆ పోరాటానికి తూట్లు పొడుస్తూ ఆపరేషన్ పేరుతో భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి స్వేచ్ఛను హరిస్తూ అత్యాచారాలకు హత్యలకు పాల్పడుతున్న పద్ధతిలో అమిత్ షా నిరంకుశత్వం కొనసాగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు చెప్పే దానికి ఆచరణలో చూడడానికి ఏమాత్రం తేడా లేకుండా పోతున్నదని దళితుల పైన, గిరిజనుల పైన, ఆదివాసీల పైన, మైనారిటీల పైన, మహిళల పైన, పెద్ద ఎత్తున దాడులు కొనసాగుతుండడం రాజ్యాంగ విరుద్ధమని పాలకుల దురాహంకారానికి ఇవన్నీ నిదర్శనం అన్నారు. భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం అని ప్రకటించి ఇంతటి ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించినప్పటికి కూడా ఇంకా నూటికి 80 శాతం మంది రాజ్యాంగ లక్ష్యాలు అందుకో లేక పోతుండడం దౌర్భాగ్యం అని మండి పడ్డారు. భారత రాజ్యాంగమే మనకు ప్రాణాధారమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని..అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసస్తా అంబేద్కర్ ఏ ఆశయాలయితే కొనసాగించాలని చెప్పారో మిగిల్చారో వాటి కొనసాగించాల్సిన బాధ్యత ఈ తరం పై ఉందని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.హరినాద్ రెడ్డి మాట్లాడుతూ..అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కొనసాగించే క్రమం లేకుండా ఈ రోజు పాలకులు రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ దేశంలో భిన్న సంస్కృతులు భిన్న అలవాట్లు భిన్న నాగరికతలో ఉన్నాయని భిన్న భాషలు మాట్లాడేవారు ఉన్నారని వీళ్లంతా ఐక్యంగా ఈ దేశం ఐక్యంగా ఉండాలంటే లౌకిక వ్యవస్థ తప్పనిసరి అని ఉద్ఘాటించారు. కానీ ఈ రోజు ఏదైతే లౌకిక రాజ్యాంగ వ్యవస్థ ఉందో దానికి భిన్నంగా దళితుల పైన, మైనారిటీల పైన, దాడులు సంస్కృతుల పై దాడులు ప్రశ్నించే వారిపై దాడులు అంటే భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా మీడియా పైన కూడా దాడులు చేసే దుర్మార్గపు పరిస్థితి నేడు దేశంలో కొనసాగుతుందన్నారు. అంబేద్కర్ ఏ ఆశయాల కోసమైతే రాజ్యాంగాన్ని రచించాడు ఆ ఆశయాలను కొనసాగించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెనిన్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే.రాధాకృష్ణ, జె.విశ్వనాథ్, కత్తి.రవి, శశి కుమార్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు...





# నగరిలో ఘనంగా రాజ్యాంగనిర్మాత బాబా సాహెబ్. అంబేద్కర్ 69వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

రాజ్యాంగనిర్మాత. బాబా సాహెబ్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షులు.ఎం.కే.ప్రకాష్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు.అడ్వకేట్ వేలాయుధం అధ్యక్షతన నగరి బస్టాండ్ వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వక్తులు మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతోపాటు ఆయా దేశాల అధ్యక్షులు నివాళులు అర్పిస్తున్నారని, అంతటి ఘనత సాధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంకల్లా అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించి రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి కూడా ప్రాథమిక హక్కులతో పాటు సమాన హక్కులను కల్పించడం ద్వారానే ప్రతి పౌరుడు కూడా దేశంలో స్వేచ్ఛగా సమానత్వ భావంతో జీవిస్తున్నాడని, ప్రపంచంలోనే ప్రజాస్వామ్య బద్ధంగా ఏ ఒక్కరు కూడా ప్రథమ పౌరుని స్థాయికి ఎదగవచ్చెనే సమానత్వాన్ని కల్పించిన భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్న ప్రపంచంలోని వివిధ దేశాలు, తమ దేశాలకి భారత రాజ్యాంగాన్ని వారి భాషలలో అనువదించుకుంటున్నాయని అన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి, సంపరివార్ శక్తులు, ఆర్ఎస్ఎస్, మనువాదులు భారత రాజ్యాంగాన్ని రూపుమాపే కుట్ర పన్నుతుందని, వారి కుట్రను ప్రతి దళిత,ఆదివాసీ,బీసీ మైనార్టీ వర్గాలు గ్రహించి రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు విస్తృతంగా చర్చించి అవసరమైతే ఉద్యమాలు కూడా చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నగరి మండల గౌరవాధ్యక్షులు బాలవర్ధన్ రాజు,మండల అధ్యక్షులు విజయ చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నగరి మున్సిపల్ మాజీ చైర్మన్.ఆర్.బాబు, భారత కమ్యూనిస్టు పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి. కోదండయ్య,కాంగ్రెస్ పార్టీ నగరి నియోజకవర్గ మైనార్టీ విభాగం అల్లా పిచ్చి,రవి,మోహన్, కొల్లాపురి, ఆటో యూనియన్. యేసు వేలు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నగరి మండల ఉపాధ్యక్షులు. బాబు,రజిని,యోవాన్,మైలు స్వామి న్యాయవాదులు బాబు, నాగరాజు,పురచ్చి భారతం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు. అడ్వకేట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమ శిక్షణ ప్రతి పోలీసు అధికారికి ప్రాణం వంటిది.. నిబద్ధతో విధులు నిర్వహించాలి

- ప్రజలకు సేవ చేయడం ఒక వరం. ప్రజలందరూ మన కుటుంబ సభ్యులే -పోలీసువృత్తి అనేది సాధారణ ఉద్యోగం కాదు
- సమాజ రక్షణ బాధ్యతతో కూడిన పవిత్ర సేవ అన్న విషయం గుర్తు పెట్టుకోవాలి : జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా పోలీసు గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జిల్లా పోలీసు శాఖలో కొత్తగా నియమితులైన ఎస్ఐలతో జిల్లా ఎస్పీ సి.ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, ప్రత్యేక సమావేశం నిర్వహించి విధి నిర్వహణ పట్ల వారికి స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత, నైతిక విలువలు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే సేవలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యకు దారితీసే అవకాశం ఉందని అందువల్ల ప్రతి ఎస్ఐ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ప్రతీ పౌరుడు మన కుటుంబ సభ్యుడని భావించి వారికి చేరువగా ఉండాలి. సమస్యలు చెప్పుకునే ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా ఆదరించి ఆలకించి న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి సమస్యపై వెంటనే స్పందించడం, చట్టాన్ని సమానంగా అమలు చేయడం, పారదర్శకతను పాటించడం. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక నైపుణ్యం విచారణలో కీలకం సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ ఆధారాల సేకరణ, సీసీ కెమెరా విశ్లేషణ, ఆధునిక పరికరాల వినియోగం పై కొత్త ఎస్ఐలు అనుభవాన్ని పెంపొం దించుకోవాలని ఎస్పీ సూచించారు. సేవా భావంతో పని చేయాలి ప్రతీ సంఘటనను మానవత్వంతో చూడడం బాధితులకు ధైర్యం చెప్పడం న్యాయం చేసే దిశగా తక్షణ చర్యలు తీసుకోవడం పోలీస్ శాఖ విధి పబ్లిసిటీ అవసరం లేదని మనం చేసే పనే మనకు ఉత్తమ గుర్తింపు ఇస్తుందని అనవసరమైన అడ్డదారులకు ఆస్కారం ఇవ్వకూడదని అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని ఎస్పీ గుర్తుచేశారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో కొత్తగా చేరిన ఎస్ఐలు ప్రజల కోసం ఉత్తమ సేవలు అందిస్తారన్న నమ్మకాన్ని ఎస్పీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పిలు శాంతి భద్రతలు, రవి మనోహర ఆచారి, పరిపాలన ఎస్పి శ్రీనివాసులు, సీఐ విక్రమ్, యస్బి అర్ఐ హరికృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు...



# ఆర్.వి ఫౌండేషన్ ద్వారా ప్రతిభా పురస్కారాలు

- విద్య ద్వారా మాత్రమే అంబేద్కర్ కలలు సాకారం
- ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ ఏంబేటి.వెంకట కృష్ణయ్య
- అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన ఆర్.వి ఫౌండేషన్
- 2026 నుంచి ఆర్.వి ఫౌండేషన్ ప్రతిభాపురస్కారాలు
- 4 మండలాల్లో 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి 5000/- రూపాయలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలోని కార్ స్టాండ్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ అధ్యక్షులు, సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా..ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటీ.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ఆర్.వి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. దళిత, బడుగు, బలహీన, వర్గాలకు రాజ్యాధికారం విద్య ద్వారా మాత్రమే వస్తుందని అంబేద్కర్ విశ్వసించడం జరిగింది అన్నారు. రాజ్యాంగంలో దళితుల అభివృద్ధి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల ప్రాతిపదికను ఏర్పడిన ఆర్.వి ఫౌండేషన్ విద్యలో ప్రతిభా వంతులను ప్రోత్సహించడానికి 2026 నుంచి ఆర్.వి ఫౌండేషన్ ప్రతిభ పురస్కారాలను అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రకటించడం జరిగింది అన్నారు. 2026 ఏప్రిల్ లో అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభ నగదు పురస్కారాలను ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేస్తామన్నారు. ఈ క్రమంలో 2025 – 26 విద్యా సంవత్సరానికి ఈ నాలుగు మండలాలలో పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థికి ఆర్.వి ఫౌండేషన్ ఒక్కొక్కరికి 5000/– రూపాయలు నగదును అందించడం జరుగుతుందన్నారు. కోట మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2026 మార్చి నెలలో అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ వ్యాస రచన పోటీల్లో ప్రతి పాఠశాలలో మొదటి బహుమతి 3000/– రూపాయలు, రెండవ బహుమతి 1000/– రూపాయలు, మరియు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నెలకొల్పడానికి వ్యాస రచన పోటీలు అంబేద్కర్ దేశానికి సేవలను తెలుసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలనేదే ఆర్.వి ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...





# అంబేద్కర్ దయవలన నేను ఎమ్మెల్యే కాగలిగాను -గూడూరుఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి –గూడూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాటర్ ట్యాంక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని అన్ని వర్గాల ప్రజలు చేస్తే బాగుంటుందని, అంబేద్కర్ విగ్రహాలు దళితవాడలో గిరిజన కాలనీలో కాకుండా ప్రధాన కూడలిలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఫలితంగానే నేను మున్సిపల్ చైర్మన్ గా, రెండు సార్లు ఎమ్మెల్యే కాగలిగానని ఎమ్మెల్యే అయిన తర్వాత ఎంతో మంది పేదలకి సహాయం చేసే అవకాశం కూడా వారి వల్లే నాకు వచ్చిందని వారి ఆశయాలతో ముందుకు వెళ్తానని అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి నా మిత్రుడు వేగూరు.రాజేంద్రప్రసాద్ అతని మిత్రులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెంచు.నారాయణ, టీచర్ ప్రతాప్, లాయర్ వసంత్, పాలేటి.విజయ్, రవి, మోహన్, బొడ్డు కృష్ణయ్య, రమణయ్య, మనపాటి.శ్రీను, భూతాటి.తూపిలి శ్రీను, పసల వెంకటేశ్వర్లు, చిరంజీవి, సాయి, పర్వతాల బ్రదర్స్, ఇతర నాయకులు పాల్గొన్నారు...



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ సర్కిల్ నందు వైయస్సార్సీపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక.శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక.శ్రీనివాసులు మాట్లాడుతూ.. వైయస్సార్సీపి నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల.కృష్ణయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిలో అంబేద్కర్ వారసులు అంబేద్కర్ ఆశయాలకు అను నిత్యం శ్రమిస్తున్న మిత్రులు అందరూ కూడా ఈ రోజు వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ ఆశయం సాధన కోసం అందరూ కూడా పాటించాలి. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చందాలని అంబేద్కర్ ఆలోచన అన్ని రంగాలలో కూడా రిజర్వేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రిజర్వేషన్ మూలంగానే అనేకమంది ఉన్నత స్థాయిలో పదవులలో ఉన్నారు. రాష్ట్రపతి స్థానంలో ఉండే దళిత మహిళ కూడా అంబేద్కర్ రాజ్యాంగం రాయికపోయి ఉంటే నిజంగా జరిగి ఉండేది కాదు అని తెలియజేశారు. కాబట్టి రాజ్యాంగం ఎన్నో దశాబ్దాలు ముందు చూపుతో రాసిన రాజ్యాంగం వాళ్లే అన్ని కులాలు అన్ని వర్గాలుకు అంది అవకాశం జరిగింది కాబట్టి మరొకసారి మనం అందరు కూడా మనస్ఫూర్తిగా పరుచుకుంటూ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహొదళిత నాయకులు గుమ్మడి.బాలకృష్ణయ్య, పసల కృష్ణయ్య, కాయ్యూరి.ఈశ్వర, చుక్కల.కిరణ్, రంగయ్య, కాయ్యూరి.శివ, నారాయణ, అంకయ్య, వెంకటయ్య, చుక్కల మహేష్, దేవా, పట్టణ ప్రముఖులు షేక్.సిరాజ్ బాషా, పటాన్ ఫరీద్, కంట.ఉదయ్ కుమార్, బాల్ శెట్టి చంద్రశేఖర్, జుమేష, ఫజల్, మధు రెడ్డి, కొల్లూరు.హరినాథ్ నాయుడు, మల్లెంబాకం.మునికృష్ణారెడ్డి, బాల తదితరులు పాల్గొన్నారు...

# ద్విచక్రవాహనదారుల హెల్మెట్ వాడకం పై అవగాహన

## - నో హెల్మెట్ నో పెట్రోల్




ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట టౌన్ నందు ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమంలొ భాగంగా శనివారం సూళ్లూరుపేటలో పెట్రోల్ బంక్స్ యాజమాన్యం వారితో 'నో హెల్మెట్ నో పెట్రోల్' సమావేశాన్ని సూళ్లూరుపేట సిఐ మురళి కృష్ణ ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నేల 15 నుండి హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వస్తే ఇవ్వ వద్దు అని దీనికి సంబంధించి 'నో– హెల్మెట్ నో– పెట్రోల్' అనే నినాదంతో ఫ్లెక్సీ లను పెట్రోల్ బంకులు దగ్గర ఏర్పాటు చేసి ద్విచక్ర వాహన దారులలో అవగాహన కల్పించడం జరిగింది. కంపెనీలకు, కాలేజీలకు హెల్మెట్ దరించకుండా ద్విచక్ర వాహనాలలో పైనించకూడదని హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల్లోకి వస్తే రానివ్వద్దు అని కోరారు.హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి రూ. 1000/– ఫైన్ విధించడం జరుగుతుంది అని సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మానాయుడు, సిబ్బంది పాల్గొన్నారు...

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి

## కంటేపల్లి వెంకటరమణయ్య ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆరూరు గ్రామం నందు టీడీపీ సీనియర్ నాయకులు కంటేపల్లి వెంకటరమణయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ ముందుగా అంబేద్కర్ పటానికి పూల మాల వేసి నమస్కరించారు. జోహార్ బి ర్ అంబేద్కర్ అంటూ నినాదలు చేసారు.వచ్చే అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి మహా నాయకుడు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుదాం అన్నారు. అదేవిధంగా పిల్లలకు, పెద్దలకు స్వీట్స్, చాక్లెట్ లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో బల్లి రంగయ్య, గిరి,గురునాధం, పట్టపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఫార్మా కౌన్సిల్ 2025 అసోసియేషన్ ఎన్నికల ప్రచారం

## అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.నాధముని అధ్యక్షతన ముమ్మర ప్రచార హోరు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా తిరుపతి పట్టణంలో ఏపీ ఫార్మా కౌన్సిల్ 2025 ఎన్నికల లో భాగంగా..రూయ హాస్పిటల్ ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.నాధముని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మైనటువంటి విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ అసోసియేషన్ గవర్నమెంట్ ప్రెసిడెంట్ గుదే.కోటేశ్వరావు యునైటెడ్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ ప్యానెల్ సభ్యులు నరేష్ లుక్కా, నాగ కృష్ణం రాజు, ఏపీ మెడికల్ మరియు హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు నాయుడు, ఏపీ ఫార్మసిస్ట్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ మరియు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ అరుణ్ సెల్వం, ఫార్మసీ ఆఫీసర్ శశిధర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ, జనరల్ సెక్రటరీ నరేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫార్మసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రెసిడెంట్ టీ.మహేంద్ర పాల్గొన్నారు...



# ప్రారంభమైన సాదాబైనామా రిజిస్ట్రేషన్లు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

సాదాబైనామా రిజిస్ట్రేషన్ ప్రక్రియ మళ్లీ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని చిట్టమూరు మండల తహసీల్దార్ మల్లి నరేష్ పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడుతూ గతంలో సాదాబైనామాలతో జరిగిన భూముల లావాదేవీలపై పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి మరోసారి అవకాశం కల్పించినట్టు తెలిపారు. 2024 జూన్ 15 లోపల జరిగిన సాదాబైనామా లావాదేవీలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుం దన్నారు, రిజిస్ట్రేషన్ సందరరేలో రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు సమర్పించాల న్నారు. దరఖాస్తుతో పాటు ఫారం–10 ని తప్పనిసరిగా జత చేయాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలిం చి, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్ అనుమతులు జారీ చేయనున్నట్టు వెల్లడించారు.దరఖాస్తు చేసిన తర్వాత 90 రోజుల్లోనే పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రతి అర్హత కలిగిన రైతు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

ఆదివారం 07 డిసెంబర్ 2025

# భారత రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళి

## - సూళ్లూరుపేటలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

## - సామాజిక సమానత్వం కోసం అంబేడ్కర్ చేసిన పోరాటాన్ని విస్మరించవద్దని పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట రూరల్ :



ఆధునిక భారత చరిత్రలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్థానం అపూర్వమని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని సూళ్లూరుపేట బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ నాయకులు తో పాటు ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ, అంబేడ్కర్ భారత సామాజిక నిర్మాణాన్ని మార్చిన మహానుభావుడని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్రవరాల ఆధిపత్యంలో శతాబ్దాలుగా అణచివేయబడిన వర్గాలను సమాన



హక్కులతో, సమాన అవకాశాలతో ముందుకు తెచ్చిన మార్గదర్శి అంబేడ్కర్ అని గుర్తుచేశారు. అణగారిన వర్గాలు ఏ లక్ష్యాల కోసం పోరాడాలో అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. కానీ ఆ విషయాలు నేటి పాఠ్యాంశాల్లో లేకపోవడం పాలక వర్గాల స్వార్థబుద్ధిని చూపుతోంది" అని అన్నారు. అంబేడ్కర్‌ను కేవలం రాజ్యాంగ నిర్మాత లేదా సంఘ సంస్కర్త గా మాత్రమే చూపించడం సరైనది కాదని, ఆయన సమానత్వ భావజాలాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అసమానతలకు అంబేడ్కర్ గీత గీసి, ప్రజాస్వామ్య గణతంత్ర విలువలను స్థాపించేందుకు పోరాడిన మహోన్నత నాయకుడు ఆయన అని ఎమ్మెల్యే తెలిపారు. అంబేడ్కర్ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం భారత మట్టిలో జీరి?ంచాలి అని కోరుకున్నారు. బ్రిటిష్ పాలకులతో పోరాడినంతే, నాటి అగ్రవర్ణ నాయకులతో కూడా పోరాటం చేశారు. ఆయన చూపిన దారి శాశ్వత మార్గం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహా స్థానిక ఎస్సీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యూత్ సేవా సమితి సేవలు స్ఫూర్తి దాయకం- బహుజన నాయకులు మీజూరు మాధవ్

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం గునపాడు గ్రామంలో అంబేడ్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు.మాధవ్ హాజరై అంబేడ్కర్ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని



అన్నారు. పేద ప్రజలకు సహాయం చేయాలని దృఢ సంకల్పంతో అంబేడ్కర్ సేవా సమితి ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమంలో ముందుకు తీసుకు వెళు తున్న సేవా సమితి అధ్యక్షులు శ్రీరామ్ శివప్రసాద్ ని అభినందించారు. అనంతరం సేవా సమితి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తోడుంటు అంబేడ్కర్ ఆశయాలను ప్రజలకు తమ ఉపన్యాసం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్న న్యాయవాది దాసరి అశోక్ కాంబ్లెని పూల మాలలు శాలువాలతో సత్కరించి షీల్డ్ ను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు శ్రీరాం.శివ ప్రసాద్, న్యాయవాది అశోక్ కాంబ్లే, బహుజన ఐక్యవేదిక నాయకులు పాల.మల్లి, దార్ల ఏడుకొండలు, కుదురు.సూర్య, రాజా, భూపతి సాయి, పామంజి నాగేంద్ర, సేవాసమితి నాయకులు పురుషోత్తం, రంజిత్, శ్రీనాథ్, ఈదూరు.వినోద్, సుజిత్, నిరంజన్, వెంకట రమణయ్య, తూపిలి.వినోద్, రాజేష్, రేవంత్, మస్తానయ్య, కిషోర్, రాయపు మధు, రాకేష్, యశ్వంత్, నవీన్, శ్రీహరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారా జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...

# సిఐటియు అఖిలభారత మహాసభలకు తోడ్పాటు నివ్వండి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సిఐటియు అఖిల భారత మహాసభకు తోడ్పాటు ఇవ్వండని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మెలుగు రమేష్ సత్యవేడు పట్టణంలో నిర్వహించిన మాస్ క్యాంపైన్ కార్యక్రమంలో స్థానిక ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మహాసభల గోడ వత్రికలను ఆవిష్కరించారు. కార్మికుల సమస్యలను చర్చించి సమరశీల పోరాటాలను చేపట్టేందుకు విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను నిర్వహించనున్న నేపథ్యంలో తోడ్పాటుకై సత్యవేడు పట్టణంలోని కోటమిట్ట ప్రాంతంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా కరచాల పత్రాలను పంచిపెట్టి మాస్ కాంపైన్ నిర్వహించి నిధులు సేకరించారు. ఈ సందర్భంగా సేకరించిన నిధులను సిఐటియు అఖిలభారత మహాసభల నిర్వహణకు పంపనున్నట్లు సత్యవేడు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల ,అధ్యక్షులు శాంతి,కార్యకర్త భువన తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం ఎదుటనున్న రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణాచలం, మండల అధ్యక్షులు భాస్కర్,సత్యవేడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తిరుమలరెడ్డి, గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మునస్వామి తదితరులు పాల్గొన్నారు.



# తిరుచానూరులో శనివారపు భక్తి మహోత్సవం

## -సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం మరింత విస్తృతమయం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులో శనివారపు ఉదయం ఆధ్యాత్మికతతో కళకళలాడింది. శ్రీపద్మావతి అమ్మవారి అనుగ్రహంతో ప్రతీవారం నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమం ఈ శనివారమూ భక్తుల సందోహంతో కళకళలాడింది. పంచాయతీ కాంప్లెక్స్ ప్రాంగణం భక్తి



సుగంధంతో నిండిపోయింది.సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవలో స్థానిక ప్రజలు, భక్తులు, యాత్రికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించిన వెంటనే కుటుంబాలతో వచ్చిన భక్తులు, చిన్నారులు, యువకులు, వృద్ధులు అందరూ కలిసి శ్రద్ధగా అన్నప్రసాదాన్ని తీసుకున్నారు. ఈ వారం భక్తుల సంఖ్య పోయిన వారాన్ని మించిపోయి దాదాపు 700 నుంచి 900 మంది వరకు అన్నదానంలో పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..అమ్మవారి కృపతో ఈ సేవ ప్రతి వారం మరింత విస్తరిస్తోంది. అన్నదానం కేవలం భోజనం కాదు, భక్తుల మధ్య ప్రేమను, ఐక్యతను పెంచే పవిత్రమైన పంథా. భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని నిరంతరం మరింత మెరుగ్గా నిర్వహిస్తాం అని పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది సమన్వయంతో తాగునీటి సదుపాయం, నీడా వసతులు, కూర్చునే ప్రదేశం, శుభ్రత వంటి ఏర్పాట్లు చక్కగా జరిగాయి. భక్తులు ఈ సేవా కార్యక్రమం గ్రామంలో సానుకూల వాతావరణాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచుతున్నదని అభిప్రాయపడ్డారు. తిరుచానూరులో శనివారాలు ఇప్పుడు కేవలం పర్వదినాలు కాకుండా సేవా దినాలుగా మారుతున్నాయి...

# బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ 69వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో కోట పట్టణంలోని కార్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మీజూరు మాధవ్ మాట్లాడుతూ..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న నేటి యువత అంబేడ్కర్ ఆశయాలు సాధన కొరకు కృషి చేయాలన్నారు. అంబేడ్కర్ మరణించిన రాజ్యాంగ రూపంలో ఆయన బతికే ఉన్నారన్నారు. అంబేడ్కర్ ఆశయమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మీజూరు.మాధవ్, పాల.మల్లి, పనబాక.హేమంత్, మీజురు శ్రీనివాసులు, దాసరి.అశోక్ కాంబ్లె, మీజూరు.మల్లి, మస్తానయ్య, మీజురు.శ్రీనివాసులు, నవకోటి బాబు రావు, దార్ల.ఏడుకొండలు ఏలూరు.దేసయ్య, కుదురు.సూర్య, శ్రీరామ్.శంకర్, భూపాతి.సాయి, గొంజి.ప్రదీప్, కర్లపూడి.దిలీప్, భూపతి.పాలయ్య, చింతల.రాజ, పామంజి.నాగేంద్ర, కార్యవర్గ సభ్యులు పెనబాక.శ్రీను, రాజగోపాల్, అవినాష్, గుణపాడు యువత రేవంత్, తుపిలి.వినోద్, శ్రీనాథ్, ఈదురు.వినోద్, తుపిలి రంజిత్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేట రూరల్

యువ సెక్యూరిటీ సర్వీసెస్ ఎండి డాక్టర్ రౌతు కన్నయ్య, విశ్రాంత రైల్వే ఉద్యోగి డివి కృష్ణయ్య, రౌతు గిరి, రౌతు వేణు అధ్వ ర్యంలో నాయుడుపేట మండ లం బిరదవాడ గ్రామంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శని వారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబాసా హె బ్ డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల



లు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం వారు నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తుపాన్ బాధితులకు ఆహారం పంపిణి

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు



తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని పారిచర్లవారిపాలెం, గ్రామంలో దిత్వా తుపాన్ ప్రభా వం కారణంగా గత ఐదు రోజుల నుంచి కురిసిన భారీ వర్షలకు చిల్లకూరు మండలం పారిచర్లవా రిపాలెం గ్రామమ జలదిగ్బంధంలో చిక్కి కొని రాకపో లు స్తంబించి ప్రజలు ఇంట్లోకి నీరు చేరి బయట రావడనికి భయపడుతు ఉండడం తో ఆ గ్రామస్తులను సురక్ష ప్రాంతానికి తరలించి బాధ్యత కుటుంబలా వారికి శనివారం జనసేన, టీడీపీ,నాయకులు కలసి భోజనాలు, తాగునీరు, వంటి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రదీప్ నాయుడు, జమాల్ బాషా, ఖాదర్ బాషా, జమాల్ బాషా, అజార్ ఉద్దీన్, బాబు, తదితరులు పాల్గొన్నారు...

# గోవర్ధనపురం బ్రిడ్జి పైన గుంటలను పూడ్చిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలేం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండలంలోని తడ నుండి శ్రీకాళహస్తి ప్రధాన రహదారి మార్గంలో వరదయ్యపాలెం గోవర్ధనపురం పాముల కాలువ గోవర్ధనపురం బ్రిడ్జి గుంటలతో దర్శనం ఇస్తూ నిరంతరం పరిశ్రమల కార్మికులకు ఈ మార్గంలో ప్రయాణించే ప్రాయానికులకు అస్త వ్యాస్తంగా ఉంటూ నిత్యం ప్రజలకు ఓ నరకంలా భావిస్తున్నా..వంతెన కు తాత్కాలిక మొక్షం కలిగించిన వరదయ్యపాలెం టీడీపీ మండలా అధ్యక్షులు యుగంధర్ రెడ్డి తన హృదారా ధాత్రుత్వం చాటుకున్నారు. కాంబాకం యూనిట్ ఇంచార్జి సురేష్ రెడ్డి, సింగిల్ విండో మెంబర్ రవి రెడ్డి లను ఆదేశించి వెంటనే గుంటలను పుడ్చాలని కాడూరు సింగిల్ విండో మెంబెర్ రవి యూనిట్ ఇంచార్జి సురేష్ రెడ్డి చెప్పడంతో జేసీబీ సహాయంతో మిక్సింగ్ జల్లి డస్ట్ తొలి గుంటలను పూడ్చడంతో ప్రయాణికులు, పరిశ్రమ కార్మికులు ఒకంత ఉపశమనం లభించిందని స్థానికులు ఆనందం వ్యాకతం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాడూరు సింగిల్ విండో మెంబెర్ రవి యూనిట్ ఇంచార్జి సురేష్ రెడ్డి పాల్గొన్నారు...

# వరదయ్యపాలెంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



పేద విద్యార్థుల కోసం మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించలి అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రైవేటీకరణ రద్దు చేయాలని సత్యవేడు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు సీ.ఎల్.ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు.వేణుగోపాల్ డిమాండ్ చేశారు. 'కోటి సంతకాలు' అనేది ఆంధ్రప్రదేశ్ లోని వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఒక పెద్ద ఉద్యమం, దీని ద్వారా కోటి సంతకాలను సేకరించి గవర్నర్ కు సమర్పించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చాలని నియోజకవర్గ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు సీ.ఎల్.ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు.వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని లేదంటే పేదలు విద్య, వైద్యం కోల్పోతారని నియోజకవర్గం వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుడ్డు వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి సంతకాలు సేకరణ విజయవంతం చేసి ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేల జగనన్నకు అండగా నిలవాలని కోరారు...

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

## తిరుపతి లోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



రాజ్యాంగ నిర్మాత భారతరత్న మహానేత. డా. బి ఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళి అర్పించడం జరిగింది దళితులు సాధికారత పేద బడుగు వర్గాల కోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. స్వచ్ఛ మానవత్వం నసౌభ్రత్వత్వం, నవభారత నిర్మాణం కోసం బాటలు వేసిన దార్శనికుడు డా బి ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాటు ఏపీ ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేటర్ డైరెక్టర్ డైరెక్టర్ డా పూరి మెట్ల కుమారి సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం గా నివాళి అర్పించడం జరిగింది

# సమానత్వ దార్శి నికుడికి 69వ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భీమరావు రామ్జీ అంబేద్కర్ కి 69వ వర్ధంతి సందరేగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కే.మణి నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలులు సమర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందరేగా నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలోనే పార్టీ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ దయవలన నేను ఎమ్మెల్యే కాగలిగాను

## గూడూరుఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్

ప్రజాభూమిప్రతినిధి – గూడూరు రూరల్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాటర్ ట్యాంక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని అన్ని వర్గాల ప్రజలు చేస్తే బాగుంటుందని, అంబేద్కర్ విగ్రహాలు దళితవాడలో గిరిజన కాలనీలో కాకుండా ప్రధాన కూడలిలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఫలితంగానే నేను మున్సిపల్ చైర్మన్ గా, రెండు సార్లు ఎమ్మెల్యే కాగలిగానని ఎమ్మెల్యే అయిన తర్వాత ఎంతో మంది పేదలకి సహాయం చేసే అవకాశం కూడా వారి వల్లే నాకు వచ్చిందని వారి ఆశయాలతో ముందుకు వెళ్తానని అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి నా మిత్రుడు వేగూరు రాజేంద్రప్రసాద్ అతని మిత్రులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ, టీచర్ ప్రతాప్, లాయర్ వసంత్, పాలేటి విజయ్, రవి, మోహన్, బొడ్డు కృష్ణయ్య, రమణయ్య, మనపాటి శ్రీను, భూతాటి తూపిలి శ్రీను, పసల వెంకటేశ్వర్లు, చిరంజీవి, సాయి, పర్వతాల బ్రదర్స్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, డిసెంబరు 07, 2025




# కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా 24x7 ఎప్పుడైనా నన్ను కలవచ్చు

## మీ కష్టం వలనే పార్టీ అధికారంలో ఉంది.. మీకు ఇబ్బంది రానివ్వం కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా




ప్రజాభూమి, ధర్మవరం

నియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంత పురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజ కవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. పార్టీకి సంబంధిం చిన కార్యక్రమాలు అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయ కులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొ చ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టం తోనే ఈ రోజు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బం దులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య నా వరకు వస్తే దానికి పరిష్కారం చూపించవ చ్చన్నారు. మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు.

# "న్యాయం ఆలస్యం కావచ్చు.. కానీ రావడం ఆగదు"

– నిజం చేసిన తీర్పు



ప్రజాభూమి తొండూరు:

గిరిజనగూడెం గ్రామంలో రైతు రాము తన భూమి, కుటుంబం, నైతికతతో జీవిస్తాడు. అతని 10 ఏళ్ల కూతురు సునీత అతని గర్వం.కానీ గ్రామంలో ధనవంతుడు జగన్నాధం రాముభూమిని కబ్జా చేయాలనుకుని, రాత్రి బుల్డోజర్లు, గూండాలతో పొలం నాశనం చేశారు.

సునీత భయంతో అడిగింది:"నాన్నా, మనం ఏమి చేస్తాం?"రాము కష్టపడి కూడా మాట రాలేదు.సునీత గుండె ముడిపడి గుర్తుచేసింది:"న్యాయం మనల్ని వదిలిపెట్టదు నాన్న!"ధైర్యం పొందిన రాము లీగల్ ఎయిడ్ సెంటర్ చేరాడు. లాయర్ అనురాధ కేసు ఫైల్ చేసి, చట్టం ప్రకారం రాముకు న్యాయం సాధించింది.కోర్టు తీర్పు:రాముకి భూమి తిరిగి ఇవ్వాలి.నష్టం భర్తీ చేయాలి.జగన్నాధంపై శిక్ష.ఈ ఘటనే పల్లె ప్రజలకు చూపించింది: చట్టం ముందు అందరూ సమానం, న్యాయం ఎప్పుడూ ఆలస్యం కావచ్చు, కానీ దొరుకుతుంది.

అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కుప్పం వాసుదేవా చారి.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు
- టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త, మరియు దళిత, మహిళా, కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వానికి, మరియు అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి, "భారత రాజ్యాంగ పితామహుడు"గా పేరు పొందారన్నారు. అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు. న్యాయ వాదిగా, ఆర్థికవేత్తగా దేశానికి విశేష సేవలందించారన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని రామముని రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, షేక్ మహమ్మద్, ఈశ్వరయ్య, రమేశ్, రమణ, గోగుల మారుతి, బాబు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


# కోర్టులో ఉన్న స్థలంలో కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నారు

- నా స్థలాన్ని కాపాడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు

ప్రజాభూమి, ధర్మవరం

తన స్థలం వివాదం కోర్టులో ఉందని కాని నా స్థలాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు రత్న శేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.






బాధితుడు రత్న శేఖర్ రెడ్డి శనివారం తెలిపిన వివరాల మేరకు.. ధర్మవరం పట్టణంలోని చక్రవర్తి థియేటర్ సమీపంలో ఉన్న రత్న శేఖర్ రెడ్డి కి చెందిన స్థలం వెనుక నివసిస్తున్న ఓంప్రకాష్ తన స్థలంలోని కొంత భాగాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ స్థలం విషయంపై ధర్మవరం కోర్టులో కేసు కూడా వేశాను. కాని ఓంప్రకాష్ అనే వ్యక్తి దౌర్జన్యంగా నన్ను బెదిరించి నా స్థలంలో కాంపౌండ్ గోడ కట్టేందుకు 10 మంది కూలీలను పిలుచుకొని వచ్చి కట్టిస్తున్నాడు. ఈ విషయంపై వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి గోడ కట్టనివ్వకుండా నిలిపివేశారు. కాని ఓంప్రకాష్ తరచూ నన్ను బెదిరిస్తూ నా స్థలంలో దౌర్జన్యంగా కాంపౌండ్ గోడ కట్టేందుకు చూస్తున్నాడు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు చూస్తున్న ఓంప్రకాష్ ను మందలించి కోర్టులో కేసు పూర్తి అయ్యేవరకు కాంపౌండ్ గోడ కట్టనివ్వకుండా చూడాలని రత్న శేఖర్ రెడ్డి విన్నవిచ్చుకుంటున్నారు.

# 17మందికి రూ.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాభూమి, ధర్మవరం

రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ ఖర్చుకు రాజీ పడదని.. వీలైనంత సాయం చేసి ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# ధర్మవరంలో వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ట



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం డిసెంబర్ 11వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద నిర్వహించబడనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడు తూ.. వాజ్‌పేయి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి, దేశ రాజకీయాలకు అందించి న విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ మహోన్నత నేతకు ధర్మవ రం పట్టణంలో కాంస్య విగ్రహ ప్రతిష్ఠ జరగడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమన్నా రు. విగ్రహ ప్రతిష్ట అనంతరం కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో, సం స్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్నదని వివరించారు. అలాగే ధర్మవరం నియో జకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2087 మంది పదో తరగతి విద్యార్థి–విద్యా ర్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ కూడా అదే వేదికపై జరగనున్నట్లు వెల్లడించారు. ఈ మహా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతు న్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్డీఏ కార్యకర్తలు, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సింహాచలం నరసింహస్వామిని దర్శించుకున్న ఎంపీ అంబిక

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనా రాయణ శనివారం సింహాచలం నరసింహ స్వామి దర్శించుకోవడం అయినది. విశాఖపట్నంలో కొండపై ఉన్న వరాహ లక్ష్మీ నరసింహ దేవాలయంలోని ప్రధాన దైవం, ఈ స్వామి విష్ణువు యొక్క నరసింహ అవతారం, వరాహ రూపంతో కలిసి ఉన్నట్లు పూజలందు కోవడం జరిగిందన్నారు. ఈ ఆలయం చుట్టూ ఉన్న కొండకు 'సింహాచలం' అని పేరు వచ్చిం దనీ, ఇక్కడ స్వామి నిజరూప దర్శనం సంవ త్సరంలో కొన్ని గంటలు మాత్రమే లభిస్తుందనీ, చాళుక్య-చోళ శైలిలో ఉంటుం దనీ, ప్రధాన పూజారులు చెప్పడమై నది. స్వామి విగ్రహం నిరంతరం చందనంతో కప్పబడి ఉంటుందన్నారు. సంవత్సరంలో కొన్ని గంటలు మాత్రమే నిజరూప దర్శనం లభిస్తుందన్నారు. 13వ శతాబ్దంలో నిర్మించినట్లుగా భావిస్తారనీ అన్నారు.

# అధునాతన మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

రూ.44. 84 లక్షలతో నిర్మాణం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో, రహమత్ పురం సచి వాలయం, మున్సిపల్ కార్యాల యంలో అధునాతన మరుగుదొడ్ల నిర్మా ణానికి శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ వాటా 33% (రూ. 14.79 లక్షలు), రాష్ట్ర ప్రభుత్వ వాటా 22%(రూ. 9.86 లక్షలు), మున్సిపాలిటీ వాటా 45% (రూ.20.19 లక్షలు) మొత్తం రూ.44.84 లక్షల అధునాతన మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, ఫిజికల్ డైరెక్టర్ లోకనాథ్, టీడీపీ నాయకులు నెట్టప్ప, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో కలలు, భూలోకంలో ఐక్యత..

## అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం




ప్రజాభూమి తొండూరు:

ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న జరుపుకునే అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం కేవలం విమానాల గురించి మాత్రమే కాక, గగనతల ద్వారా ప్రపంచ దేశాలు, సంస్కృతులు, ఆలోచనలు మరియు అభివృద్ధిని కలుపుతూ ఒక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది.విమానయానం భద్రత, సాంకే తికత, పరిసర పరిరక్షణ, వాణిజ్యం, పర్యాటకం, వైద్య సేవలు, అత్యవసర సేవలు మరియు అంతర్జా తీయ సంబంధాల వంటి అనేక రంగాలలో కీలక పాత్రను పోషిస్తుంది.భారతదేశంలో యుడాన్ వంటి పథకాల ద్వారా గ్రామాలు, చిన్న పట్టణాలు కూడా గగనతల ప్రయాణానికి చేరువయ్యాయి. ఆధునిక విమానాశ్రయాలు దేశ అభివృద్ధికి కొత్త మార్గాలను తెరవుతున్నాయి.ఈ దినోత్సవం ద్వారా మనకు ఒక స్పష్టమైన సందేశం: గగనతలం కేవలం ప్రయాణానికి మాత్రమే కాదు, ప్రపంచ ఐక్యత, శాంతి, సాంకేతిక పురోగతికి ప్రతీక. అలాగే, మన కలలు కూడా ధైర్యంతో ముందుకు సాగాలి.

# సత్యసాయి జిల్లా బిజెపి మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలుగా జగ్గా నాగరత్నమ్మ



ప్రజాభూమి, ధర్మవరం

శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ నూతన కమిటీని నియమించారని జిల్లా అధ్యక్షుడు జి ఎం శేఖర్ ఒక ప్రకటన తెలిపారు. బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలుగా ధర్మవారానికి చెందిన జగ్గా నాగరత్నం ను నియమితులయ్యారు. ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు, మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాడు తల్లి... నేడు తండ్రి

-తల్లిదండ్రుల మృతితో అనాథలైన ఆడపిల్లలు

-ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనారోగ్యంతో తల్లి మృతి చెందగా అన్ని తానై ఇద్దరు ఆడపిల్లల పాలనా పాలన చూసిన తండ్రి కూడా మృత్యువాతన పడటంతో ఆ ఇద్దరి ఆడపిల్లల రోదన అంతా ఇంతా కాదు. మృతదేహాన్ని చూసేందుకు వచ్చిన వారందరూ దిక్కుతోచని స్థితిలో కూర్చున్న ఆడపిల్లలను చూసి అయ్యో పాపం అంటూ నిట్టూర్పు విడిచారు. పరిగి మండల కేంద్రంలోని ఒక చిన్న ఇంటి ముందున నిలుచుంటే... అక్కడ వినిపించే రోదనలు కేవలం రెండు బాలికలవే కాదు.. అది "విధి" అనే క్రూర నటుడు రాసిన నాటకానికి గాయపడిన హృదయాల కేకలు. ఎనిమిదేళ్ల క్రితం అమ్మ అనే ఆదరణకు నీడగా ఉండవలసిన తల్లి, అనారోగ్యంతో ఈ ప్రపంచాన్ని విడిచి వెళ్లింది. ఆ చిన్నారి చేతులు ఆమె జుట్టు కూడా పూర్తిగా జడవేయలేక ముందే, తల్లి కళ్లలో చివరి వెలుగు మసకబారి పోయింది. ఆ రోజు నుంచి తండ్రి ఒకేసారి "అమ్మ" అయ్యాడు. చేతులు గట్టిగా పట్టుకుని, ఆడపిల్లల కన్నీళ్లు తుడిచాడు, అవసరాలు తీర్చాడు, బాధలు తనలో దాచుకుని, వారికి ఈ లోకంలో తానొక్కడినని మరచేలా ప్రేమను పంచాడు. అతని చిరునవ్వులో వారికి ఇల్లు, అతని ఒడిలో వారికి అమ్మ, అతని స్వరంలో వారికి నాన్న ఉండేవారు. అయితే విధి రాసిన రాత, ప్రేమను చూడదు, కొన్ని రోజుల క్రితం, ఆ ఇద్దరి ప్రపంచం ఒక్క క్షణంలో చీకటి అయిపో యింది. తండ్రి భజంత్రీ గోపాల్ ఏదో తెలుసుకోలేని నొప్పితో ఏదో చెప్పలేని భారంతో ఏదో



తెలియని సుదూరం వైపు ఒక్కసా రిగా వెళ్లిపోయాడు. అమ్మని కోల్పో యిన చిన్నారులు ఇప్పుడు తండ్రిని కోల్పోయారు. ఇంకా పాఠశాల బ్యాగులు మూలలో పడి ఉన్నాయి. ఇంకా అరచేతిలో అతని వేడి మిగిలే వయస్సు. ఇంకా బతకడం నేర్చుకో లేని వయస్సు, అయితే వారి ముం దుంది తల్లిదండ్రులు లేని ప్రపంచం. తండ్రి శవం వద్ద కూచున్నారవాళ్లు ..."నాన్న... మమ్మల్ని ఎక్కడికి వదిలి వెళ్లిపోయావ్...?" అని అడిగిన ఆ ఒక్క ప్రశ్న అక్కడున్న ప్రతి ఒక్కరికీ హృదయాన్ని రంధ్రం చేసింది. ఇప్పుడు వారు నిలబడేది ఎవరిని ఆశ్రయించి? చదువు, జీవనం, భవిష్యత్తు ఎలా? ఆడపిల్లలు సమాజంలో ఎలా బతకాలి?ఎవరైనా అడుగుతా రా.. "నువ్వు భయపడకు బిడ్డా... మేమున్నాం" అని? నేడు... ఈ కథకు ముగింపు మీ చేతుల్లో ఉంది. వీరు దుఃఖంతో మాత్రమే కాదు, భవిష్యత్తు అనే ప్రశ్నతో కూడా పోరాడుతున్నారు. ఒక చిన్న చేయి చాచి, ఒక అమ్మాయి భవిష్యత్తును కాపాడవచ్చు. ఒక చిన్న సహాయం, ఒక కుటుంబం అవశేషాలను తిరిగి జీవన దారిలో నడిపించవచ్చు. ఈ పిల్లలు మీ కోసం ఎదురు చూస్తున్నారు, కేవలం ఒక రూపాయి కోసం కాదు, కేవలం ఒక సహాయం కోసం కాదు, ఒక ఆశ కోసం, తల్లిదండ్రులు రాసి పెట్టలేకపోయిన భవిష్యత్తును మనమంతా కలిసిపడి రాయగలం, మనసు మృదువుగా అయినప్పుడు మాత్రమే మానవత్వం పెల్లుబుకుతుంది. ఈ రోజు ఆ ఇద్దరి కళ్లలో కొత్త వెలుగు నింపేద్దాం. ఆ ఇద్దరికీ "మీరు ఒంటరిగా లేరు" అనే మాటను మన చర్యలతో నిరూపిద్దాం. అందుకు ఒక చెయ్యి కదిలింది, దివ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత పరిగి వేణుగోపాల రావు రూ.5 వేల సహాయంతో పునాది వేశారు. ఇలాంటి చేతులు మరిన్ని రావాలి వారి జీవితాలను అమ్మానాన్నలు లేని ఒక ప్రపంచం ముందుకు తీసుకెళ్లాలి.

# లోక కళ్యాణార్థం తిరుమలకు పాదయాత్ర

-జెండా ఊపి సాగనంపిన భక్త బృందం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దూపురం పట్టణంలో పేట వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి తిరుమల వరకు తిరుమల తిరుపతి పాదయాత్ర భక్త బృందం కన్వీనర్ భాస్కర్ (బాచి) ఆధ్వర్యంలో 250 మందితో పాదయాత్ర శనివారం తిరుమలకు బయలుదేరి వెళ్ళింది. మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ లు జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం నుండి తిరుమలకి ఎంతో భక్తిశ్రద్ధలతో ఏడు రోజుల పాటు కాలినడకన వీరి పాదయాత్రకు ఎటు వంటి ఆటంకాలు రాకుండా ప్రయాణం సజా వు గా జరగాలని ఆకాంక్షించారు. కలియుగ దేవుడైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరుగు ప్రయాణం చేయాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు భారతీ, సతీష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మైనార్టీ స్టేట్ కమిషన్ మెంబర్ ఆర్.ఎం.ఎస్.షఫీవుల్లా, రూరల్ మండల అధ్యక్షులు రాము, టీడీపీ నాయకులు, అమరనాథ్, డైమండ్ బాబా, అంజాద్, నెట్టప్ప, మంగేష్, దుర్గా నవీన్, అన్వర్, టింబర్ రాజు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హంద్రీనీవా కాలువలో మునిగి యువతి ధర్మరణం



ప్రజాభూమి, లేపాక్షి:

లేపాక్షి మండల పరిధిలోని మామిడి మాకులపల్లి సమీపంలో బ్రహ్మేశ్వరం పల్లికి చెందిన సుప్రియ అనే యువతి ప్రమాదవశాత్తు హంద్రీనీవా కాలువలో పడి మృతి చెందినట్లు ఎస్ హెచ్ ఓ వెంకట రాముడు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బ్రహ్మేశ్వరం పల్లికి చెందిన అలివేలమ్మ కుమార్తె సుప్రియ గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువలో బట్టలు ఉతికేందుకు ఒంటరిగా వెళ్ళింది. బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు హంద్రీనీవా కాలువలో పడిపోయింది.

నీటిలో మునిగి సుప్రియ మృతి చెందింది. మృతదేహం హంద్రీనీవా కాలువలో కొట్టుకుపోతుండగా ఓ వ్యక్తి చూసి గ్రామస్తులకు సమాచారం అందజేశారు. అప్రమత్తమైన గ్రామస్తులు కాలువ వెంట వెళ్లి మామిడి మాకులపల్లి సమీపంలో మృతదేహాన్ని బయటకు తీశారు. విషయం తెలిసిన వెంటనే ఎస్హెచ్ఓ వెంకటరాముడు సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి అలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ వెంకటరాముడు తెలిపారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నా.....

- 25 వసారి రక్తదానం చేసిన మంత్రి రామానాయుడు.
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాజ్యాంగ రూపకర్త, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే పనిచేస్తూ నా తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో 107 వ రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో యువకులతో కలిసి స్వయంగా మంత్రి రామానాయుడు రక్తదానం చేశారు. ఆయనకు మొదట చేతి మీద నరం దొరకకపోవడంతో ప్రత్యేక వైద్యుల ద్వారా రక్తం సేకరించడం జరిగింది. ఆయనతోపాటు రక్తదానం చేసిన యువకులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్, కూల్ డ్రింకు లను



మంత్రి అందజేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో దళిత వ్యక్తి జి.ఎం.సి బాలయోగి ని లోక్ సభ స్పీకర్ గా, ప్రతిభా భారతికి శాసన సభ స్పీకర్ గా అత్యున్నత పదవులు ఇచ్చింది చంద్రబాబు యే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీగా దళిత బిడ్డ కాకి మాధవరావు ను, ఎస్సీ కమీషన్ ను ఏర్పాటు చేసి జస్టిస్ పున్నయ్యను నియమించడం జరిగిందన్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఎన్టిఆర్ ఉండగానే డా.బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించడం జరిగిందని తెలిపారు. ఎస్సీల 50 శాతం ఓటుతో అధికారంలోకి వచ్చిన జగన్ ఎస్సీల అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. 2014-2019 లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పాలకొల్లు పట్టణంలో ఎస్సీల వార్డుల అభివృద్ధికి 45 కోట్లు హెచ్చించగా నియోజకవర్గం మొత్తం మీద 140 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను సైతం పక్క దారికి మళ్లించారన్నారు. ఒక దళిత వ్యక్తిని వైసిపి ఎమ్మెల్సీ చంపేసి, ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసి అలింగనం చేసుకున్న ఘనుడు జగన్ అని తెలిపారు. అంతకుముందు గాంధీ బొమ్మల సెంటర్లో కూటమి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఈ పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, వైస్ చైర్మన్ దాసరి రత్నం రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, కూటమి నాయకులు పాముల రంజిని కుమార్, పీతల శ్రీనివాస్ , మాత రత్నం రాజు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి పద్మారావు, మహమ్మద్ జానీ, బిట్టలక్ష్మీనారాయణ,వల్లభు శ్రీనివాసరావు, ఉందుర్తి సురేష్, బాబురావు, కొండేటి జీవరత్న, ముప్పిరి సత్యనారాయణ కోటి రాంబాబు, బీరా వెంకటరమణ, రాపాక విజయరత్నం,కాకిలేటి రామారావు, మేడిది జాన్ రాజు , సోడదాసి అశోక్, ముతబత్తుల దొరబాబు, బిరా మధు, బుగ్గే ఆనంద్, పసుపులేటి రాజేష్ ఖన్నా, జల్లి ప్రసాద్, తోట వెంకటేశ్వరరావు, పాలపర్తి చాంద్ రాజ్, పరువు యేసు దయ, ధర్మారావు ఫౌండేషన్ అధ్యక్షులు రావూరి వెంకట అప్పారావు,మనేక్కంటి ఆదినారాయణ, అందే కోటి వీరభద్రరావు, దొమ్మేటి ఏసుదాసు, చినిమిల్లి గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన వీడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి, ప్రతాప దంపతులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి శేష వస్త్రము ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవకు మరణం లేదు



ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి

అంబేద్కర్ చేసిన సేవకు మరణం లేదని ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావిని అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి గోవిందరాజులు, మండల సూపర్డెంట్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు యు.కొత్తపల్లి సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి

యు కొత్తపల్లి మండలం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 10:30కు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశానికి హాజరయ్యే అధికారులు సరైన నివేదికలతో రావాలని కోరారు సమావేశానికి హాజరుకాని అధికారులు ఉంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### పౌరులందరికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగం రూపొందించిన

## డా బి ఆర్ అంబేద్కర్‌కు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలి

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పౌరులందరికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపుదిద్దిన భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానాన్ని అంబేద్కర్ సంపాదించారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌లో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత దళిత నేతలతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎంతో విశిష్టత కలిగిన రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ చూపిన మేధస్సు ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. సమాజంలోని అర్హులకు సమాన ప్రాతిపదికన



విద్యా, వైద్యం అందేలా అనేక హక్కులను రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అటువంటి గొప్ప గాయకుని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా దళిత నాయకులంతా సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్ళేలా కూటమి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని పేర్కొన్నారు. ఎక్కడాలేని విధంగా దళితుల సమస్యలపై ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక దృష్టిసారించి, పరిష్కారాలు చూపుతున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎన్ఆర్ పెదబాబు, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, మోసెస్,తెలుగుదేశం పార్టీ ఏలూరు నియోజకవర్గం సెల్ అధ్యక్షులు పెద్దాడ రమణ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ,నాయకులు, వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## దేవస్థానం అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలి

మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి, దేవస్థానం పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాలి అని ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు కోరారు. దీనికోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టనం లోని ఎడ్ల బజార్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతన పాలకవర్గ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా రాష్ట్ర చిరం



జీవి యువత కార్యదర్శి, జనసేన ప్రచార విభాగం నాయకుడు తులా రామలింగేశ్వర రావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు చే నిమ్మల ప్రమాణ స్వీకారం చేయించి, అభినందనలు తెలిపారు. నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తులా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ దేవుస్థానం అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గవర బన్నీ వాసు, భోనం చిన్నబాబు, మామిడి చెట్టు పెద్దిరాజు, దేగల సత్యనారాయణ,ఉన్నామట్ల కపర్తి, పెచ్చెట్టి బాబు, జీవి, మీసాల రామచంద్రరావు, ప్రేమ్ కుమార్, ఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 63వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

- పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయం......
- వారి సంక్షేమానికి కృషి చేస్తూ, అన్ని విధాల అండగా ఉంటాం....
- జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి,

ప్రజా భూమి ప్రతినిధి-భీమవరం

పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం భీమవరంలోని జడ్డు బ్రహ్మాజీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి హోంగార్డ్స్ అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఒక స్వఛ్ఛంద సంస్థగా ప్రారంభమైన హోంగార్డ్స్ వ్యవస్థ, నేడు పోలీస్ శాఖలో నిస్వార్థ సేవలు అందిస్తూ, ప్రజలకు మరియు పోలీస్ బలగాలకు



నిజమైన వెన్నెముకగా నిలుస్తోందని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణతో పాటు జైళ్లు, అగ్నిమాపక వంటి కీలక విభాగాల్లో హోంగార్డులు అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. సమాజసేవలో పోలీసులతోపాటు హోంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారి ఆరోగ్య పరిరక్షణకు, భవిష్యత్ భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ , నరసాపురం సబ్ డివిజన్ డిఎస్పీ జి. వేద , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ, మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) ఇ.ఇందుమతి, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు, హోంగార్డ్ ఇన్చార్జి ఆర్ఎస్సై కె.గోపి కృష్ణ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 4న చలో వైజాగ్ బహిరంగ సభ జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా కార్యదర్శి సాయికిరణ్ పిలుపు




ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

జనవరి 4న సిఐటియు జాతీయ మహాసభ సందర్భంగా విశాఖపట్నం లో జరిగే భారీ బహిరంగ సభ ప్రదర్శనను కార్మికులంతా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి శనివారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో కె నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మహాసభలు జయప్రదం కోరుతూ గోడపత్రికలు విడుదల చేశారు ఈ సందరరేగా సాయికిరణ్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా విశాఖపట్నం నగరంలో 18వ సిఐటియు అఖిలభారత మహాసభలో జరుగుతున్నాయని అన్నారు మూడేళ్లుగా కార్మికులకు వ్యతిరేక విధానాలపై సమస్యలపై చర్చించి నూతన ప్రణాళికలు సిద్ధం చేయడం కోసం మహాసభలు జరుగుతున్నాయని అన్నారు దేశం నలుమూలల నుండి ఈ మహాసభకు ప్రతినిధులు హాజరుకానున్నారు అని మహాసభ చివరి రోజున జనవరి 4వ తేదీన భారీ ప్రదర్శన ఆర్కే బీచ్ లో లక్ష మంది కార్మికులతో బహిరంగ సభ నిర్వహించి మహాసభలో తీసుకున్న నిర్ణయాలు కార్మికులు అందరికీ తెలియజేయడం జరుగుతుందని అన్నారు ఈ ప్రదర్శన బహిరంగ సభలకు కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సుజాత బాపనమ్మ అన్నపూర్ణ కమల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్ డబుల్యూ ఎస్)లు బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా డి పద్మాజీరావు ఎంపీడీఓ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గ్రేడ్ వన్ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతి పై పాలకొల్లు జివిస్డబ్ల్యూఎస్ అధికారిగా బదిలీపై పాలకొల్లు మండలానికి వచ్చారు. ఆయన నియామక పత్రాన్ని ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావుకు అందజేశారు. ఈ సందరరేగా పద్మాజీ రావును ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో టీ మూర్తి బాబు,సూపరిండెంట్ కె. వి. రామరాజు నాయుడు, గ్రామకార్య దర్శుల సంఘ అధ్యక్షులు పాలా శ్రీనివాస్, కార్యదర్శి శివరామకృష్ణ సచివాలయం ల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా పద్మజీరావు మాట్లాడుతూ జాబ్ చార్ట్ వచ్చిన తర్వాత ఆ మేరకు శక్తివంచన లేకుండా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. అదేవిదంగా యలమంచిలి మండలం డిప్యూటీ ఎంపీడీఓ (జీ ఎస్ డబుల్యూ ఎస్ )గా బుశారపు శ్రీనివాస్, పోడూర్ డిప్యూటీ ఎంపీడీఓ (జీ ఎస్ డబుల్యూ ఎస్ )గా డి శ్రీనివాస్, నర్సాపురం డిప్యూటీ ఎంపీడీఓ (జీ ఎస్ డబుల్యూ ఎస్ )గా బి ఆనంద్ బాబు, పెనుగొండ డిప్యూటీ ఎంపీడీఓ (జీ ఎస్ డబుల్యూ ఎస్ )గా ఎ ఎన్ వి నాగ మల్లేశ్వర రావు బాధ్యతలు చేపట్టారు.

## కోట్లాది రూపాయలు హెచ్చించి కాలనీలు నిర్మించిన దారి లేక ధర్నా రాస్తారోకో!



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

స్వర్ణవారి గూడెం పంచాయతీ వద్ద ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు రాస్తారోకో ధర్నా, ఊర్లోకి వెళ్లాలని, దారి కట్టి వేయడంతో కాల నివాసులు పెద్ద ఎత్తున పాల్గొని రాస్తారోకో నిర్వహిస్తున్నారు. మాజీ మండల ప్రెసిడెంట్ చీమల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కాలనీవాసులు రాస్తారోకో నిర్వహిస్తున్నారు.మాజీ మండల ప్రెసిడెంట్ ఏలూరుపాడు గ్రామవాసులు చీమల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కారం బుజ్జి, కారం కారం బుజ్జి, తాటి మల్లేష్, ఓకే పుల్లయ్య, తుట్టి మంగ, చోడే అమల, కారం శారద, కారం, వనిత, తదితరులు పాల్గొని ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి బందోబస్తు ఏర్పాటు చేశారు. విషయాన్ని స్థానిక ఎమ్మార్వో ఉదయ్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన తాసిల్దార్ సోమవారం నాటికి దారిపై దారి విషయం పైన తగు చర్యలు తీసుకుంటామని ఆందోళనకారులను విరమింప చేశారు. కాలనీ వాసులకు దారి ఏర్పాటు చేయడం కోసం ఆ భూమిని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు పెట్టడానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆందోళనకారులు రాస్తారోకో ధర్నాను ఈర్మించారు. కానిస్టేబుల్ ఆధ్వర్యంలో రాకపోకలను పునర్దించారు.

ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 7, డిసెంబర్ 2025

## నిజరూప దర్శనార్థంశ్రీ జనార్ధన స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి - అనపర్తి

ఆలమూరు – ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ విశిష్టతను పురస్కరించుకుని అనపర్తి మహేంద్రవాడ నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందరరేగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్ఠించబడ్డ ఈ దేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకుని ఆల యానికి తరలివచ్చినట్లు భక్త మహిళలు తెలిపారు. స్వయం భుగా వెలసిన జనార్ధన్స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నామన్నారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలు విశేషంగా ఆకట్టుకుందని భక్తులు తెలిపారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
- జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం రాజ మండ్రి గోకవరం బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. భారతదేశం లో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. తనకు ఎదురైన కుల వివక్షత అసమానతలు ప్రజలకు రాకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా రచించారని అన్నారు. భారత రాజ్యాంగ రచన భారాన్ని ఆయన బుజస్కంధాలపై వేసుకొని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రాజ్యాంగ రచన సాగించారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత ప్రజలకు దిశా నిర్దేశాన్ని చేసి అశువులు బాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను 140 కోట్ల మంది ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు తీసుకుని వెళ్లి భారతదేశమునే ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలపవలసినటువంటి అవసరం ఉందని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలయ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఆయన ముందుచూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. సిపిఎం నాయకులు టి అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగా న్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరించి కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందని అన్నారు. బిజెపి నిరంకుశ విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ



చిరంజీవి, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, మొఖమాటి సత్యనారాయణ, అర్ధాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు , కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి , కప్పల వెలుగు కుమారి, కోసూరు చండీప్రియ, ముప్పిడి రాజు, ఇసుకపట్ల రాజేష్, మహమ్మద్ అప్సరి, దాసి వెంకట్రావు, అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బద్దే జార్జ్ ఆంటోనీ, కోరుకొండ మురళి, పాడి రామారావు, సమ్మతం గన్నయ్య, పులిదిండి ఆనంద్ కుమార్, మర్రి బాబ్జి, పిక్కి నాగేంద్ర, తగరం సురేష్, మరుకుర్తి నరేష్ కుమార్, యనమల రంగబాబు, మీనాక్షి రెడ్డి, నర్సిపల్లి హారిక, కౌలూరి వెంకట్రావు, కప్పల సతీష్ ప్రసాద్, ఏలేటి రాజారావు, ప్రసన్నకుమార్, దొరబాబు, దీయన ఠాగూర్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అరికడదాం - బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం : సీడీపీఓ అరుణ

-లక్ష్మీపురంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి - ఎటపాక

లక్ష్మీపురం గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలన చట్టంపై గ్రామప్రజలకు విస్త ృత అవగాహన కల్పించారు.గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్( పి.టి.యం) లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులకు వివరించారు.ఈ సందరరేగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అరుణ మాట్లాడుతూ, “బాల్యవివాహం భవి ష్యత్తులో విషాదానికి నాందిగా మారుతుంది.ఇది బాధలతోనే మొదలవు తుంది. బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, వారి బాల్యం, వారి కలల సాకారం ఇవన్నీ ప్రమాదంలో పడతాయి” అని తెలిపారు.బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించి చట్టాలు కఠినంగా ఉన్నాయని, 18 ఏళ్ల లోపు బాలికకు వివాహం చేయడం నేరమని ఆమె స్పష్టం చేశారు. గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులంతా చురుకుగా ముందుకు వచ్చి, గ్రామ అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని సీడీపీఓ అరుణ పిలుపు నిచ్చారు. బాల్యవివాహాలనుఅరికట్టేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం టౌన్ లో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ 2 లక్షల 50 వేలు రూ.లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి అందజేయడం జరిగింది. పిఠాపురం టౌన్ 15 వ వార్డు ఏడుకాలువలు కాకి దేవి అనువారికి 26,218, మోహన్ నగర్ పోలుపర్తి రాజేశ్వరి అను వారికీ 29,300 మరియు 23వ వార్డు వియ్యపు సూర్యనారా యణ అను వారికీ 60741 మరియు 18వ వార్డు కేదరిశెట్టి అమలవతి అనువారికి 1,25,000 రూ.ల చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ బొజ్జా సతీష్, వార్డు కౌన్సిలర్స్ రాయుడు శ్రీను బాబు, పంపనబోయిన అన్నపూర్ణ, పిల్లి చిన్న, సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రీను, కోళ్ళ బంగారుబాబు, అల్లవరపు నగేష్, మొల్లి మరిడిరాజు, అందుగల సత్తిబాబు, గొర్లి సత్తిబాబు, కూసి సత్తిబాబు, కేతరపు కృష్ణ, కరణం సాయి బాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత పునరంకితం కావాలి



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం – భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత పునారంకితం కావాలని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలింగి రవిచంద్ర పిలుపునిచ్చారు. శనివారం రవిచంద్ర ఆధ్వర్యంలో ర్యాలి ఎస్సీ సొసైటీ సభ్యుల అధ్యక్షతన బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ భారతదేశానికి దశ దిశలు నిర్ణయించిన అంబేద్కర్ చరిత్ర పుటల్లో ప్రపంచ మేధావిగా సుస్థిరంగా నిలిచిపోయారన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగమే యావత్ భారతదేశ పరిపాలనకు శిరోధార్యమైయిందని, సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ గారు చేసిన కృషి మరువలేనిదని, ముఖ్యంగా హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ దిడ్ల చల్మారావు, పెద్దలు, గూడపాటి శ్రీను అంబేద్కర్ యువజన నాయకులు, పెనుమాల సుధీర్, జి వి శేఖర్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధ భారత నిర్మాణానికి కలిసి పనిచేద్దాం



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీ సూర్యరాయ విద్యా గ్రంధాలయంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా యావత్ భారత్ దేశమంతటా జరుగుతున్న “హిందూ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మన పిఠాపురం బైపాస్ రోడ్డు ను ఆనుకొని ఉన్న శ్రీ గోపాలబాబా వారి ఆశ్రమ ప్రాంగణంలో ది. 28.12.2025 ఆదివారం ఉదయం నుండి హిందూ సమ్మేళనం నిర్వహించబడుతున్నది. ఆ కార్యక్రమం నకు సంబందించిన ప్రణాళిక రూపొందించుటకు ది. శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంధాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించి హిందూ సమ్మేళనం సభ నిర్వహణ కమిటీ ని ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి పెమ్మరాజు సత్య రామచంద్రరావు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల సందర్భంగా ప్రతీ గ్రామానికి, ప్రతీ వ్యక్తికీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అందించేలా నిర్వహించుకొనే హిందూ సమ్మేళనంలో పాల్గొనాలని, ఇది హిందువు భాధ్యతగా స్వీకరించాలని, ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా అఖిల భారత ధర్మజాగరణ ప్రముఖ్ ఆలే శ్యామ్ పాల్గొంటున్నారని తెలిపారు.అనంతరం కమిటీని ప్రకటించారు. అధ్యక్షులు శ్రీమతి బుర్రా దివ్యరాజ్ నియో విద్యా సంస్థల చైర్మన్, అధ్యక్షులు గా బాదం ఉదయ్ సూర్య ప్రకాష్ ప్రముఖ వ్యాపారవేత్త, ఉపాధ్యక్షులుగా మొగలి శివ కార్తికేయ హాస్పిటల్స్ చైర్మన్,వెన్నపు చక్రధరరావు రిటైర్ మున్సిపల్ కమీషనర్,కార్యదర్శిగా పెమ్మరాజు సత్య రామచంద్రరావు, కోశాధికారిగా కంచెర్ల మహేష్, ఇతర సభ్యులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్య సూర్య రాయ విద్యా గ్రంధాలయం కార్యదర్శి కొండేపూడి శంకరరావు పదో వార్డ్ కౌన్సిలర్, అల్లవరపు నగేష్,బుర్రా క ృష?ంరాజు, వరద సత్తిబాబు కంబాల నాగేశ్వరరావు, గెద్దం శ్యామ్ ఇతర సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం పట్టణ రైల్వే స్టేషన్ ఆవరణలో బాబా సాహెబ్ డా, బి. అర్. అంబేద్కర్ 69వ, వర్ధంతి సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లనేసి వచ్చారు. ముఖ్య అతిథిగా స్టేషన్ మాస్టర్ వై. వీరబాబు మాట్లాడుతూ ఈ దేశానికి భారత రాజ్యాంగాన్ని కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో సంఘసంస్కర్తలు చేసిన వారిని గుర్తించుకోవడానికి ఆయన రచనలను ప్రతి ఒక్కరి దగ్గరికి చేరేలాగా యువత ప్రయత్నం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులుగా గుబ్బల.రాజు మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షత పోవాలంటే సమానత్వం కావాలనుకుంటే కులాన్ని పునాదులతో పెకలించాలి ప్రతి భారతీయ పౌరుడు కూడా కులం దూరం చేసుకుంటే దేశంలో సమానత్వం వస్తుందని అన్నారు. సమానత్వం రావాలంటే ప్రతి ఒక్క పిల్లల్ని చదివించాలని వాళ్ల ఉన్నత భవిష్యత్తు కోసం నిర్మించాలని దాని ద్వారా మంచి ఉద్యోగం రావడం పిల్లలు ఆర్థిక సామాజిక అభివృద్ధి



జరుగుతుందని అన్నారు. భారతదేశ ప్రస్తుత పరిస్థితుల్లో తమ హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధమైన బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. పాల్గొన్న నాయకులు దారా. వెంకటరావు, ముంజువరపు. కృపానందం, ఎస్పై పి రెడ్డి. పొన్నాడ.నాగేశ్వరావు, దాసరి అమృత్ కుమార్, పొన్నాడ. హరిబాబు, కడితి. కృష్ణ, కాలద్దారి.లచ్చబాబు,బోయి నాగేశ్వరరావు, నేపాల వీరస్వామి, బందిలి సూరిబాబు, బర్రె రాజు, ములకపాటి బుచ్చిరాజు, దుర్గాడ సింహాచలం, దడాల చినరాజు బాబు, మానుకొండ మహేష్, చెల్లి బాలరాజు, మొదలగు నాయకులూపాల్గొని ప్రసంగించారు. నియోజక వర్గ స్థాయిలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిది.. ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిదని ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వి.ఎస్. శేఖర్ బాబు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం ప్రపంచ మేధావి, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా.బాబా సాహెబ్ రాంజీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వి.ఎస్. శేఖర్ బాబు మాట్లాడుతూ మన దేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని, న్యాయాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్.అంబేద్కర్ అని పేర్కొన్నారు. సామాజిక విప్లవ కారుడిగా, అంటరానితనం,కులవివక్ష అనే చీకట్లను పారద్రోలి కోట్లాది ప్రజల అణగారిన బతుకుల్లో వెలుగు నింపిన ఆశాజ్యోతి అని, అంబేద్కర్ న్యాయకోవిధుడుగా, ఆర్థిక వేత్తగా, ఆయన మేథస్సు,ఆలోచనలు ఎందరికో మార్గదర్శకాలుగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో అధ్యాపకులు కె.పెద్దబ్బులు, వై.శివకుమారి, సి.శాంతి సుధ, ఎన్. కళ్యాణి దేవి, ఏ.జ్యోతి, పి. భాస్కరరావు, ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

పిఠాపురం నియోజవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు సూచన మేర కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రధాల పేట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి పూల మాలతో నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దానం లాజర్ బాబు మరియు జనసేన నాయకులు జనసేన పార్టీ ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దానం లాజర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరు వాడని రాజ్యాంగాన్ని నిర్మించడంలో మంచి పాత్ర పోషించారని పేద వర్గాల అన్ని కులాల వారికి రాజ్యాంగం వర్తించేలాగా కృషి చేశారని కొనయాడారు. అనంతరం జనసేన నాయకులు మాల మహానాడు అధ్య క్షులు బిఎన్.రాజు మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలి గిన మహోన్నతమైన వ్యక్తి అట్టడుగు వర్గాలకు ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ప్రపంచం అంత జరుపుకుంటుందని ఇటువంటి వ్యక్తి మరల జన్మించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బాలపల్లి రాంబాబు,రెడ్డం జనార్ధన్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి బుజ్జి,గోపి, చంటిబాబు,పాలిక ప్రవీణ్, వార్డు కౌన్సిలర్ బండి రవి,కాపాడ పోశయ్య, పోలిశెట్టి శేఖరు,ఉట్టూరి సతీష్,ఆగంటి ప్రభాకర్, రాజు, వాసు,పల్లా శ్రీను,దంగేటి ఆదినారాయణ,రదాల పేట యూత్ అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కి మాజీ ఎమ్మెల్యే నివాళి



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వర్మ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని, దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషిచేశారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు నుతాటి ప్రకాష్, సిద్దాంతపు ప్రదీప్, అందుగుల సత్తిబాబు, మరియు బొజ్జా సతీష్, సురాడ రాజు, సోము సత్యనారాయణ, పిల్లి చిన్న, అల్లవరపు నగేష్, సురవరపు సుబ్బారావు, మేరుగు భూషణం, పొన్నాడ భవాని, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## దాత ఆశయాలు నెరవేర్చాలి.. జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాధ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్,



వై. శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# దైవం నందు విశ్వశాంతో ఉండాలి

**– బిషప్ విలియమ్స్**

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

ప్రతి వ్యక్తి దైవం నందు విశ్వాసముతో ఉండాలని, క్రీస్తు ను ఆరాదించటం ద్వారా రక్షణ పొందాలని బిషప్ విలియమ్స్ పేర్కొన్నారు. తాళ్లపూడి లో క్రిస్మస్ వేడుకలు ను చేపట్టారు. ఇఫ్రాయిమ్ ఇంటర్నేషనల్ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో పేదలకు వస్త్రములు పంపిణీ చేశారు. ఈ వేడుక లో బిషప్ విలియమ్స్ తో పాటు మనీష్, గెడ్డం మధుబాబు, రాహుల్, సిర్రా గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రజా దర్బార్" లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- ప్రజల నుంచి స్వయంగా అర్జీల స్వీకరణ.. త్వరితగతిన అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ



నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్" (%ూ+=ా%)లో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటా లో పెన్షన్లు అందించాలని సంబంధిత బాధితులు మంత్రి దుర్గేష్ ను కోరారు. 22ఏ నిషేధిత జాబితా భూముల విషయమై ఆన్ లైన్ లో తలెత్తుతున్న సమస్యలను ప్రస్తావించగా వెంటనే కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సహకార సొసైటీల సమస్యతో పాటు ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలు మంత్రి దృష్టికి రాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొన్ని సమస్యలను అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. మంత్రి కందుల దుర్గేష్ స్పందన పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండల తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు తల్లి మృతి



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్‌రావు తల్లి నాగిరెడ్డి నాగమణి శుక్రవారం రాత్రి పరమపదించారు. ఈమె ద్రాక్షారామ నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ బార్య.శనివారం ఉదయం హసన్ బాద గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. దామిశెట్టి గంగాపురుషోత్తం, చింతపల్లి వీరభద్రరావు బిజెపి నాయకులు ఆకేటి శ్రీకృష్ణ,వాడ్రేవు వెంకటరావు,పుల్లెల రామమూర్తి, వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్‌కి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసులో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆపార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటం పూలుమాలలు వేసి నివాళులర్పించారు. బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలని, విశాల భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పాదుకొల్పిన మహనీయుడు బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగానికి రూపకల్పనలో మూల స్తంభంగా నిలిచిన అంబేద్కర్ కి హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తూ అణగారిన వర్గాలకు, మహిళలు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయి అంటే మన రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణమని ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఈతరం తప్పనిసరిగ రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని ఈసందర్భంగా జనసేన శ్రేణులు అన్నారు.

## భీమేశ్వరస్వామి సన్నిధిలో ఆర్టిఐ అధికారి సునీల్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (ఆర్టిఐ) అధికారి చావలి సునీల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఆయన వెంట రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారి దేవరకొండ అఖిల, ద్రాక్షారామ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

ఆరోగ్యమే మహాభాగ్యం' ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యం. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలం, కష్టపడగలం, జీవితాన్ని సాపల్యం చేసుకోగలం అని టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. మండలంలోనీ వడ్డీగూడెం కాలనీ గ్రామానికి చెందిన కోట్ల యశోద, ముత్యాల వెంకటసాయి ఉదయకిరణ్ అనే ఇరువురు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది, చికిత్స కోసం అయిన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయగా, వారికీ మంజూరైన అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీడీపీ కూటమి నాయకులు వారి చేతుల మీదుగా బాధితులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ మీకు కష్టం ఎదురైనప్పుడు మీ కుటుంబాన్ని 'పెద్దకొడుకు' గా ఆదుకుంటానని మాటిచ్చాన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ మాట ఇప్పుడు నిలుపున్నారు, ఆసుపత్రి ఖర్చుల కోసం, ఆయన మీకు 'ముఖ్యమంత్రి సహాయ నిధి' నుంచి నగదు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, ముత్యాల సిద్ధార్థ, ముత్యాల చంద్రశేఖర్, బొర్రా ఆదినారాయణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి స్కూల్లో అంబేద్కర్ 69 వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్య క్రమాలు వన్నెచింతల పూడి సమనస జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమమునకు ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారా యణ అధ్యక్షత వహించగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు చిత్రపటానికి పూల మాల లంకరణ చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు పేరెంట్స్ కమిటీ మెంబర్ పరమట బీమా మహేష్ సిద్ధార్థ యూత్ సభ్యులు పాల్గొనగా కార్యక్రమం ఉద్దేశించి బడుగు సత్యనారాయణ అంబేద్కర్ జీవిత విశేషాలు గురించి మెహర్ జాతిలో పుట్టిన మహనీయుడు మన అంబేద్కర్ అని అంబేద్కర్ ఏ కులాలకు ఏ మతాలకో నాయకుడు కాదని అంబేద్కర్ ఒక జాతి నిర్మాతని ఒక యుగపురుషుడని ప్రపంచ మేధావి అని ప్రపంచ దేశాలన్నీ కొనియాడుతుంటే కుటిల రాజకీయవేత్తలు ఆయన స్థాయిని తగ్గించే విధంగా ఆయన్ని ఒక జాతి నాయకుడిగా చిత్రీకరిస్తున్నారు. ఆనాటి కాలంలోనే ఎంతో ఉన్నత చదువులు చదువు కోవడం వేరు భార్యతో ఇన్సులిన్ ఇంజక్షన్ చేయించుకుని నిద్రలోకి జారుకుని రాత్రి రెండున్నర మూడు గంటల మధ్య కాలంలో ఆయన మనందరినీ శోకసంద్రములో ముంచి పరమపదించడం జరిగింది. ఆయన వర్ధంతిని యావత్ భారతదేశం డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు విద్యా కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాడాలి

**పి.డి.ఎస్.యు పిలుపు**



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం ఎస్సీ బాలికల హైస్కూల్, కాలేజీ హాస్టల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. వార్డెన్లు లోవ లక్ష్మి, సీతదేవి, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, మాజీ పీ..డీ. ఎస్. యూ నాయకుడు ప్రసాద్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బి. సిద్ధూ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను క్రమంగా కాషాయీకరించే ప్రయత్నాలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని తెలిపారు. పాఠ్యపుస్తకాల మార్పులు, చరిత్ర వక్రీకరణ, శాస్త్రీయ దృక్పథాన్ని బలహీనపరచడం వంటి చర్యలు విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు.అంబేద్కర్ చూపిన సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య రాజ్యాంగపాలన విద్యకు మార్గదర్శకాలు కావాలని, కానీ విద్యను ఒకే సిద్ధాంతపు ప్రభావంలోకి నెట్టే చర్యలు యువత భవిష్యత్తుకు ప్రమాదమని చెప్పారు. పాఠశాలలనుంచి విశ్వవిద్యాలయాల వరకు "బోధించు–సమీకరించు–పోరాడు" అనే అంబేద్కర్ మార్గాన్ని ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేవతి, మౌనిక, నాగేశ్వరీ, సిరి, వరలక్ష్మి, విమలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్‌లో గుర్తింపు సాధించిన సెయింట్ యుజిన్ స్కూల్



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడి లో గల సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కనబరిచిన ప్రతిభ తో ఆ స్కూల్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ కు నమోదు అయింది. స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిమీసాల్లో 300 ఆవిష్కరణ లు చేసి ప్రతిభ కనబరిచారు. స్కూల్ లో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో, కొత్త వరల్డ్ రికార్డ్‌ను సాధించారు. వరల్డ్ రికార్డు కోసం ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమాన్ని స్కూల్‌లోని 300 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 300 ఆవిష్కరణలను పూర్తి చేసేరు. విద్యార్థులు ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని, ఈ ఆవిష్కరణలను ప్రదర్శించడం ద్వారా, ఈ రికార్డ్‌ను సంస్థ అధికారికంగా నమోదు చేసింది. హెూన్ అంబా, ఎస్. కార్తిక్ కుమార్, స్థాపకుడు, చైర్మన్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ డా. జే. మోనికా రోష్నీ, చీఫ్ ఎడిటర్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, ఆరోన్, జయంత్, జోస్మిన్ జాయ్, ఉపాధ్యాయులు, నాయకులు కంఠమని రామకృష్ణ, సూరపనేని చిన్ని, తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు, సూర్యదేవర రంజిత్, కైగాల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ కి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్కూల్ యాజమాన్యం స్వాగతం పలికి, అతిథులను సత్కరించారు. విద్యార్థులు సాధించిన పతకాలను, సర్టిఫికెట్లని విద్యార్థులకు అంద చేశారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం సచివాలయంలో సర్పంచ్ డా. గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్ర పటానికి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతిలో సర్పంచ్‌తో పాటుగా సెక్రటరీ శ్రీనివాస్, విఆర్ఓ ప్రవీణ్, సచివాలయం సిబ్బంది, గ్రామ పారిశుధ్య కార్మికులు పలువురు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతి లేని భవనాలను క్రమబద్ధీకరించుకోవచ్చు

**అమ్ముడా ఛైర్మన్ నాయుడు**




ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామపంచాయ తీలలో అనుమతి లేకుండా నిర్మాణము చేసిన భవనాలు, ప్లానుకు భిన్నముగా నిర్మించిన భవనాలకు పీనల్ అమౌంట్ చెల్లించి క్రమబద్ధీకరించు కొనుటకు బి.పి.ఎస్ 2025 స్కీమును ప్రకటించారు, మన జిల్లాలోని, 'అముడా' పరిధిలో గ్రామపంచాయతీలలోని అనధికార భవన యజమానులు ఈ బి.పి.యస్–2025 స్కీమ్ ను వినియోగించుకొని వారి భవనములను క్రమబద్ధీకరణ చేసుకోవాలని అముడా చైర్ పర్సన్ అల్లాడ స్వామి నాయుడు తెలిపారు .శనివారం "అముడా" కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన లైసెన్స్ సర్వేయర్లకు ఈ బి.పి.స్ 2025. పదకముపై శిక్షణా కార్యక్రమ ము నిర్వహించారు. ప్లానింగ్ ఆఫీసర్ ఏ.సత్యమూర్తి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ పి.ఉమా మహేశ్వరరావు , ఏ.ఓ. శ్రీ వి.ఎస్ . చిట్టిబాబు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారని తెలిపారు,

## బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్యుడు బడుగుల కోసం అహర్నిశలు శ్రమించి రాజ్యాంగాన్ని రచించిననేత బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నీ, అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం నాయకులు అడ్వకేట్ సత్యనారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం అంబేద్కర్ 69వవర్ధంతిని పురస్కరించుకుని రేఖపల్లిలోని అంబేద్కర్ కాలనీ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకోసం బడుగుల కోసం, ఎంతో శ్రమించారని గుర్తు చేశారు. అంబేద్కర్ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, సమ న్యాయం చేయాలనే తపన కలిగిన అద్భుత నేత అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ప్రతీఒక్కరూ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. నేటితరం యువకులు, రాజకీయ నాయకులు, ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బి.సి కాలనీలోనీ ఉంగుటూరి అలివేలు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, ఈసమావేశంలో వరరామచంద్రాపురం అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం మండల కమీటీ అధ్యక్షుకార్యదర్శిగా గడ్డం శ్రీను, ముయ్యేటి మధుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుబ్బల ఆనంద్, గౌరవ సలహాదారు ఉబ్బ అరవింద్, సురేష్, సలహా దారుడు లాడ్ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు బత్తుల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పెళ్లిళ్లు అయినా కొండరెడ్ల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలి



ప్రజాభూమి, ప్రతినిధి – వి.ఆర్.పురం.

రంపచోడవరం నియోజకవర్గం లోని ఉన్నా ప్రతి ఎస్టి పి వి టి జి కొండరెడ్డి రేషన్ కార్డులు ఉన్నా కుటుంబాలకు 35 కేజీ ల రేషన్ బియ్యం ఇవ్వాలనీ, పెండింగ్ లోని ఉన్నా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని, మరియు కొండారెడ్డి కొత్తగా పెళ్లిళ్లు అయినా కుటుంబాలను గుర్తించి రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆదివాసీ కొండారెడ్డి సంఘం ఆధ్వర్యములో జరిగిన సమావేశంలో కొండరెడ్ల సంఘం జిల్లా కార్యదర్శి వేట్ల ముత్యాలరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో వేట్ల ముత్యాలరెడ్డి మాట్లాడుతూ మా కొండారెడ్డి రేషన్ కార్డులు ఉన్నా కుటుంబాలలో ఇద్దరు ఉన్నా 5 కేజీలు ఇస్తున్నారనీ, అలాగే ముగ్గురు రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నచోట10కేజీ లు ఇస్తున్నారనీ, వారికీ నెల వారీగా ఇచ్చే రేషన్ బియ్యం సరిపోవటం లేదు అని అన్నారు. వారు రోజు వారి కూలీ పోయిన ఆ కూలీ డబ్బులతో అంతంత మాత్రం గానే వారి కుటుంబాలు గడుస్తున్నాయనీ, ఆ నెలలో ఇచ్చిన బియ్యం సరిపోకపోతే బయట బియ్యం కొనుక్కోవటానికి డబ్బులు లేని పరిస్థితి ఉన్నదనీ, అలాగే రేషన్ కార్డు రకంతో సంబంధం లేకుండా ప్రతి రేషన్ కార్డు ఉన్నా కొండారెడ్డి కుటుంబాలకి 35కేజీ లు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నియోజకవర్గం పరిది లో మండలాల వారీగా పి వి టి జి ఎస్టి కొండారెడ్డి పెళ్లిళ్లు అయినా కుటుంబాలను గుర్తించి వారికీ సకాలంలో రేషన్ కార్డులు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలనీ, అంతే కాకుండా కొన్ని కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు. ఇచ్చి మరికొన్ని కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వలేదనీ, ఆలా పెండింగ్లో ఉన్నా రేషన్ కార్డులు ఇవ్వాలని సంబంధిత అధికారులకు మరియు ప్రభుత్వానికి ఆదివాసీ కొండారెడ్ల సంఘం తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముర్ల కనకరెడ్డి, అందెల శ్రీరామ్మూర్తి రెడ్డి, వేట్ల రామకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సోమవారం మంగళగిరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. పిఠాపురం తెలుగుదేశం పార్టీ చేస్తున్న కార్యక్రమాలు కోసం చర్చించారు మరియు కార్యకర్తే అధినేత గ్రీవెన్స్ కార్యక్రమం ప్రతి శుక్రవారం ఏర్పాటు చేసి, క్యాడర్ మీటింగ్ కూడా ఏర్పాటు చేస్తునట్లు తెలియజేసారు.

## గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

గ్రామాలలో సంక్షేమంతో పాటుగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని పెద్దేవం, మలకపల్లి గ్రామాలలో డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి కి మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గారావు అద్వర్యం లో ఎన్డీయే కూటమి నాయకులు స్వాగతం పలికారు. పెద్దేవం, మలకపల్లి గ్రామం లో మండల పరిషత్ నిధులుతో మూడు చోట్ల 16 లక్షల రూపాయల విలువైన డ్రైన్ పనులకు భూమి పూజ చేయగా, ఎస్సి ఏరియా లో 20 లక్షల రూపాయలతో నిర్మించే డ్రైన్ పనులకు కూడా భూమి పూజ చేశారు. ఈ నేపథ్యం లోనే ఎమ్మెల్యే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో మాట్లాడుతూ ఏ పనులకు ఎంపీపీ తీర్మానం చేసారో ఆ పనులు అన్నిటినీ పూర్తి చేయాలని ఆ పనులు వివరాలను ఎంపీపీ తో సైతం చర్చించి భూమిపూజ చేశారు. దీనితో గ్రామం లో విమర్శలకు తావిచ్చిన అన్ని డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టారు. మలకపల్లి లో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, పెద్దేవం లో ఎంపీపీ పోసిరాజు, ఎన్డీయే కూటమి నాయకులు తీగిరిపల్లి గోపి, శంకరం, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలుగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, రేకపల్లి ముత్యాలరావు ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఆర్.ఐ సాహిత్య, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ సూర్జహాన్, వెలుగు ఏ.పి.ఎం మంగాయమ్మ, ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ రమాదేవి, కార్యదర్సులు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో గీత జయంతి



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

మానవాళిని విష్ణు పదానికి చేర్చే మహోన్నత గ్రంథం భగవద్గీత గీతా జయంతి సందర్భంగా అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమలాపురం గాంధీ సెంటర్ గడియారస్తంభం వద్ద సోమవారం ఉదయం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం పట్టణ సిఐ పి. వీరబాబు హాజరై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ ముఖ్య సలహాదారు వరదా సూరిబాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అర్జునునికి ఉపదేశించి ప్రపంచం మానవాళి అంతటికి అందించిన మహాగ్రంథము గీత అని ప్రతి ఒక్కరూ భగవద్గీత లోని అంశాలను ఆచరించి వారి వారి జీవితాలను సక్రమ పద్ధతిలో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భగవద్గీత 18 అధ్యాయాలను 700 శ్లోకాలను తాత్పర్య సహితంగా ప్రతి హిందూ దేవాలయంలోనూ ప్రతిరోజు ఆడియో రూపంలో భక్తులకు వినిపించే విధంగా చూడాలని కోరుతూ త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం అందించనున్నట్లు సూరిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నూలు కృష్ణ, చక్క వేంకటరత్నం పాల్గొని వారి సేవలు అందించారు.

## జిల్లా నోడల్ అధికారిని కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలు




ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామ, వార్డు సచివాలయాలు (జిఎస్ డబ్ల్యూఎస్) ఇన్చార్జ్ నోడల్ అధికారిగా ఉన్న కొత్తపేట డిఎల్డివో రాజేశ్వరరావును నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవోలు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పరిచయం చేసుకున్నారు. మండల స్థాయి, గ్రామ సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవోలుగా జిల్లా కలెక్టర్ ఇటీవల 22 మందిని నియమించిన విషయం తెలిసిందే. వారంతా సోమవారం ఆయా మండలాలలో భాద్యతలు చేపట్టి అనంతరం కొత్తపేటలో రాజేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోలు ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఆయనను కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలలో వెంటూరి అమరనాథ్ చౌదరి (రావులపాలెం), జిఎస్ నారాయణ (కొత్తపేట), ఎస్ అనిల్ కుమార్ (మండపేట), వివిఆర్‌కె రాజు (రాయవరం), వి. శ్రీరామచంద్రమూర్తి (కపిలేశ్వరపురం), రాజమోహన్ (అయినవిల్లి), అబ్బాస్ అలీ (అంబాజీపేట) తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో విమాన సర్వీసుల అభివృద్ధిపై దృష్టి సారించండి

- కోరంగిలో విమానాశ్రయం ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి
- విమానయాన శాఖ మంత్రిని కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



అమలాపురం - ప్రజాభూమిప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సర్వీసులు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయాలలో విమానాశ్రయాలలో విమాన రాకపోకలు, ఎక్కువ మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాలు, విపరీతంగా పెరిగిన టికెట్ ధరల కారణంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను మంత్రి తో చర్చించినట్లు చెప్పారు. మన రాష్ట్రాన్ని వారణాసి, సూరత్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు ప్రత్యేక సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. తిరుపతి వంటి క్షేత్రానికి పెరుగుతున్న రద్దీ దృష్ట్యా విమాన సర్వీసులు డిమాండ్ కూడా పెరుగుతుందని అలాగే రానున్న పుష్కరాలకు రాజ మండ్రి విమానాశ్రయానికి కూడా డిమాండ్ ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుకు కృషి చేయాలని హరీష్ మంత్రిని కోరారు. అలాగే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు మండలం కోరింగ గ్రామంలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడును కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి వెల్లడించారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్ ను సన్మానించిన బాషో ఉపాధ్యాయులు



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

ఉపాధ్యాయుల శ్రేయోభిలాషి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ని ఘనంగా సన్మానించి ఇటీవల డీఈఓ పూల్ నుండి విముక్తి పొంది స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన భాషోపాధ్యాయులు. 2019 నవంబర్ నుండి 2025 అక్టోబర్ వరకు గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత జీవో 77 వల్ల నష్ట పోయి ఇప్పటి వరకు ప్రతీ బదిలీ సందర్భంగా జిల్లా మారు మూల ప్రాంతాలకు బలవంతంగా నెట్టి వేయబడుతూ అటు తాము సెలెక్ట్ అయిన ఎల్ పి కేడర్ లేక స్కూల్ అసిస్టెంట్ కి వ్యతిరేకంగా పని చేస్తూ నానా అగచాట్లు పడుతున్న డీఈఓ పూల్ పండితులు పేరాబత్తుల రాజశేఖరం ని కాకినాడలో వారి పార్టీ ఆఫీసు నందు కలిసి విషయం తెలియప రిచినదే తడవుగా మిగతా టీడీపీ ఎమ్మెల్సీ లు వేపాడ చిరంజీవి , రాంభూపాల రెడ్డి , కంచర్ల శ్రీకాంత్ మరియు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి మానవ వనరుల శాఖ మంత్రి యువనేత నారా లోకేష్ వివరించి భాషా పండి తులు కల నెరవేర్చిన ఎమ్మెల్సీ రాజశేఖరం కి కృతజ్ఞతా పూర్వక సన్మానం. వేగిరాజు నారాయణ రాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఐ పోలవరం నందు రాజ పత్ర ప్రధానో పాధ్యాయులు వీధి సురేష్ బాబు చేతులు మీదుగా మద్ది రెడ్డి కుమార్ ఆధ్వర్యంలో సన్మానించుకొని తమ అభిమానాన్ని చాటుకున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా భాషా పండితులు. ఈ కార్యక్రమంలో భాషా పండితుల అడపా సూర్యకుమారి, కొల్లు సుజాత, షరీఫ్ దంపతులు, పద్మ, పద్మా రవిశంకర్, చాముండే శ్వరి, కర్రా చిన్నారెడ్డి, ఎస్.కె సాదిక్, సిహెచ్. వెంకట రాణి, సుందరి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్ టి యు అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ , పోతంశెట్టి దొరబాబు, శివప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, పల్లంరాజు మరియు ఇతర ఎస్ టి యు, టి ఎన్ యు ఎస్ మరియు పండిత మిత్రులు పాల్గొని పేరాబత్తుల రాజశేఖరం ని ఘనంగా సన్మానించారు.

## శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో నాలుగో రోజు స్వామివారికి లక్ష తులసి అర్చన



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం నందు సోమవారం శ్రీదత్త జయంతి సప్తాహ మహోత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు స్వామి వారికి లక్ష తులసి అర్చన పూజ జరిగినది. ఈవో సౌజన్య ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానంలో మహారాష్ట్ర నుంచి వేల మంది భక్తులు వస్తుంటారు అలాగే స్థానిక ప్రజలు స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూజా కార్యక్రమాలు చేసుకునేటట్టు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో రంగవల్లి ద్వారా ఎయిడ్స్ అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ కళాశాలలో "అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం" నిర్వహించారు ఈ సందర్భంగా ఎయిడ్స్ అవగాహన కొరకు విద్యార్థులు రంగవల్లి ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ విద్యార్థులను ఉద్దే శించి సత్ప్రవర్తనతో ఉండాలని, కుటుంబం పట్ల బాధ్యతా యుతంగా, ఆరోగ్య వ్యవహారాలు పట్ల శ్రద్ధతో ఉండాలని ,చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా విద్యార్థులు జీవితాన్ని కొనసాగించాలని ఇలాంటి ఎయిడ్స్ మహమ్మా రుల బారిన పడకుండా మెలగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి యూపీహెచ్సి హెల్త్ విభాగం నుంచి విచ్చేసిన సూపర్వైజర్, ఏ.ఎన్.ఎం శేషమని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిలక్షణాలు ఏ విధంగా ఉంటాయి, నివారణ చర్యలు, తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, ఆసుపత్రిలో చేసే టెస్టుల గురించి, ఇచ్చే మందుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఎన్ .సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రెసెంటేషన్ ,ముగ్గుల పోటీ వంటి కార్యక్రమాల్ని నిర్వహించి విద్యార్థుల్లో ఎయిడ్స్ పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించే విధంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ , డాక్టర్ ఎన్వి రమణ, డాక్టర్ పి.సారా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాలుపంచుకున్నారు రెడ్ క్రాస్ విద్యార్థులు ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పాదగేయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామివారికి పూల అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక పాత గేయ క్షేత్రంలో సోమవారం స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామివారికి శ్రీ దత్త జయంతి సప్త మహోత్సవాలు సందర్భంగా స్వామివారికి లక్ష పువ్వులతో తులసిమాలతో అర్చన పూజ అలంకరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ ప్రపంచ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డిసెంబర్ 1 ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉందాం, మహమ్మారిని తరిమికొడతాం అనే నినాదంతో డిసెంబర్ 1 ఎయిడ్స్ ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పిఠాపురం పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి విజయ కామేశ్వరి విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ వి.కేశవరావు మరియు ప్రభుత్వ హాస్పటల్ సూపరెండెంట్ కీర్తి ప్రియ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, కావాలని అంటించుకుంటే వచ్చే వ్యాధిని అన్నారు. హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వ్యక్తులు దగ్గర ఉండడం వలన హెచ్ఐవి ఇతరులకు సోకదని తెలిపారు. కౌగిలించుకోవడం లేదా ముద్దు పెట్టుకోవడం ద్వారా హెచ్ఐవి రాదని అన్నారు. రక్తం మార్పు వలన హెచ్ఐవి సోకే అవకాశం ఉందని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వ్యక్తులు మందులు క్రమం తప్పకుండా వాడాలి. మనసు శాంతిగా ఉండాలి. ఎటువంటి ఆందోళనకు గురవకూడదుని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కేశవరావు. జూనియర్ సివిల్ జడ్జి విజయరామేశ్వరి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జ కుమార్, వేణుం సురేష్, డాక్టర్స్ రవికుమార్, ఆనంద్ కుమార్ ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది, కాలేజీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ 15వ వార్డు మోహన్ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగంగా వంటాకుల సూర్రావు అకాల మరణం చెందడంతో ఆయనకు వస్తున్న ఫంక్షన్ పౌచ్ పెన్షన్ కింద భార్యకి వంటాకుల రమణమ్మ కి ఈరోజు15 వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు టిడిపి నాయకులు నాలంస్వామి సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రాఘవులు. డేటా ఆపరేటర్ సెక్రటరీ రాజకుమార్. ఆధ్వర్యంలో ఈరోజుఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది.


## సమాజ పరివర్తనమే హిందూ సమ్మేళనం లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం మండలం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో దేశవ్యాప్తంగా జరుపుకునే హిందూ సమ్మేళనాలలో భాగంగా 2025 డిసెంబర్ 28వ తేదీన మన పిఠాపురంలో జరగనున్నది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంపూర్ణ సమాజాన్ని సంఘటిత పరచి నిలకడ అయిన పరివర్తన తీసుకురావడమే ఈ హిందూ సమ్మేళనం ఉద్దేశ్యము. అని ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్‌కుటుంబ సంయోజక్ పెమ్మ రాజు సత్య రామచంద్రరావు తెలిపారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి అతి థిగా ఎన్ ఈ ఓ డైరెక్టర్ డాక్టర్ బుర్ర దివ్యరాజు ని మరియు అధ్యక్షులుగా బాదం ఉదయ సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా మొగలి శివ కార్తికేయ హాస్పిటల్ చైర్మన్, మహిళా ఉపాధ్యక్షులుగా తోలేటి శిరీష, 20 మంది సభ్యులతో కమిటీని నియామకం చేసుకోవడం జరిగింది. డాక్టర్ బుర్ర కృష్ణం రాజు భారతీయ జనతా పార్టీ సభ్యులు పిఠాపురం శ్రీ సూర్యాయ విద్య గ్రంథాల కార్యదర్శి కొందేపూడి శంకర్రావు రాజ మండ్రి జి ఎస్ ఎల్. సీ ఈవో గోవిందరాజు పిఠాపురం బిజెపి పట్టణ కార్యదర్శి కంబాల నాగేశ్వరరావు నాలం నారాయణ రావు పిఠాపురం గోకులం రెసిడెన్సి అధినేత తదితర పెద్దలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జనసేన పార్టీ వీర మహిళ బుర్ర దివ్య రాజ్ ఆధ్వర్యంల ఉచిత మెగా దంత శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం స్థానిక రాజుగారి కోటలో రెడ్డిరాజ కళ్యాణ మండపంలో గత 3 రోజుల నుండి పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు జనసేన అధినేత శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన మహిళ నాయకురాలు బుర్ర దివ్య రాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా దంత వైద్య శిబిరానికి పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అందరూ దంతాలకు సంబంధించి పరీక్షించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్థానిక ప్రజలు ఇలాంటి క్యాంపు ఏప్పుడు కూడా ఎవరు పెట్టలేదని అన్నారు . ఈ మెగా జరిగింది 3వ రోజు ముఖ్య అతిథిలుగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు విచ్చేసి,దంత పరీక్షలు చేసుకుని అర్హులైన మహిళకు చైర్మన్ చేతుల మీదగా దంతాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు మాట్లాడుతూ వరుసగా 3 రోజులపాటు జరుగుతున్న ఈ క్యాంపును నిర్వహించిన బుర్ర దివ్య రాజుకు పిఠాపురం ప్రజలు రుణపడి ఉంటారని సుమారు 6000 మందికి పైగా ఉచితంగా దంత వైద్యం అందించి వాళ్ళకి రెండు కోట్లు రూపాయలు విలువచేసే పరికరాలను ఉచితంగా ప్రజలకు ఇవ్వడం సంతోషం అని అన్నారు. అనంతరం బుర్ర దివ్యరాజు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకొని తమ నిజాయితీ సేవా దృక్పథంతో ప్రజల పట్ల ఉన్న ప్రేమను మనసులో నింపుకొని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలనీ, పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 2వ తారీఖున మొదలైన మెగా డెంటల్ క్యాంప్ మూడు నెలలుగా కొనసాగుతున్న ఈ మెడికల్ క్యాంపును ఎంతో మంది మెడికల్ డాక్టర్స్, నాన్ టీచింగ్ మొత్తం స్టాఫ్ కి మెమొంటోస్ జిఎస్ఎల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది.

# మన భాకరాపేటలో లలిత కళలకు శిక్షణ

- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన గ్లో అండ్ గ్రో అకాడమీ
- చరిత్రకు ప్రతి రూపమైన కళలకు జీవాన్నిద్దాం..డా. వరప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - చిన్నగొట్టిగల్లు

భారతదేశ చరిత్రలో కళాత్మకంగా అత్యంత ప్రజాదరణ పొందిన భరతనాట్యం, వెస్ట్రన్ డాన్స్, చిత్రలేఖనం, సంగీతం, యోగ, కరాటే వంటి లలిత కళలకు భాకారపేటలో నిర్వహించిన గ్లో అండ్ గ్రో అకాడమీతో శిక్షణ ఇస్తున్నట్లు ప్రతినిధి వరప్రసాద్ తెలిపారు. శనివారం భాకరాపేట స్థానిక విలేకరుల సమావేశంలో డాక్టర్.వరప్రసాద్ మాట్లాడుతూ.. కళలు పట్ల ఆసక్తి కలిగిన ప్రతి విద్యార్థికి కళా రంగంలో ఉన్న నైపుణ్యాన్ని అందించి సర్టిఫికెట్స్ మెడల్, రికార్డ్స్ లు వంటి వాటిని బహుమతిగా ప్రధానం చేస్తామన్నారు. వీటితో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ సాఫ్ట్ స్కిల్స్ చిత్రలేఖనంల పై నైతిక విలువతో కూడిన అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల చేత ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. భరత నాట్యాన్ని - వారాహి న ృత్యాలయం వారితోను, అబాకస్ ను - ఆర్కే అబాకష్ తోను, వెస్ట్రన్ డాన్స్ ను - ఎస్.ఎస్ ఈవెంట్స్ తోను, కరాటేను - నవీన్ మార్షల్ ఆర్ట్స్ తోను, శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. కరాటేను సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 5:30 నుంచి 6:30 వరకు నిర్వహించి మిగిలిన వాటి పై ప్రతి రోజు ఉదయం 5:30 నుంచి 7:30 వరకు సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు లో ప్రత్యేక స్థానం కలిగిన గ్రో అండ్ గ్లో అకాడమీ ఒక ప్రత్యేకతో భాకారపేటలో ఈ నెల డిసెంబర్ 9వ తేదీ ఉదయం 7:30 నుంచి 9:30 గంటల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభోత్సవాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 9994845432ను సంప్రదించాలని కోరారు...

# అధ్వానంగా పంగిలి రోడ్డు... పట్టించుకోండి సార్లు..



ప్రజాభూమి ప్రతినిధి రాపూరు :

మండలం పరిధిలోనే పంగిలి గ్రామానికి వెళ్లే రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు దిత్వా తుఫాను కారణంగా గుంతల పాడడంతో అసౌకర్యంగా మారింది.స్కూలు కు వెళ్లే పిల్లలకు ప్రయాణం కష్టంగా మారడంతో విద్యార్థులు,గ్రామస్తులు రావాలన్నా పోవాలన్నా రోడ్డు నరకం చూపిస్తుంది. అధికారులు వెంటనే స్పందించాలని పలువురు కోరుకుంటున్నారు.

# సామాజిక సేవ విద్యార్థి దశలోనే అలవడాలి




ప్రజాభూమి ప్రతినిధి - నగరి

సామాజిక సేవ విద్యార్థి దశలోనే అలవడాలని పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపును పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ వలంటీర్లకు బహుమతులు అందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలో ముందడుగు వేయాలని, మంచి అలవాట్లను ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయకపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎం ప్రశన్నకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇళంగోవన్, అధ్యాపకులు బాలాజీ, కళాశాల కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి.చలపతి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీ గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో గురవయ్య నాయుడు జ్ఞాపకార్థంగా గత 20 సంవత్సరాలుగా వర్షాలకు 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. అన్ని రకాల నిత్యాసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గాలి.చలపతి నాయుడు మాట్లాడుతూ..దివంగత నేత మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట. గురవయ్య నాయుడు అప్పటి మాజీ మంత్రివర్యులు, దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో చర్చించి కొణతనేరి పంచాయితీలోని ఎగువ మరియు దిగువ కొనతనేరి చెరువుల్లో గిరిజనులు చేపలు పట్టుకునే విధంగా అప్పటి కలెక్టర్ దగ్గర జిఓ పాస్ చేయించి ఈనాటి వరకు కూడా పూర్తి హక్కులు కల్పించారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి.మురళి నాయుడు, వట్టికుండల.మునిరత్నం నాయుడు, లెక్కల.రవి నాయుడు, ముని కుమార్, కురుగొండ.బుజ్జి నాయుడు, పెయ్యిలు.కస్తూరయ్య తదితర నాయకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు...



# డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం విజయవాడలో అత్యదుతంగా నిర్మించిన బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహం వద్ద జై భీమ్ సేన నాయకులు నివాళులర్పించారు. ఈ సందరరేగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు పవర్ రామచంద్రన్ మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టుక బహుజనులకు వరం అన్నారు. ఆయన లేకుంటే బహుజనులు బానిసలుగానే కొనసాగివుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కార్తికేయన్, జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఎంజె బాబు, సుధాకర్, రఘు, పాల్, పలని తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మహాపరినివారణ దివస్ పురస్కరించుకొని నివాళులర్పించారు. కళాశాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలదండలు వేసి పూజలు చేసి ఆయన రాజ్యాంగ రచన ద్వారా దేశప్రజలకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కోశాధికారి గిరీష్‌కుమార్, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెంలో మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

69వ వర్ధంతికి సందరరేగా వైఎన్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభాకర్ వరదయ్యపాలెం మండలంలో బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారు. ప్రభాకర్ మాట్లాడుతూ..బి.ఆర్ అంబెద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఓ దిక్ చూసి. అయన లేని లోటు పేద వర్గాలకు ఓ తీరని లోటు. అయన చూపించిన మార్గంలో అందరూ పయనిద్దాం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు ఘనంగా నివాళులర్పించారు...

# తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అబివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

- తుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి.
- తుడా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేద్దాం: ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తుడా ఉపాధ్యక్షురాలు ఎస్.మౌర్య



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. తుడా కార్యాలయం లో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, చైర్మన్ తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, ఏం.ఏ. అండ్ యుడి ఓ.ఎస్.డి.వెంకట సుబ్బయ్య, ఆర్.డి. శ్రీనివాసులు పాల్గొని అజెండాలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో శెట్టిపల్లి టౌన్షిప్ ఏర్పాటు చేయనున్న ప్రాంతం చదును, శుభ్రం చేసేందుకు టెండర్ పిలవాలని, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లోని ఏడు గ్రామాలకు గ్యాస్ ఆధారిత స్మశాన వాటిక, కర్మ క్రియల షెడ్డు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలపడం జరిగింది. ఉప్పరపల్లి నుండి మహిళా విశ్వవిద్యాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు మరియు మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రేణిగుంట మండలం సూరప్ప కసం వద్ద తుడా పరిధిలో ఏర్పాటు చేసిన పద్మావతినగర్ లే అవుట్ లో మౌళిక వసతుల కల్పనకు ఆమోదం తెలిపారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ.. తుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, తుడా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ. తుడా నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో తుడా సెక్రటరి శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈఈ. రవీంద్ర, సిపిఓ దేవికుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కొరముట్ల కృష్ణకి సమతా సైనిక్ దళ్ కు ఎలాంటి సంబంధం లేదు..!

## -సమతా సైనిక్ దళ్ వెంకటగిరి నియోజకవర్గ అధ్యక్షులు.. చిట్టేటి రాజా.



ప్రజాభూమి ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా, వెంకటగిరి నియోజకవర్గం, దక్కిలి మండలంలో 06-11-2025 న అంబేద్కర్ వర్ధంతి సందరరేగా మండలంలోని దళిత నాయకులు ప్రతి ఒక్కరూ వెళ్లి సంగన పల్లి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించడం జరిగింది.కాని సమతా సైనిక దళ్ లో నుంచి బహిష్కరణ చేసిన కొరముట్ల కృష్ణ. మళ్ళీ నియోజకవర్గం అధ్యక్షులు పదవిలో ఉన్నట్లు భ్రమ లో గ్రూపులో స్టేట్మెంట్ ఇవ్వడం విడ్డురం.వెంకటగిరి నియోజకవర్గం అధ్యక్షులుగా నేను కండిస్తున్న. వెంకటగిరి నియోజకవర్గం గ్రామాలలోకి ఎవరైనా వచ్చి సమతా సైనిక్ దళ్ పేరు మీద మీకు అది చేస్తాను ఇది చేస్తామని మేము సమతా సైనిక్ దళ్ నాయకులమని ఎవరైనా చెబితే వాళ్లు నిజమో కాదో తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.వెంకటగిరి నియోజకవర్గం లో సమతా సైనిక్ దళ్ కు ఉన్న మంచి పేరుని చూసి ఓర్వలేని కొంతమంది వ్యక్తులు చేస్తున్న కుట్రలో భాగము ఇలాంటి చేష్టలు అగ్రవర్ణ వాళ్ల దగ్గర తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు ఇలాంటి తప్పుడు చేష్టలకు పాల్పడుతున్నారు.ఇలాంటి వ్యక్తులను గవర్నమెంట్ ఆఫీసులలో అధికారులు గుర్తించాలి.ఇలాంటి వ్యక్తులు నియోజకవర్గంలోని గ్రామాల్లోని పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి వారి దగ్గర నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు నా వర్ధకు కంప్లైంట్స్ వస్తున్నాయి.ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్న వ్యక్తులపై సమతా సైనిక్ దళ్ అధిష్టానం కు తెలియపరచడం జరిగింది.రాష్ట్ర నాయకత్వం ద్వారా త్వరలో కేసులు పెట్టడం జరుగుతుంది.అతను కి అతనే గ్రూపులో ఫార్వర్డ్ చేస్తూ... కుల దూర హహకారం కి పలుపడుతూ పేదలకు అన్యాయం చేస్తూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరుకే ద్రోహం చేసే ద్రోహుడు.అంబెద్కర్ వారసులు అందరు ఇది గమనించగలరు.

# వాడవాడలా అంబేద్కర్ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చాటూరు మండలంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి సందరరేగా వాడవాడలా గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గోవర్ధనగిరిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి న్యాయవాది ముని చంద్రశేఖర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తిరుమల, నాగరాజు, వినాయగం,అజిత్,ధర్మ, అఖిల్ తదితరులు పాల్గొనారు నీరువాయి గ్రామంలో గ్రామ ప్రజలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మోహన్, తిరుమల, ఎంఢ్రి, అరుణ్ ప్రకాష్, ఏకాంబరం, మణి తదితరులు పాల్గొన్నారు. పిచ్చాటూరు మండల కేంద్రంలో కూడా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. దళిత నాయకుడు రజిని పాల్గొన్నారు. రామాపురంలో గ్రామ యువత అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించగా, కారూరు గ్రామ ప్రజలు అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు...

# సిఐటియు అఖిల భారత మహాసభలకు తోడ్పాటు ఇవ్వండి

## -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సిఐటియు అఖిల భారత మహాసభకు తోడ్పాటు ఇవ్వండని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మెలుగు రమేష్ సత్యవేడు పట్టణంలో నిర్వహించిన మాస్ క్యాంపైన్ కార్యక్రమంలో స్థానిక ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు.కార్మికుల సమస్యలను చర్చించి సమరశీల పోరాటాలను చేపట్టేందుకు విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను నిర్వహించనున్న నేపథ్యంలో తోడ్పాటుకై సత్యవేడు పట్టణంలోని కోటమిట్ట ప్రాంతంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా కరచాల పత్రాలను పంచిపెట్టి మాస్ కాంపైన్ నిర్వహించి నిధులు సేకరించారు. ఈ సందర్భంగా సేకరించిన నిధులను సిఐటియు అఖిలభారత మహాసభల నిర్వహణకు పంపనున్నట్లు సత్యవేడు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల ,అధ్యక్షులు శాంతి,కార్యకర్త భువన తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం ఎదుటనున్న రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణాచలం, మండల అధ్యక్షులు భాస్కర్,సత్యవేడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తిరుమలరెడ్డి, గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దిత్వ తుఫాన్ ప్రభావం చలిలో వణికిన వృద్ధులకు అండగా జనసేన

## - పవన్ కళ్యాణ్ పిలుపుతో సేవా కార్యక్రమం మన్నారుపోలూరు సచివాలయంలో 300 మందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటరూరల్

మండలంలో దిత్వ తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలు, పెరిగిన చలి తీవ్రత వృద్ధులను ఇబ్బందుల్లోకి నెట్టాయి. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పేదల పక్కన నిలవాలనే సంకల్పంతో జనసేన పార్టీ సూళ్లూరుపేట ఆధ్వర్యంలో మన్నారుపోలూరు సచివాలయం వద్ద సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శంకు సురేష్ సహకారంతో సుమారు 300 మందికి దుప్పట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఆఫీస్ ఇన్‌చార్జి జమీర్, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి కారంపాడి కృష్ణారెడ్డి, వేటూరి రవి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ మాభాష, ఆవుల రమణ, నక్క హరిబాబు, కయ్యాల కోటి, ఆవుల దాస్, సాగి హరి, ప్రవీణ్, మహిళా జనసైనికులు పద్మజ, సుజాత పాల్గొన్నారు.

# దొరవారిసత్రంలో ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ అధ్వర్యంలో ప్రజా దర్బార్



ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం:

దొర వారిసత్రం మం డలం లో ఎంపిడిఓ కార్యాలయం ఆవ రణంలో శనివారం మం డల అధ్యక్షులు వేమ సాని శ్రీనివాసులు నాయుడు అధ్య క్షతన సూళ్లూరుపేట ఎమ్మె ల్యే డాక్టర్ నెలవల విజ యశ్రీ అధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.కరెంటు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు వస్తున్నాయని తెలిపారు.వచ్చిన ప్రతి సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.ప్రజా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, గోను జకరయ్య, మురళీ కృష్ణారెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ విజయ్,యాగాని కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు యాగాని ఆదిముని,రమణయ్య యాదవ్,షబ్బీర్,ఇట్టుగుంట రత్నయ్య,పూలతోట ప్రసాద్ నాయుడు, చంద్ర నాయుడు, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 18
ఆదివారం 07 డిసెంబర్ 2025

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే దళితుల ఆస్తులు



**ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్**: తిరుపతి జిల్లా గూడూరు ప్రజా అభ్యుదయ సేవా సమితి కార్యాలయంలో రాజ్యాంగ పితామహునికి ఘన నివాళులు అర్పించిన పౌర్ సభ్యులు. ఈ సందర్భంగా ఆర్.పీ.ఐ పార్టీ కల్చరల్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు డా.మిరియాల వెంకట రమణ రమణయ్య మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్ప వ్యక్తి అంటే మానవాళికి నిస్వార్థంగా సేవ చేసేవాడు, సామాజిక మార్పు కోసం కృషి చేసేవాడు మరియు న్యాయం, సమాజ శ్రేయస్సు కోసం పని చేసేవాడు మాత్రమే మరియు మహిళల కు ప్రత్యేకంగా వివాహం, ఆస్తి, దత్తత మరియు నిర్వహణ చట్టాలను సంస్కరించడం లక్ష్యంగా మహిళల హక్కుల కోసం ఒక ప్రధాన పోరాటం, దీని ఫలితంగా హిందూ వివాహ చట్టం 1955 మరియు హిందూ వారసత్వ చట్టం 1956 వంటి చట్టాలు తెచ్చారు అని ఆయన తెలిపారు. ప్రజా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు దగ్గోలు సురేంద్రబాబు మాట్లాడుతూ బాల్యం నుండి చివరి ఉద్యమం వరకు స్ఫూర్తిదాయక జీవితాన్ని గడిపిన గొప్ప చైతన్యవం తమైన వ్యక్తిత్వం అం బేద్కర్.ఆయనలో సామ ర్థ్యం,నిజాయితీ, విప్లవవాది, దీర్ఘ దార్శనిక దృక్పథం, నాయకత్వం, అహింసా దృక్పథం మరియు ఆశయ ఆలోచనలు వంటి వివిధ లక్షణాలు ఉన్నాయి. ఈ లక్షణాలు యువతరం ఆదర్శంగా తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో కనుపూరు రాజా, తెలుగు గంగా ఆఫీస్ సబార్డినేట్ సిహెచ్ వీరాంజనేయులు, ఉప్పల్ పెంచల గౌడ్, వెంపులూరు. ప్రసాద్ గౌడ్, బి.సూరి, షేక్.సయ్యద్ భాష, హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పౌర్ ఉపాధ్యక్షులు సుశాంత్ భూషణ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండలం కమిటీ సభ్యులు



**ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు** : తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు దర్గా వీధికి చెందిన షేక్ కాలేషా 47సం అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యులు. 37వేల రూపాయల నగదును మృతుని కుటుంబానికి అందచేసిన ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యులు. మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసిన ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యు లు. కష్ట కాలంలో ఐక్యతతో సమైక్యం చేస్తున్న ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యులకు పలువురి అభినందించారు. వాకాడు మండల కేంద్రమైన వాకాడు గ్రామంలోని దర్గా వీధికి చెందిన షేక్ కాలేషా వృత్తి పరంగా బేల్దారు మేస్త్రి, అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. సదరు మృతుని కుటుంబం యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకున్న ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యులు మృతుని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని దాతలు నుండి సేకరించారు. సేకరించిన నగదు 37,700/- రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ సభ్యులు అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ పిలుపు మేరకు మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన దాతలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న సమాజం పట్ల బాధ్యతతో తమ పొరుగు వారి పట్ల జాలీ, దయా, కరుణా, ప్రేమను కలిగి ఉండడం అన్నదే ఇస్లాం యొక్క ఉద్దేశం అంటూ ప్రవక్త మొహమ్మద్ రసుల్లాహువ సల్లం బోధించిన విషయాన్ని ముస్లిం ఐక్యవేదిక సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఆ కుటుంబానికి సర్వలోకాల సృష్టికర్త అయిన అల్లాహ్ ధైర్యాన్ని ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగింది. ముస్లిం ఐక్యవేదిక వాకాడు మండల కమిటీ చేస్తున్నటువంటి సేవలను పలువురు గ్రామస్తులు పెద్దలు గురువులు ప్రశంసలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండలం టిడిపి మైనారిటీ నాయకులు షేక్.రహంతుల్లా, షేక్ మీరా.మొహిద్దిన్, ముస్లిం ఐక్య వేదిక వాకాడు మండల కమిటీ అధ్యక్షులు ఖాజా.రహంతుల్లా, ఉపాధ్యక్షులు షేక్.మస్తాన్, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, సహాయ కార్యదర్శులు కాలేషా, రహీం, అక్బర్, ట్రెజరర్ జిలాని భాషా, గూడూరు నియోజకవర్గ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్.మున్నా, కమిటీ సభ్యులు ఎస్దాని, బాసిద్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ - ఆర్‌టీఐహెచ్, క్లాడ్ టీమ్ తిరుపతి పర్యటన





**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి**: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలొ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ – ఆర్‌టీఐహెచ్, క్లాడ్ టీమ్ వారు గ్రామీణ వినూత్న పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం చిన్న, సూక్ష్మ మరియు మధ్య తరహా సంస్థలకు మార్కెటింగ్, నెట్‌వర్కింగ్ అవకాశాలను కల్పించడం మరియు వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే సంస్థలను డీపీఐఐటీ గుర్తింపు పొందిన స్టార్ట్‌అప్స్‌గా మార్చడంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి ఏపీయం, సీసీ, వీఓఏలు, స్థానిక కళాకారులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్, సీఫ్‌ఎల్ బృంద సభ్యులు, గ్రామ కార్యదర్శి, డీఆర్‌పీ మరియు ఆర్‌టీఐహెచ్ బృందం పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న కళాకారులు మరియు వినూత్న మైన శీలలు తమ చేతి పనులు మరియు వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించారు. అధికారులతో బ్యాంకు ప్రతినిధులతో మరియు ప్రజలతో జరిగిన పరస్పర చర్చల ద్వారా ఎంఎస్‌ఎంఈలకు కొత్త మార్కెట్ అవకాశాలు మరియు ఆర్థిక మార్గదర్శకత్వం లభించింది. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రాలు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించడం జరిగిందనీ తెలిపారు. ఈ విధమైన కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలోని ఇన్నోవేటర్ ను బలోపేతం చేయడంలో సంప్రదాయ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మరియు రాష్ట్రంలో వినూత్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్




**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి**: భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి గౌరవ పూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దిశానిర్దేశం చేసిన మహనీయులని ఆయన ఆలోచనలు నేటికీ అన్ని రంగాలకు మార్గదర్శకమవుతున్నాయని ఆయన జీవితం మొత్తం సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత, మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం చేసిన పోరాటాల సంకలనం అని విద్య లేకుండా మానవుడు సంపూర్ణంగా ఎదగలేడు అనే ఆయన నమ్మకం కారణంగా దేశ వ్యాప్తంగా విద్యాభివృద్ధికి బలమైన పునాది వేయబడిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, సమానత్వ భావన, సామాజిక చైతన్యం పెంపొందించే దిశగా కార్యకలాపాలు నిర్వహించడం అవసరమని పేర్కొంటూ విద్యార్థులందరూ అంబేద్కర్ స్ఫూర్తితో న్యాయం, సమానత్వం, సత్యనిష్ఠ వంటి విలువలను జీవితంలో ఆచరించాలని రాజ్యాంగం అందించిన హక్కులను గౌరవిస్తూ..బాధ్యతలను నిర్వర్తిస్తూ ఎదగాలని సూచించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యార ంగం బలపడాలి, విద్యార్థులు చైతన్యవంతులు కావాలి, అదే అంబేద్కర్ కు మన మిచ్చే నిజమైన నివాళి అని ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయు డు, అకడమిక్ మానిటరింగ్ అధికారి డా.చంద్ర శేఖర్ నాయుడు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారు లు డా. సుధాకర్, మీనాక్షి, సారథి, పుష్ప, భువనేశ్వరి మరియు విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నో హెల్మెట్ నో పెట్రోల్ నాయుడుపేట టౌన్ సిఐ బాబి




ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్ హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని నాయుడుపేట పట్టణ సీఐ బాబి అన్నారు. శనివారం పట్టణంలోని పెట్రోల్ బంక్ యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ బాబి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేని కారణంగా అనేకమంది మృత్యువాత పడుతున్నారని తెలియజేశారు. హెల్మెట్ ధరించని ఏ ఒక్కరికి పెట్రోల్ పోయకూడదని ఆదేశించారు.పెట్రోల్ బంకుల వద్ద హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు అని సూచించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.పోలీసు వారి సూచనలను తప్పక పాటించాలని తెలియజేశారు.

# పిచ్చాటూరు ఎస్సైగా బి.రాఘువేంద్ర నియామకం



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు : ఎట్టకేలకు ఎస్సైల బదిలీలు ప్రక్రియ ను ప్రభుత్వం చేపట్టింది. ఈ మేరకు పిచ్చాటూరు ఎస్సై గా బాక్రాపేట పోలీస్ స్టేషన్ ఎస్సై బి.రాఘవేంద్ర ను నియమించింది. ఇక్కడ పనిచేస్తున్న వెంకటేష్ ను శ్రీ కాళహస్తి రూరల్ కు బదిలీ చేయడంతో పాటు, ట్రైనీ ఎన్.సి శ్రీనివాసులు ను నారాయణవనం రెగ్యులర్ ఎస్సై గా నియమించింది. రెండు మూడు రోజుల్లో బదిలీ అయిన ప్రాంతాల్లో కొత్త ఎస్సైలు భాధ్యతలు స్వీకరించాల్సి ఉంది.

# శ్రీనివాస కల్యాణంకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరు



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి** : తిరుపతి జిల్లా ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లి ఎస్టీ కాలనీలో శనివారం సాయంత్రం జరిగిన శ్రీనివాస కల్యాణంకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. పీలేరుకు చెందిన గురుస్వామి రమణరాజు ఆధ్వర్యంలో గోవింద మాల దారణ చేసిన 50 మంది భక్తులు స్వామి వారికి కల్యాణం జరిపించడంతో పాటు అఖండ భజన చేయడంతో వారి ఆహ్వానం మేరకు హర్షిత్‌రెడ్డి అక్కడకు వెళ్లి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. గోవింద మాల దారణ చేసిన భక్తులతో కలసి కొంత సమయం దేవుడి నామాలు జపిస్తూ భజనలో పాలు పంచుకున్నారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. గోవింద భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశికి ముందుగానే మాల దారణ చేసి స్వామి దర్శనార్థం వెళ్లడం అదృష్టమన్నారు. దేవ దేవుని ఆశీస్సులు అందరి పై ఉండాలని యువతలో భక్తితత్వం పెరగడం వల్ల చెడుకు దూరమై మంచి మార్గంలో నడిచేందుకు అవకాశం కలుగుతుందని సూచించారు. గోవింద మాల దారణ చేసిన భక్తులు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్న అని తెలిపారు...



# అడవికోడియంబేడు లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలంలోని అడవికోడియంబేడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ చలపతి రాజు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.వి. భాస్కర్ నాయుడు, సత్యవేడు నియోజకవర్గ వాలంటీర్ వింగ్ అధ్యక్షుడు రమేష్ రాజు, సర్పంచ్ కిరణ్ కుమార్ నాయుడు,మాజీ సర్పంచ్ ఆరుముగం రెడ్డి తదితర వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – చిన్నగొట్టిగల్లు:** రాజ్యాంగం కల్పించిన హక్కులును పొంది నప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాలను సాధించిన వాళ్ల మవుతామని దళిత సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాశీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యను సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని అదే అంబేద్కర్ కు ఘనమైన నివాళులు అన్నారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమం లోడిప్యూటీ ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్, ఎండిపిఎస్ నాయకులు గురు శంకర్ ప్రసాద్, సుందుపల్లి.రవి, ఆదినారాయణ, పురుషోత్తం, హరిప్రసాద్, వెంకటరమణ రామాంజులు, రాము,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# వాకాడు నూతన ఎస్ఐగా ఆర్ నిఖిల్ బాబు



**ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు**: తిరుపతి జిల్లా వాకాడు మండలం నూతన ఎస్సైగా ఆర్. నిఖిల్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరణ చేపట్టారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నిఖిల్ బాబు ట్రైనింగ్ ఎస్సైగా కొద్ది నెలలుగా వాకాడు లోనే పని చేస్తూ ఉన్నారు. వాకాడులో పని చేస్తున్న ఎస్ఐ నాగబాబును వి.ఆర్ కు బదిలీ చేసినట్లు తెలిసింది. నూతన ఎస్సై లకు పోస్టింగ్ ఇచ్చే క్రమంలో నాగబాబును బదిలీ చేసినట్లు తెలిసింది.

# కృతజ్ఞతాభివందన సభ



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరువతి**: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చంద్రగిరి నియోజక వర్గంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని విజయవంతంగా పూర్తి చేశారు. మనందరి అభిమాన నాయకుడు, పార్టీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో అత్యధికంగా ఒక లక్షా పదహారు వేలు సంతకాలను సేకరించడం జరిగింది. ఈ కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని గ్రామాల్లో ఉప్పెనలా తీసుకువెళ్లిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అభివందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. కోటి సంతకాల సేకరణలో భాగస్వాములైన పార్టీ నేతలు, కార్యకర్తలు తప్పక హాజరు కాగలరని మనవి చేశారు.సభాస్థలం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, తుమ్మలగుంటలో ఉదయం11 గంటలకు జరుగుతుంది అని తెలిపారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళులు



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్ సూళ్లూరుపేట పట్టణం లో భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా సూళ్లూరుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మా బాషా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఆయన స్ఫూర్తితో మనందరం నడుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆవుల రమణ, నక్క హరిబాబు, ఆవుల దాస్, కయ్యాల కోటి, ప్రవీణ్, వీర మహిళలు పద్మజ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# సి కె పల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియా ఎరువులు పంపిణీ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని కృషితో శనివారం రామచంద్రపురం మండలం చిట్టత్తూరు కాలేపల్లి పంచాయితీ రైతు సేవా కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా ఎరువులు పంపిణీ చేయడం అయింది. ప్రతి రైతుకు ఎరువులు ఇప్పించే బాధ్యత ఎమ్మెల్యే పులివర్తి నాని తీసుకున్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి బి. కోటేశ్వర్ రెడ్డి, అగ్రికల్చర్ అధికారి నిత్య, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ డి. ఢిల్లీ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు నాదముని రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, కుప్పారెడ్డి, బాబయ్య, శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు